www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
శుక్రవారం 17 జనవరి 2025
సంపుటి :06 సంచిక : 229 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

## డాకింగ్ ప్రక్రియ విజయవంతం : ఇస్రో

- డాకింగ్ స్టంట్‌లో సక్సెస్‌తో నాలుగో స్థానంలో ఇండియా
- 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా ప్లాన్
- 2040 నాటికి చంద్రమండలానికి మనుషులను పంపాలని యోచన



మిగతా2లో..

## మాజీ మంత్రి జైపాల్ రెడ్డి కి ఘనంగా పుష్పాంజలి ఘటించిన సీఎం రేవంత్



( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 16:**
తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలోని అధికార నివాసంలో ఆ మహానేత చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. తెలంగాణ పల్లె నుంచి ఢిల్లీ దాకా సాగిన జైపాల్ రెడ్డి రాజకీయ ప్రస్థానంలో నైతిక విలువలకు కట్టుబడ్డారని సీఎం ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ ,ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ,ఎమ్మెల్యేలు గడ్డం వినోద్ ,రామ్మోహన్ రెడ్డి ,పలువురు నాయకులు జైపాల్ రెడ్డి కి నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## అంతరిక్షంలో ఉపగ్రహాల అనుసంధానం

- ప్రక్రియను విజయవంతంచేసిన ఇస్రో
- ప్రపంచంలో నాల్గవ దేశంగా భారత్ ఖ్యాతి
- అభినందనలు తెలిపిన ప్రధాని మోదీ



మిగతా2లో..



## కేంద్రకేబినేట్ కీలక నిర్ణయాలు

- ఇస్రో మూడో లాంచ్‌ప్యాడ్ ఏర్పాటుకు ఆమోదం
- సుమారు 3985 కోట్ల ఖర్చుతో నిర్మాణం
- కేంద్రప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త
- 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేబినేట్ నిర్ణయం
- వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్

మిగతా2లో..



## తెలంగాణ లో చేపడుతున్న అభివృద్ధి పనులకు అటవీ, పర్యావరణ అనుమతులు వెంటనే ఇవ్వాలి

: సీఎం రేవంత్ రెడ్డి

- కేంద్ర మంత్రి ని కలిసిన రాష్ట్ర మంత్రులు, అధికారులు

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 16:**
తెలంగాణలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు అటవీ, పర్యావరణ శాఖ వెంటనే అనుమతులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ కి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలోని ఇందిరా పర్యావరణ్ భవన్‌లో ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి ని గురువారం కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను నివేదించారు. కేంద్ర అటవీ శాఖ అనుమతులు

మిగతా2లో..



## నీట్ యూజి పరీక్షలపై కీలక నిర్ణయం

- ఒకే రోజు.. ఒకే షిఫ్టులో పరీక్షల నిర్వహణ
- పెన్-పేపర్ పద్ధతిలోనే నిర్వహించనున్నట్లు ప్రకటన

**న్యూఢిల్లీ,జనవరి16( వెలుతురు):**
దేశవ్యాప్తంగా వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్ యూజీ పరీక్షలు నిర్వహణపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పెన్–పేపర్ పద్ధతిలోనే నిర్వహించనున్నట్లు ప్రకటించింది. దేశమంతా ఒకే రోజు.. ఒకే షిఫ్టులో ఈ పరీక్షలు

మిగతా2లో..

## బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి

- ప్రముఖులకు భద్రత లేకుండా పోయింది
- పలువురు రాజకీయ నేతల విమర్శలు



### సైఫ్ అలీ ఖాన్‌పై దాడికి దిగిన దుండగుడి ఫోటో విడుదల
### సిసి ఫుటేజి ఆధారంగా పోలీసలు దర్యాప్తు

**ముంబై,జనవరి16( వెలుతురు ):**
బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై జరిగిన దాడిపై శివసేన (యూబీటీ) రాజ్యసభ ఎంపీ ప్రియాంక చతుర్వేది స్పందించారు. మహాయుతి పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు విఫలమయ్యాయని ఆరోపించారు. ముంబయిలో ప్రముఖులపై వరుసగా దాడులు జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవట్లేదని ప్రియాంక మండిపడ్డారు. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ వంటి సెలబ్రిటీలకే రక్షణ లేకపోతే.. ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఎన్సీపీ (అజిత్ పవార్) వర్గం నేత బాబా సిద్ధిఖీ హత్య కేసులో న్యాయం కోసం ఆయన కుటుంబం ఇంకా వేచి చూస్తోందని అన్నారు. నటుడు సల్మాన్ ఖాన్‌పై హత్యా ప్రయత్నాలు జరుగుతున్నా.. ప్రభుత్వం తగిన

మిగతా2లో..

## ఈడి,ఏసీబీ ఒకే విధంగా ప్రశ్నించారు

### బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- కావాలనే నాపై తప్పుడు కేసులు
- దమ్ముంటే లై డిటెక్టర్ పరీక్ష సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమా అంటూ సవాల్
- తప్పే లేదు కేసులు ఎక్కడివి అని ప్రశ్నించిన కేటీఆర్



( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 16:**
ఈడీ. ఏసీబీ లు ఒకే విధంగా ప్రశ్నించినట్లు గా బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు, గురువారం ఫార్ములా–ఈ రేస్ అంశంలో ఈడీ విచారణ తర్వాత మీడియాతో కేటీఆర్ మాట్లాడారు, భారత రాజ్యాంగాన్ని, చట్టాన్ని గౌరవించే వ్యక్తిని నేను అని కేటీఆర్ అన్నారు,రాజకీయ వేధింపు,కక్ష సాధింపు చర్యల్లో భాగంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నా మీద ఓ అక్రమ కేసు పెడితే విచారణ అధికారులు, విచారణ సంస్థలను గౌరవించి మొన్న తొమ్మిది తారీఖు నాడు ఏసీబీ విచారణకు హాజరయ్యానని కేటీఆర్ చెప్పారు,ఏసీబీ కేసు పెట్టింది కాబట్టి ఈడీ విచారణకు పిలిస్తే ఈడీ విచారణకు కూడా హాజరయ్యానని కేటీఆర్ తెలిపారు,రెండు సంస్థలు కూడా ఒకే రకమైన ప్రశ్నలను ఏడు గంటల పాటు అడిగి వివరాలు తీసుకున్నాయని తెలిపారు, ఈ రెండు సంస్థలకు ఒక్కటే మాట చెప్పిన. మీరు ఎన్ని సార్లు పిలిచినా వచ్చి సమాధానం చెబుతాను. పూర్తిగావిచారణకు సహకరిస్తానన్నాన ని తెలిపినట్లుగా ఆయన చెప్పారు, ఈ విచారణకు రూ. 10 కోట్లు ఖర్చు

మిగతా2లో..

## 2.4ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

- తలసరి ఆదాయం.. అప్పటికి రూ.58.14లక్షలు
- పి-4 భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్
- ఆదాయం పెంచి రాష్ట్ర గతిని మార్చే ప్రయత్నం
- గతంలో ఐటి అంటే ఎగతాళి చేశారు
- గత ఐదేళ్లలో పారిశ్రామికవేత్తలు పారిపోయేలా చేశారు
- పోలవరం ప్రాజెక్టును గోదాట్లో కలిపేశారు
- మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు

మిగతా2లో..



## ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్

- 12మంది మావోలు హతమైనట్లు ప్రకటన

**రాయపూర్,జనవరి16( వెలుతురు):**
ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గురువారం ఛత్తీస్‌గఢ్‌లోని దక్షిణ బస్తర్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మరణించినట్లు పోలీసులు తెలిపారు. అంతకుముందు రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఐఈడీ పేలుడులో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. నక్సల్స్ ప్రతిచోటా ఇంప్రూవైజ్డ్

మిగతా2లో..

## కోటి దాటిన టిడిపి కార్యకర్తల సభ్యత్వం

- ఎన్టీఆర్ పెట్టిన ముహూర్తం బలమైనది
- కార్యకర్తలకు లోకేశ్ బావోద్వేగ లేఖ

**అమరావతి,జనవరి16( వెలుతురు):**
తెలుగుదేశం పార్టీ సరికొత్త చరిత్ర సృష్టించింది. పార్టీ సభ్యత్వాల సంఖ్య 1,00,52,598 తో రికార్డు సృష్టించింది. కోటి సభ్యత్వాల మార్క్ దాటిన సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ లేఖ రాశారు. కార్యకర్తే అధినేత అంటూ ప్రశంసించారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు పార్టీ పెట్టిన ముహూర్త బలం చాలా గట్టిదని పేర్కొన్నారు. నాడు

మిగతా2లో..



## ఇస్రోకు జగన్ అభినందనలు

**అమరావతి,జనవరి16( వెలుతురు):**



భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో ఘనత సాధించడం పట్ల వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇస్రోకు అభినందనలు తెలిపారు. ఇస్రో 2024 డిసెంబర్ 30న రాత్రి 10:00:15 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పేడెక్స్) ప్రయోగాన్ని చేపట్టిన

మిగతా2లో..

# డాకింగ్ ప్రక్రియ విజయవంతం : ఇస్రో

**హైదరాబాద్, జనవరి 16 ( వెలుతురు):**

ఇస్రో ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు గురువారం అంతరిక్షంలో అనుసంధానం అయ్యాయి. స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతమైనట్లు ఇవాళ ఇస్రో ప్రకటించింది. ఇది చరిత్రాత్మక సందర్భమని ఇస్రో తన ట్వీట్‌లో వెల్లడించింది. సుమారు 15 మీటర్ల దూరం నుంచి 3 మీటర్ల దూరం వరకు రెండు శాటిలైట్లను తీసుకువచ్చేందుకు ఇస్రో పలు ప్రయత్నాలు చేపట్టింది. రెండు సార్లు డాకింగ్ ప్రాసెస్‌ను వాయిదా కూడా వేసింది. కానీ గురువారం ఆ ప్రక్రియను విజయవంతంగా ముగించింది. డాకింగ్ స్టంట్‌లో సక్సెస్ కావడంతో.. ఆ ప్రక్రియను చేపట్టిన నాలుగవ దేశంగా ఇండియా నిలిచింది. భారత ప్రధాని మోదీ.. ఇస్రో టీమ్‌కు కంగ్రాట్స్ కూడా తెలిపారు. డిసెంబర్ 30వ తేదీన 220 కేజీల బరువున్న రెండు శాటిలైట్లను నింగిలోకి పంపింది ఇస్రో. 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలోకి ఆ ఉపగ్రహాలు వెళ్లాయి. ఆ తర్వాత ఆ రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసేందుకు ఇస్రో ప్రయత్నాలు చేపట్టింది. తొలుత జనవరి 7, ఆ తర్వాత జనవరి 9వ తేదీల్లో డాకింగ్ ప్రాసెస్‌కు ప్రయత్నించింది. కానీ రెండు ప్రయత్నాలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఇంతకీ డాకింగ్ ఎలా చేస్తారో తెలుసుకుందాం. వేగంగా వెళ్తున్న రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను.. ఒకే కక్ష్యలో దగ్గరకు తీసుకువస్తారు. మాన్యువల్‌గా లేదా ఆటోమెటిక్‌గా ఆ ప్రక్రియను చేపడుతారు. ఆ తర్వాత రెండు ఉపగ్రహాలు లేదా స్పేస్‌క్రాఫ్ట్‌లు.. అంతరిక్షంలో ఒక్కటవుతాయి. ఆ అనుసంధాన ప్రక్రియను డాకింగ్ అని పిలుస్తారు. ఒకవేళ భారీ పేలోడ్లను నింగిలోకి ఒకేసారి మోసుకెళ్లలేని పక్షంలో.. వేర్వేరు పేలోడ్లతో వెళ్లిన ఉపగ్రహాలను, స్పేస్‌క్రాఫ్ట్‌లను నింగిలో డాకింగ్ చేస్తారు. 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా భావిస్తున్నది. 2040లోగా మనుషుల్ని చంద్రుడిపై పంపే యోచనలో కూడా ఉన్నది. అయితే ఆ లక్ష్యాలు నిజం కావాలంటే, వాటికి అనువైన వాస్తవ పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు ఇస్రో ప్రయోగాలు చేపడుతున్నది. కీలకమైన టెక్నాలజీపై దృష్టి పెట్టింది. హెవీ రాకెట్ల ద్వారా మోసుకెళ్లే పేలోడ్లను .. అనుసంధానం చేయాలంటే డాకింగ్ ప్రక్రియ కీలకమైంది. అయితే ఆ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఇస్రో ఈ ప్రయోగం చేపట్టినట్లు తెలుస్తోంది. చంద్రయాన్4 ప్రాజెక్టులో భాగంగా చంద్రుడి మీద నుంచి శ్యాంపిళ్లను తెచ్చేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే దానికి కూడా డాకింగ్ సామర్థ్యం అవసరం ఉంటుంది. శాటిలైట్లు అనుసంధానం అయిన తర్వాత ఒక్కటి అవుతాయి. వాటి మధ్య ఎలక్ట్రికల్ పవర్ షేర్ అవుతుంది. ఆ తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు రెండు శాటిలైట్లకు కమాండ్లు పంపిస్తారు. ఒకవేళ కమాండ్లు సక్సెస్ అయితే, ఆ తర్వాత స్పేస్‌క్రాఫ్ట్ అన్‌డాక్ అవుతుంది. రెండేళ్ల పాటు అంతరిక్ష పరిశోధనలు జరుగుతాయి. సాధారణంగా అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు రెగ్యులర్‌గా డాకింగ్ ఉంటుంది. ఆస్ట్రోనాట్లు వచ్చి వెళ్తున్న ప్రతిసారి.. స్పేస్ స్టేషన్‌తో స్పేస్‌క్రాఫ్ట్ అనుసంధానం జరుగుతూనే ఉంటుంది. డాకింగ్ టెక్నాలజీలో భారత్ తన సామర్థ్యాన్ని పెంచుకుంటే, భవిష్యత్తు ప్రయోగాలు మరింత సులువు కానున్నాయి. 1966లో అమెరికా తొలిసారి జెమిని8 స్పేస్‌క్రాఫ్ట్‌ను.. ఎజెనా స్పేస్‌క్రాఫ్ట్‌తో డాకింగ్ చేసింది. 1967లో కాస్మోస్ 186, కాస్మోస్ 188 స్పేస్‌క్రాఫ్ట్‌లను ఆటోమెటిక్ డాకింగ్ చేసింది. 2011లో టియాంగ్‌గాంగ్ స్పేస్ ల్యాబ్‌తో షెన్‌జౌ8 స్పేస్‌క్రాఫ్ట్‌ను చైనా విజయవంతంగా డాకింగ్ చేసింది.

## అంతరిక్షంలో ఉపగ్రహాల అనుసంధానం

**బెంగళూరు,జనవరి16( వెలుతురు):**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో నూతన ఏడాది ప్రారంభంలోనే మరో సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇటీవల నింగిలోకి పంపించిన రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానం చేసింది. ఈమేరకు స్పేడెక్స్ డాకింగ్ పక్రియ విజయవంతంగా పూర్తయినట్లు ఇస్రో గురువారం 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. గత డిసెంబరు 30న తిరుపతి జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్‌సెంటర్ షార్‌లో నుంచి పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్-సీ60 పీఎస్‌ఎల్‌వీ÷-లో జంట ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి పంపింది. ప్రయోగ వేదిక నుంచి పీఎస్‌ఎల్‌వీ బయలుదేరిన 15.09 నిమిషాలకు స్పేడెక్స్-1బి, 15.12 నిమిషాలకు స్పేడెక్స్-1ఎ రాకెట్ నుంచి విడిపోయాయి. ఆ తర్వాత వీటి డాకింగ్ కోసం మూడుసార్లు ప్రయత్నించగా.. పలు కారణాల వల్ల ఇది వాయిదా పడుతూ వచ్చింది. చివరకు గురువారం వీటి అనుసంధాన పక్రియను చేపట్టారు. ఈక్రమంలోనే రెండు ఉపగ్రహాల మధ్య దూరాన్ని 15 మీటర్ల నుంచి 3 మీటర్లకు తీసుకొచ్చారు. అక్కడ ఉపగ్రహాలను హోల్డ్ చేసి డాకింగ్ ను మొదలుపెట్టారు. ఇది విజయవంతమైనట్లు ఇస్రో తమ పోస్ట్‌లో రాసుకొచ్చింది. దీనికోసం శ్రమించిన సాంకేతిక బృందానికి, యావత్ భారతీయులకు అభినందనలు తెలిపింది. ఇప్పటివరకు చైనా, రష్యా, అమెరికా మాత్రమే అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేస్తున్నాయి. తాజా ప్రయోగంతో ఈతరహా సాంకేతికతలో భారత్ కూడా వాటి సరసన చేరింది. దీనిపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ హర్షం వ్యక్తం చేశారు. 'అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలు, సాంకేతిక బృందానికి అభినందనలు. రాబోయే సంవత్సరాల్లో మన దేశ ప్రతిష్ఠాత్మక అంతరిక్ష ప్రయోగాలను ఇది కీలక మెట్టుగా నిలిచింది' అని ప్రధాని రాసుకొచ్చారు.

# నీట్ యూజి పరీక్షలపై కీలక నిర్ణయం

నిర్వహించనున్నట్లు వెల్లడించింది. కేంద్ర విద్య, ఆరోగ్యశాఖల మధ్య సుదీర్ఘ సంప్రదింపుల అనంతరం చివరకు ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపింది. 'నేషనల్ మెడికల్ కమిషన్ నిర్ణయం ప్రకారం.. నీట్ యూజీ పరీక్ష పెన్, పేపర్ పద్ధతిలో నిర్వహిస్తాం. ఒకేరోజు, ఒకే షిఫ్టులో ఈ పరీక్ష ఉంటుంది' అని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అధికారి వెల్లడించారు. దేశంలో అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యే పరీక్షగా నీట్ యూజీ నిలుస్తోంది. 2024లో 24లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. జేఈఈ మెయిన్ తరహాలోనే ఈసారి (2025) కూడా నీట్ యూజీని ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని ఎన్‌టీఏ భావిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరి రంగన్ ఛైర్మన్‌గా నియమించిన నిపుణుల కమిటీ సైతం ఆన్‌లైన్ విధానం (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ - అ÷ు)లో నీట్ నిర్వహించాలని సిఫారసు చేసింది. అయితే, తాజాగా కేంద్ర విద్య, ఆరోగ్యశాఖలు జరిపిన విస్తృత చర్చల్లో ఓఎంఆర్ పద్ధతికే మొగ్గుచూపుతూ నిర్ణయం తీసుకున్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్

ఎక్స్‌ఎ÷-లోజివ్ డివైజ్‌లను (ఐఈడీ) అమర్చారని, బీజాపూర్ నక్సల్స్ దాడి పిరికిపంద చర్య అని ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ అన్నారు.ఇటీవల చాలా మంది ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు లొంగిపోయారు. అలా లొంగిపోయిన వారికి ప్రభుత్వం ఉపాధి కల్పిస్తోంది. గతేడాది భారీగా ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ ఘటనల్లో అనేక మంది మావోయిస్టులు హతం అయ్యారు. ఇక కొత్త సంవత్సరంలో ఇది భారీ ఎన్‌కౌంటర్‌గా చెప్పొచ్చు.

# ఇస్రోకు జగన్ అభినందనలు

విషయం తెలిసిందే. ఈ మిషన్‌లో భాగంగా శాస్త్రవేత్తలు రెండు శాటిలైట్లను అంతరిక్షంలోకి పంపించారు. ఈ శాటిలైట్లను విజయవంతగా నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. అనంతరం ఉపగ్రహాలను రోదసిలో డాకింగ్ పక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ట్విటర్ వేదిక ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. ఇస్రో శాస్త్రవేత్తలు అంతరిక్షంలో ఉపగ్రహాలను విజయవంతంగా డాకింగ్ చేయడం అద్భుతమైన మైలురాయని కొనియాడారు. ఈ విజయం రాబోయే సంవత్సరాల్లో భారతదేశ ప్రతిష్టాత్మక అంతరిక్ష కార్యకలాపాలకు కీలకమైన ముందడుగు వేస్తుందని ఆకాంక్షించారు.

# 18న ఏపికి అమిత్ షా రాక

● రెండ్రోజుల పర్యటించనున్నట్లు వెల్లడి

**అమరావతి,జనవరి16( వెలుతురు):**



ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈ నెల 18వ తేదీన రాబోతున్నారని గురువారం బిజెపి ప్రకటించింది. ఈ పర్యటనలో భాగంగా అమిత్ షా 18వ తేదీ రాత్రి ఢిల్లీ నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకోనున్నారు. ఆ రోజు రాత్రి ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ అవుతారని.. అనంతరం విజయవాడలోని హోటల్లో బస చేయనున్నారు. 19వ తేదీన కృష్ణా జిల్లా, గన్నవరం సమీపంలో నిర్మించిన ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎం ప్రాంగణాలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు.

# తెలంగాణ లో చేపడుతున్న అభివృద్ధి పనులకు అటవీ, పర్యావరణ అనుమతులు వెంటనే ఇవ్వాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

రాకపోవడంతో తెలంగాణ వ్యాప్తంగా 161 ప్రాజెక్టులు నిలిచిపోయాయని వివరించారు. 38 ప్రాజెక్టులకు వన్యప్రాణి సంరక్షణ చట్టాల పరమైన అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయని, తక్షణం అనుమతులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.ఈ ప్రాజెక్టుల్లో అత్యధికం రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలు, వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నాయని కేంద్ర మంత్రికి తెలియజేశారు.

అనుమతులు రాకపోవడంతో జాతీయ రహదారులు, ఏజెన్సీ ప్రాంతాల్లో టవర్ల నిర్మాణం, పీఎంజీఎస్‌వై, పొరుగు రాష్ట్రాలను అనుసంధానించే రహదారుల నిర్మాణ పనులు నిలిచిపోయాయని తెలిపారు.గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన అనుమతుల మంజూరు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంట రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,ఎంపీ పోరిక బలరాం నాయక్ ,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తో పాటు ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

# కేంద్రకేబినేట్ కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ,జనవరి16( వెలుతురు):**

పరిశోధన రంగంలో దూసుకుపోతున్న ఇస్రోకు కేంద్రం అండగా నిలచింది. ఆర్థికంగా మరిన్ని పరిశోధనలు చేసేందుకు నిధులు కేటాయించింది. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలో మూడవ లాంచ్‌ప్యాడ్‌ను నిర్మించేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. కేబినేట్‌లో తీసుకున్న నిర్ణయాన్ని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. మూడవ లాంచ్‌ప్యాడ్ ద్వారా నెక్స్ట్ జనరేషన్ లాంచ్ వెహికిల్స్(ఎన్జీఎల్వీ)ను ప్రయోగించనున్నారు. ఎన్జీఎల్వీ రాకెట్లు భారీ శాటిలైట్లను కక్ష్యలోకి మోసుకెళ్లగలవని ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఢిల్లీలో ఆయన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. నాలుగేళ్లలో లాంచ్‌ప్యాడ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సుమారు 3985 కోట్ల ఖర్చుతో ఆ కేంద్రాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. రోదసి ప్రయోగాలకు చెందిన మౌళిక సదుపాయాల కల్పనలో ఇదొక ముఖ్యమైన మైలురాయిగా మారనున్నట్లు ఆయన చెప్పారు. మొదటి, రెండవ లాంచ్‌ప్యాడ్లతో పోలిస్తే .. మూడవ లాంచ్‌ప్యాడ అధిక సామర్థ్యంతో ఉండనున్నట్లు చెప్పారు. ఇకపోతే ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్రం శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని గురువారం కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకున్నది. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం జనవరి 2016లో అమలులోకి తీసుకువచ్చిన 7వ వేతన సంఘం సిఫార్సులు ఈ ఏడాది డిసెంబర్ 31తో ముగియనున్నాయి. ఎనిమిదో వేతన సంఘం వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. వేతన సంఘం సిఫారసుల మేరకు ఉద్యోగులకు వేతనాలు పెరగనున్నాయి. వేతనం సంఘం ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో త్వరలోనే కమిషన్ చైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యులను నియమించనున్నది. ఉద్యోగులు, పెన్షనర్లు, ట్రేడ్ యూనియన్లు కేంద్ర ప్రభుత్వం 8వ వేతన సంఘం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వచ్చే నెలలో కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర కేబినెట్ సమావేశమైన పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

# బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి

రక్షణ కల్పించకపోవడంతో ఆయన బాంద్రాలోని తన ఇంటికి బుల్లెట్ ప్రూఫ్ ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. ప్రముఖులు ఉండే ప్రాంతాలలో కూడా ప్రభుత్వం తగిన భద్రత ఏర్పాట్లు చేయలేదని విమర్శించారు. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ ఉదాసీనత కారణంగా నిందితులు చట్టానికి భయపడట్లేదు. ప్రముఖులపై జరుగుతున్న వరుస దాడులే దీనికి నిదర్శనం. ఎన్సీపీ(ఎస్పీ) ప్రతినిధి అన్నారు. సైఫ్‌పై జరిగిన దాడితో తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను. ముంబయిలో అసలు ఏం జరుగుతుందో అర్థం కావట్లేదు. సెలబ్రిటీల నివాసాలు అధికంగా ఉండే సురక్షిత ప్రాంతమైన బాంద్రాలో ఇటువంటి ఘటన జరగడం ఆందోళనకరం. ముంబయిలో హింస, దోపిడీలు, దాడులు వంటి ఘటనలు ఈ మధ్య తరచూ వెలుగులోకి వస్తున్నాయి. వీటి నివారణకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందనే విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే వర్ష అన్నారు. సైఫ్ అలీఖాన్‌పై దాడి గురించి వినగానే షాక్ అయ్యాను. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని బెంగాల్ సిఎం మమతా బెనర్జీ అన్నారు. ఇంత సురక్షిత ప్రదేశంలో ఉంటున్నా.. ప్రముఖ నటుడిపై దాడి జరగడం ఆందోళనకరం. గతంలోనూ సల్మాన్ ఖాన్ నివాసంపై కాల్పులు జరిగాయి. ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ మరణించారు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై భద్రతా అంశంలో ప్రశ్నలు తలెత్తున్నాయి. గుజరాత్ జైల్లో ఉన్న గ్యాంగ్‌స్టర్ నిర్భయంగా తన కార్యకలాపాలు కొనసాగిస్తున్నాడు. సెలబ్రిటీలకే ప్రభుత్వం భద్రత కల్పించలేకపోతే.. ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని- ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. రాష్ట్రంలో ఎవరికీ భద్రత లేదు. సాధారణ వ్యక్తులను పక్కన పెట్టండి. సొంత భద్రత ఉన్న సెలబ్రిటీలకు కూడా రక్షణ లేదు. ఒక పద్మశ్రీ గ్రహీతకు ప్రభుత్వం ఇచ్చే రక్షణ ఇదేనా? రాష్ట్రంలోని పోలీసులు అందరూ అధికార నాయకుల నివాసాల వద్ద ఉంటే రాష్ట్ర శాంతిభద్రతలను ఎవరు చూస్తారని సంజయ్ రౌత్ అన్నారు. సైఫ్ అలీఖాన్ వంటి పెద్ద స్టార్‌పై దాడి జరగడం దురదృష్టకరం. దీనికి కారణమైన వారిపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రముఖులకు, ప్రజలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సుప్రియా సూలే అన్నారు. ఈ ఘటనపై భాజపా ఎమ్మెల్యే రామ్ కదమ్ మాట్లాడుతూ నటుడిపై దాడి కేసులో పోలీసుల విచారణ కొనసాగుతోంద న్నారు. నిందితులను ఎట్టి పరిస్థితుల్లో విడిచిపెట్టమని.. వారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. దోపిడీ చేయాలనే ఉద్దేశంతో దుండగుడు ఇంట్లోకి ప్రవేశించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

### సైఫ్ అలీ ఖాన్‌పై దాడికి దిగిన దుండగుడి ఫోటో విడుదల


బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీఖాన్ పై గురువారం తెల్లవారుజామున దొంగ కత్తితో దడి చేసిన ఘటనతో బాలీవుడ్ సినీ పరిశ్రమతోపాటూ ముంబై నగరం మొత్తం ఉలిక్కిపడింది. తాజాగా దాడి చేసిన దొంగ ఫోటోను విడుదల చేశారు. ఈ ఫోటో ఆధారంగా గాలింపు ముమ్మరం చేశారు. అయితే ఓ వ్యక్తి సైఫ్ అలీ ఖాన్ ఇంటికి ఉదయం 2:30 గంటల సమయంలో దొంగతనానికి రావడంతో అది గమనించి సైఫ్ అలీఖాన్ దొంగని అడ్డుకునే ప్రయత్నం చెయ్యగా దొంగ అతడిపై కత్తితో దాడి చేసి పారిపోయాడు. ఈ ఘటనలో సైఫ్ కి దాదాపుగా 6 కత్తి పోట్లు పడగా తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో ఈ కేసుని పోలీసులు సీసీ టీవీ ఫుటేజీ దృశ్యాలు ఆధారంగా ఛేదించేందుకు యత్నిస్తున్నారు. ఇందులో సైఫ్ ఇంట్లోకి దొంగ చొరబడుతున్న సమయంలో అతడి ఫోటోని గుర్తించారు. ఈ వీడియోలో దొంగ ముఖానికి ఎటువంటి మాస్క్ ధరించకుండా ధైర్యంగా సీసీ కెమెరాలని చూస్తూ మెట్లు దిగుతూ కనిపించాడు. దీంతో కొందరు నెటిజన్లు ఈ విషయంపై స్పందిస్తూ సైఫ్ అలీఖాన్ ఇంట్లోకి దొంగతనం చేసే ఉద్దేశంతో రాలేదని దీనివెనుక మరేదో కారణం కచ్చితంగా ఉందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం ఇలా ఉండగా ఘటన జరిగిన తర్వాత సైఫ్ అలీ ఖాన్ ని ఆయన కొడుకు ఇబ్రహీం అలీ ఖాన్ ఆటోలో తన ఇంటికి దగ్గర్లో ఉన్న లీలావతి హాస్పటల్ కి హుటాహుటీన తరలించాడు. దీంతో సమయానికి సైఫ్ హాస్పిటల్ లో చేరడంతో ప్రాణాపాయం తప్పింది. ప్రస్తుతం సైఫ్ ఆలీ ఖాన్ ని పరామర్శించేందుకు సెలబ్రేటీలు, సన్నిహితులు లీలావతి హాస్పిటల్ కి క్యూ కడుతున్నారు.

# ఈడి,ఏసీబీ ఒకే విధంగా ప్రశ్నించారు

అవుతుందంటున్నారు. అసలు అవినీతే జరగని ఈ కేసులో అన్ని పైసలను వృథా చేయడం ఎందుకు? ఆ పైసల తోని రైతు రుణమాఫీ చేయొచ్చు? ఇంకా ఏమైనా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయవచ్చునని కేటీఆర్ అన్నారు, అందుకే సంక్రాంతి పండగ సందర్భంగా రేవంత్ రెడ్డికి నేను ఒక ఆఫర్ ఇస్తున్నాను హైకోర్టు న్యాయమూర్తికాని, ఇంకా ఏవరైనా న్యాయమూర్తి ముందు మీడియా లైవ్ డిబేట్‌కు పోదామనీ ,రేవంత్ రెడ్డి ప్యాలెస్‌లో అయినా ఈడీ ఆఫీస్‌లో అయినా, న్యాయమూర్తి ముందు అయినా లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమా అంటూ సవాల్ విసిరారు, దొంగెవరో? దొరెవరో? ఎవరి నిజాయితీ ఏందో రాష్ట్రం మొత్తం చూస్తుంది రేవంత్ రెడ్డికి ధైర్యం ఉంటే నాతో పాటు లై డిటెక్టర్ పరీక్షకు రావాలని కేటీఆర్ డిమాండ్ చేశారు,ఫార్ములా-ఈ కార్ రేసు, ఓటుకు నోటు కేసులకు సంబంధించి రేవంత్‌ను, నన్ను ప్రశ్నలు అడగండి. నేను సమాధానం చెప్తాను. ఆయన కూడా జవాబు చెప్పాలన్నారు,తేదీ, సమయం రేవంత్ రెడ్డే నిర్ణయించాలి. ఇలా అయితే ఓ యాభై లక్షల్లో మొత్తం నిజం తెలుస్తుందని కేటీఆర్ అన్నారు,ఓటుకు నోటుకు కేసులో అడ్డంగా ఏసీబీకి రేవంత్ రెడ్డి దొరికిండు.కాబట్టే నా మీద కూడా ఏసీబీ కేసు పెట్టిచ్చిండు. రేవంత్ రెడ్డి మీద ఈడీ కేసు ఉంది కాబట్టే నా మీద ఈ ఈడీ విచారణ జరిపిస్తున్నారనీ కేటీఆర్ ఆరోపించారు,అంతిమంగా నిజం, న్యాయం, ధర్మం నిజాయితీనే గెలుస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తంచేశారు,హైకోర్టు. సుప్రీంకోర్టు, భారత న్యాయవ్యవస్థ మీద న్యాయమూర్తుల మీద నాకు విశ్వాసం ఉందని కేటీఆర్ తెలిపారు, ఇవాళ కాకుంటే ఇంకో నాలుగు రోజులకైనా ప్రజలకు పూర్తి వాస్తవాలు తెలుస్తాయన్న విశ్వాసం నాకుందని ఆయన అన్నారు,ఇక్కడికి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మీడియా మిత్రులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు, నేను తప్పు చేయలేదు తప్పు చేయబోను. ఇందులో అరపైసా అవినీతి కూడా జరగలేదని కేటీఆర్ ధీమాగా చెప్పారు,8 గంటలు వాళ్ళ అడిగిందే అడిగారు.నేను చెప్పాను.తప్పు చేసినట్టు రుజువు చేస్తే నేను ఏ శిక్షకైనా రెడీ అని కేటీఆర్ చెప్పారు,పారదర్శకంగా నిధుల బదిలీ జరిగింది.ఇంకెక్కడ మనీ లాండరింగ్ అని ఏసీబీ, ఈడీ అధికారులను అడిగాను అని కేటీఆర్ తెలిపారు,ఏసీబీ 80 ప్రశ్నలు, ఈడీ 40 ప్రశ్నలు అడిగింది. అన్నింటికి సమాధానాలు ఇచ్చానని కేటీఆర్ చెప్పారు, ఈ మీడియా సమావేశంలో బీఆర్ ఎస్ నాయకులు గంగుల కమలాకర్, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, కాలేరు వెంకటేశం,దాసోజు శ్రావణ్ కుమార్, మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# కోటి దాటిని టిడిపి కార్యకర్తల సభ్యత్వం

ఒక్కరితో ప్రారంభమైన ప్రయాణం నేడు కోటి మందితో అతి పెద్ద కుటుంబంగా మారిందని వ్యాఖ్యానించారు. సభ్యత్వం తీసుకొని తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులుగా చేరిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామగ్రామాన ఒక పండగలా నిర్వహించారని ప్రశంసించారు. ఊరూవాడా జై టీడీపీ నినాదాలతో హోరెత్తించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్‌తో సహా అనేక ప్రాంతాల్లో ఉన్న తెలుగు వారు, వివిధ దేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వాములు అయ్యారని తెలిపారు. గత రికార్డులు తిరగరాస్తూ కోటి సభ్యత్వాలతో సరికొత్త చరిత్ర సృష్టించామని హర్షం వ్యక్తం చేశారు.సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్యకర్తలు, నాయకులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం, బలగం.. పసుపు జెండా అంటే మనకు ఒక ఎమోషన్ అని వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రత్యర్థులు ఉన్మాదుల్లా మీద పడుతుంటే మీసం మెలేసి, తొడకొట్టి జై చంద్రబాబు అన్న అంజిరెడ్డి తాత తెగువ తనకు నిత్యస్ఫూర్తి అని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో బూత్ ఏజెంట్‌గా ఉండటానికి వీలు లేదని ప్రత్యర్థి మూకలు గొడ్డలి వేటు వేసినా రక్తపు గాయాలతోనే పోలింగ్ బూత్‌లో కూర్చొని రిగ్గింగ్ అడ్డుకున్న ఉక్కు మహిళ మంజుల గారి ధైర్యం గురించి గుర్తుచేసుకున్న ప్రతిసారి తనకు గర్వంగా ఉంటుందని అన్నారు. ఏమి ఇచ్చినా, ఎన్ని జన్మలెత్తినా కార్యకర్తల రుణం తీర్చుకోలేనిదని అన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం టీడీపీకి మాత్రమే సొంతమని అన్నారు. ఏ పార్టీ ఇవ్వని గౌరవం తెలుగుదేశం పార్టీ తమ కార్యకర్తలకు ఇస్తుందని చెప్పారు. టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీలో ఏ ముఖ్యమైన నిర్ణయం తీసుకోవాలన్నా కార్యకర్తలతో చర్చించిన తరువాతే ప్రకటిస్తారని గుర్తు చేశారు. కార్యకర్తల మనోభావాలను, అభిప్రాయాలను గౌరవించే ఒకే ఒక్క పార్టీ తెలుగుదేశం మాత్రమే అని అన్నారు. కార్యకర్తలకు ఉపాధి, వైద్యంతో పాటు వారి పిల్లల చదువుకు సాయం చెయ్యాలని చెబుతుంటారు. కార్యకర్తల సంక్షేమ నిధి సమన్వయకర్తగా పవిత్రమైన బాధ్యత నాకు అప్పగించారు. ఇప్పటివరకు 2,500 మందికి పైగా కార్యకర్తల పిల్లల చదువులకు సహాయం అందించాం. వివిధ ప్రమాదాల్లో మరణించిన సుమారు 5,164 మంది కార్యకర్తల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షల రూపాయలు చొప్పున రూ. 103 కోట్ల 28 లక్షల రూపాయలు అందజేసాం. అనారోగ్యంతో బాధపడుతున్న అనేక మంది కార్యకర్తలకు వైద్య సహాయం అందించాం. సుమారు 2000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాం. సుమారు 5,000 మంది కార్యకర్తల కుటుంబాలకు కష్ట కాలంలో అండగా నిలిచి రూ. 19 కోట్లు ఆర్థిక సహాయం చేసాం. సభ్యత్వం తీసుకున్న తెలుగుదేశం కార్యకర్తల సంక్షేమం చూసేందుకు టీడీపీ కార్యకర్తల సంక్షేమ విభాగం అవిశ్రాంతంగా పని చేస్తోందని వెల్లడించారు. ఎన్టీఆర్ మోడల్ స్కూళ్ల ద్వారా ఉచిత విద్య, ఉపకారవేతనాలు, ప్రైవేట్ స్కూళ్లలోనూ ఫీజుల్లో రాయితీలు రూ. 2 కోట్ల 35 లక్షల రూపాయలు చెల్లించాం. చదువు పూర్తయిన వారికి ఉపాధి..ఉద్యోగావకాశాలు సాధించేలా నైపుణ్యశిక్షణ ఇస్తున్నాం. ప్రస్తుతం సభ్యత్వం ద్వారా వచ్చే ప్రమాద బీమా ప్రయోజనాన్ని రూ. 5 లక్షలకు పెంచాం. జెండా మోసే ప్రతి కార్యకర్తకు అండగా నిలవడమే నా ఎజెండా. కొన్ని నియోజకవర్గాల నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని లక్షకు పైగా సభ్యత్వాలు చెయ్యడంతో పాటు లైఫ్ టైమ్ సభ్యత్వాలు కూడా ఎక్కువగా చేశారు, వారికి నా ప్రత్యేక అభినందనలు' అని నారా లోకేశ్ లేఖలో పేర్కొన్నారు. లైఫ్ టైమ్ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.



## బీసీ స్టడీ సర్కిల్లో వంద రోజుల ఉచిత శిక్షణ

### - బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 16:**
రాష్ట్రంలోని అన్ని బీసీ స్టడీ సర్కిల్ లలో ఫిబ్రవరి 15 నుండి RRB & SSC & బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ కోసం 100 రోజుల పాటు ఉచిత శిక్షణ దరఖాస్తులను స్వీకరిస్తామని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. అలాగే అర్హత గల అభ్యర్థులు ఆన్లైన్ www.tgbcstudycircle.cag.gov.in ద్వారా 20.01.2025 నుండి 09.02.2025 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు అని ఆయన పేర్కొన్నారు, అయితే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి వారి తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.లక్ష యాభై వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2, మించకూడదని ఆయన చెప్పారు, ఎంపిక విధానం ఇంటర్మీడియట్ & డిగ్రీ పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా మరియు రిజర్వేషన్ నియమం ప్రకారం ఉంటుంది. అర్హత గల అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ 12.02.2025 నుండి 14.02.2025 వరకు ఉంటుంది. అన్ని బీసీ స్టడీ సర్కిల్ లలో 15 ఫిబ్రవరి నుండి RRB, SSC & బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ యొక్క ఫౌండేషన్ కోర్సు కోసం ఉచిత కోచింగ్ నిర్వహించబడు తుందని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు,

## ఘనంగా మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి జయంతి



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 16:**
మాజీ కేంద్ర కేబినేట్ మంత్రి మరియు అత్యుత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత కీ. శే. సూదిని జైపాల్ రెడ్డి 83వ జయంతి సందర్భంగా గురువారం నెక్లెస్ రోడ్ లోని స్ఫూర్తి స్థల్(జైపాల్ రెడ్డి స్మారకం)వద్ద మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్. సీఎం రేవంత్ రెడ్డి సతీమణి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తదితరులు నివాళులు అర్పించారు.జైపాల్ రెడ్డి జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఆయన చివరి శ్వాస వరకు గొప్ప ఒరబడిని సృష్టించుకున్నారని చెప్పారు,విద్యార్థి జీవితంలో, రాజకీయ జీవితంలో ఆయనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న జైపాల్ రెడ్డి రాజకీయాలంటే పైరవీలు కాదని, దాబు దర్పం కాదని.. రాజకీయనాయకుడు అంటే తన మేధస్సుతో, శక్తితో సమాజానికి మేలు చేసేవాడని తెలియజెప్పిన జైపాల్ రెడ్డి ఉత్తమ పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికయ్యారని గుర్తు చేశారు,ఏ పార్టీలో ఉన్న ప్రజల ప్రేమను సమున్నతంగా పొందిన మహానుభావుడు.వేలాది మంది వచ్చి నివాళులు అర్పించడం అంటే ఆయన మరణించి కూడా బ్రతికి ఉన్నట్లేనని ఈటల రాజేందర్, కుందూరు జానారెడ్డి లు వ్యాఖ్యానించారు,

## బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్ దుర్మార్గం

- మండలి ప్రతిపక్ష నేత మధుసుదనాచారి

**హైదరాబాద్,జనవరి16( వెలుతురు):**
బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్ దుర్మార్గమని మండలి ప్రతిపక్ష నేత మధుసుదనాచారి అన్నారు. ఈడీ విచారణకు హాజరైన కేటీఆర్కు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన బీఆర్ఎస్ నాయకుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని కేసులు పెట్టినా న్యాయం, ధర్మం బీఆర్ఎస్ పక్షాన ఉందని పేర్కొన్నారు. తప్పుడు కేసులతో బీఆర్ఎస్ పోరాటాన్ని ఆపలేరన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. కాగా, బీఆర్ఎస్ శ్రేణులపై పోలీసుల జులుంపై బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్ కుమార్, ప్లలె రవికుమార్ మండిపడ్డారు. ఈడీ విచారణకు హాజరైన కేటీఆర్కు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన మాపై పోలీసులు ప్రవర్తించిన తీరు సరిగా లేదన్నారు. శాంతియుతంగా నిరసనలు తెలుపుతుంటే అక్రమ అరెస్టులు ఏంటని ప్రశ్నించారు. పోలీసులు తమ తీరు మార్చుకోవాలని హితవు పలికారు. అలాగే బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ను పోలీసులు అరెస్టు చేశారు. ఈడీ కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడుతుండగా అదుపులోకి తీసుకున్నారు. ఈడీ కార్యాలయం వద్ద అరెస్టు చేసిన పలువురు బీఆర్ఎస్ నేతలను కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్కు తరలించారు. వారిలో పల్లెరవికుమార్ గౌడ్, క్రిశాంక్, సుమిత్రానంద్, పావని గౌడ్, కీర్తిలత గౌడ్, తదితరులు ఉన్నారు.

## కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రిని కలిసిన రాష్ట్ర ముఖ్య మంత్రి

- ఇతర మంత్రులు, అధికారులు

( రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 16:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ని గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా రాష్ట్రానికి సంబంధించి పలు అంశాలపై కేంద్ర మంత్రి తో చర్చించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పరిశ్రమలు, ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చించారు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



వెంట రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ,పొన్నం ప్రభాకర్ ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,ఎంపీలు పోరిక బలరాం నాయక్ ,రఘువీర్ రెడ్డి తో పాటు పలువురు రాష్ట్ర ఉన్నతా ధికారులు ఉన్నారు.

## ఆర్టీసీ బస్సులను ఈ మోడల్లోకి మార్చేందుకు సహకరించండి : సీఎం రేవంత్ రెడ్డి

**కేంద్ర మంత్రి కుమారస్వామికి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి వినతి**



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 16:**
హైదరాబాద్ నగరంలోని వంద శాతం బస్సులను ఎలక్ట్రిక్ మోడల్లోకి మార్చేందుకు సహకరించాలని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామికి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రితో ఆయన కార్యాలయంలో సీఎం గురువారం సాయంత్రం భేటీ అయ్యారు. పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద జీసీసీ పద్ధతిలో బస్సులు కేటాయించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులకు ఎలక్ట్రిక్ కిట్ అమర్చి రిట్రో ఫిట్మెంట్ పద్ధతిలో ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చేందుకు అవకాశం ఉన్న విషయాన్ని కేంద్ర మంత్రి కుమారస్వామి దృష్టికి సీఎం ఏ.రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. హైదరాబాద్కు కేంద్ర ప్రభుత్వం కేటాయించే 2,800 బస్సులను జీసీసీతో పాటు రిట్రో ఫిట్మెంట్ మోడల్ కింద కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ, మహబూబాబాద్ ఎంపీలు రఘువీర్ రెడ్డి, బలరాం నాయక్, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులున్నారు.

## విదేశీ పర్యటనకు సీఎం రేవంత్‌రెడ్డి

### - 19వ తేదీ వరకు పర్యటన

**హైదరాబాద్, జనవరి 16 ( వెలుతురు):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి విదేశీ పర్యటనకు వెళ్తున్నారు. ఆరు రోజులపాటు విదేశాల్లోనే ఉండనున్నారు. గురువారం రాత్రి ఢిల్లీ నుంచి బయల్దేరనున్న సీఎం రేవంత్ బృందం.. ముందుగా సింగపూర్కు చేరుకుంటుంది. మూడు రోజులపాటు అక్కడే ఉండనున్నారు. అనంతరం దావోస్కు వెళ్లనున్నారు. ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు జరుగనున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొంటారు. ఈ పర్యటనలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి వెంట ఉంటారు. గురువారం రాత్రి 10 గంటలకు ఢిల్లీ నుంచి బయల్దేరనున్న ముఖ్యమంత్రి ముందుగా సింగపూర్కు చేరుకుంటారు. 17, 18, 19 తేదీల్లో అక్కడ పర్యటిస్తారు. రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వివిధ కంపెనీల ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతారు. ఈ సందర్భంగా ప్రపంచంలో పేరొందిన సింగపూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ని సందర్శిస్తారు. నైపుణ్య అభివృద్ధికి ఆ యూనివర్సిటీ ఎంచుకున్న కోర్సులు, అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేస్తారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకారం అందించేందుకు సింగపూర్ ఐటీఈతో ఒప్పందం చేసుకుంటారు. సింగపూర్లో రివర్ ఫ్రంట్ను సందర్శిస్తారు. ప్రపంచ స్థాయిలో మూసీ పునరుజ్జీవనం చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నందున అక్కడి రివర్ ఫ్రంట్ ఏరియా అభివృద్ధి చేసిన తీరుతెన్నులను పరిశీలిస్తారు. సింగపూర్ పర్యటన అనంతరం ముఖ్యమంత్రి బృందం 20వ తేదీ ఉదయం దావోస్ కు చేరుకుంటుంది. 20 నుంచి 22వ తేదీ వరకు వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సు 2025లో పాల్గొంటారు. పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసేందుకు దావోస్ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా భావిస్తోంది. గత ఏడాది దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం సమీకరించింది. ఈ సారి అంతకు మించిన పెట్టుబడుల లక్ష్యంగా తమ పర్యటన కొనసాగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలే అధికారులతో సమీక్షలో వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులతో అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లకు హైదరాబాద్ అడ్డాగా మారింది. ఐటీ, ఏఐ, ఫార్మా, మాన్యుఫాక్చరింగ్ రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలతో పాటు ఇటీవల ప్రకటించిన పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి విధానం (క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ) పై ప్రముఖ కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి, వరల్డ్ క్లాస్ సిటీగా గ్రేటర్ సిటిలో ఎలివేటేడ్ కారిడార్లు, రేడియల్ రోడ్లు, మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులు దేశవ్యాప్తంగా అందరినీ ఆకర్షిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి ఏడాదిలో చేపట్టిన విదేశీ పర్యటనలన్నీ విజయవంతమయ్యాయి. గత ఏడాది దావోస్ పర్యటనతో పాటు అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. దేశంలో అద్భుతమైన ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న తెలంగాణకు భారీగా పెట్టుబడులు సమీకరించే లక్ష్యంతో సీఎం నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం ఈ విదేశీ పర్యటనకు బయల్దేరుతుంది.



### జీవితమంటే... !! (కవిత)

జీవితమంటే..
ఒక పరుగు పందెం..
ఒంటరి ప్రయాణం..
వింటినుండి సారించి
సంధించిన బాణం..
నిరంతరం
పడిలేచే కెరటం..
బీటలు బారిన..
బాటసారి మార్గం
పూవులు పరచిన..
మెత్తని మైదానం
ప్రతీ అడుగుకు..
మార్గదర్శన గమ్యం
అయినా ఒక్కోసారి..
లక్ష్యం అగమ్య గోచరం
పసితనపు లలాటనతో..
మొదలయ్యే ఆరాటం
అలుపెరుగని పోరాటం..
సుడిగుండాల సిత్రం
సాగిపోయేనాధ్యంతం..
ఒడిదుడుకుల క్షేత్రం
ఎటు తరచి చూసినా..
తెరచిన పుస్తకమే జీవితం!!




**పాల్వంచ హరికిషన్**
రామన్నపేట
9502451780
రామన్నపేట వెలుతురు న్యూస్
జనవరి 16

## మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం

### నలుగురు యాదాద్రి వాసులు దుర్మరణం

**హైదరాబాద్,జనవరి16( వెలుతురు):**
మహారాష్ట్రలోని ఔరంగాబాద్ వద్ద గురువారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. యాత్రికులతో వెళ్తున్న తుఫాన్ వాహనం.. అదుపుతప్పి ట్రాక్టర్ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే నలుగురు ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడడంతో, వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బాధితులంతా యాదాద్రి భువనగిరి జిల్లాలోని కొండగడప గ్రామానికి చెందిన వారు. షిరిడి దైవ దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. ఇక నలుగురు మృతులు ఒకే కుటుంబానికి చెందిన వారని పోలీసుల విచారణలో తేలింది.




ఈనెల 19న(ఆదివారం)
మునుగోడులో
ఉచిత కంటి వైద్య శిబిరం

మునుగోడు నియోజకవర్గ (మునుగోడు, చండూరు, గట్టుప్పల్ మండలాల ప్రజలకు మాత్రమే) ప్రజలకు శుభవార్త. ఈనెల 19న(ఆదివారం) మునుగోడు లో ఉచిత కంటి వైద్య శిబిరం కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి మరియు ఫీనిక్స్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోగలరు

సమయం:-
ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు

వేదిక:-
కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి క్యాంపు కార్యాలయం మునుగోడు

గమనిక:-
గ్రామాల నుండి పేషెంట్ వైద్య శిబిరానికి రావడానికి ఉచిత రవాణా సౌకర్యం కలదు. కంటి పరీక్షల అనంతరం ఉచిత ఆపరేషన్ సౌకర్యం కూడా కలదు

ముఖ్య గమనిక:-
వైద్య శిబిరానికి వచ్చే ప్రతి పేషెంట్ తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకుని రాగలరు

## సంపాదకీయం..

# కలవర పెడుతున్న కల్తీ ఆహారం !


భోజన ప్రియులు పెరిగారు. ఇంటివంటకన్నా బయట బిర్యానీలు, కరీలకు ప్రాముఖ్యం పెరిగింది. అలాగే కరీపాయింట్స్ పెరిగాయి. రుచికరమైన హోటళ్లు..అమ్మచేతి వంట అంటూ ప్రచారం సాగిస్తున్నాయి. కానీ ఇలాంటి అనేక హోటళ్లలో పరిశుభ్రత డొల్ల అని ఇటీవల అధికారుల వరుస దాడలతో బట్టబయలు అయ్యింది. పరిశుభ్రత, నాణ్యత అన్నవి పక్కకు పోయాయి. ప్రపంచవ్యాప్తంగా మాంసాహార ప్రియులే ఎక్కువగా ఉంటారు. శాఖాహారం కన్నా మాంసాహారాన్నే చాలా మంది ఇష్టంగా ఆరగిస్తుంటారు.ఆదివారం వచ్చిందంటే చాలు చికెన్ లేదా మటన్ తెచ్చుకోవాల్సిందే. అమ్మ లేదా భార్యతో రుచికరంగా వండించుకుని తినాల్సిందే. ఇటీవల కాలంలో హోటళ్లు విపరీతంగా పెరిగిపోయాయి. స్విగ్గీ, జొమాటో వంటి ఆన్ లైన్ ఎ÷-లాట్ ఫామ్స్ వచ్చిన తర్వాత ప్రతి రోజూ నాన్ వెజ్ తినే వారి సంఖ్య బాగా పెరిగిపోతోంది. ఒక్క క్లిక్‌తో బిర్యానీ ఇంటి ముందుకే రావడంతో ఎప్పుడు కావాలంటే అప్పుడు ఆర్డర్ పెట్టుకుని తినేస్తున్నారు. అయినా ఆదివారం రోజును అంతా ఎంతో ప్రత్యేకంగా భావిస్తారు. ఆ రోజు ఇంట్లో కచ్చితంగా నాన్ వెజ్ ఉడకాల్సిందే. లేదంటే ఏదో వెలితిగా అనిపిస్తుంటుంది. రోజు కచ్చితంగా నాన్ వెజ్ తినాల్సిందే అనే విధంగా పరిస్థితి తయారయ్యింది. ఇదే అదనుగా అనేకులు హోల్ బిజినెస్ రంగంలోకి దిగారు. రుచికరమైన, శు చికరమైన వంట అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. కానీ బొద్దింకలు, వెంట్రుకుల, మేకులు, జెర్రీలు ఇలా ఒకటేమిటి రకరకాల వస్తువులు , ప్రాణులు బిర్యానీల్లో దర్శనమిస్తున్నాయి. మాంసాహార ప్రియులకు ఆదివారం ప్రత్యేకమైన రోజు. చాలా దేశాల ప్రభుత్వాలు, ప్రైవేటు సంస్థలు స్థానిక చట్టాల ప్రకారం తమ ఉద్యోగులకు వారానికి ఓ రోజు ఇవ్వాల్సిన సెలవు దినాన్ని ఆదివారంగా ఎంచుకున్నారు. వారం మొత్తం కష్టపడి పని చేసిన ఉద్యోగులు తీవ్రమైన పని ఒత్తిడి, శరీర అలసటతో ఉంటారు. ఆ ఒక్కరోజు మాత్రం కుటుంబసభ్యులతో ఆనందంగా గడుపుతుంటారు. అయితే మానవజాతి ఆవిర్భావం నుంచి నాన్ వెజ్ తినడానికే మనిషి ఎక్కువగా ఇష్టపడుతుంటాడు. అయితే ఆదివారం రోజున తమ కుటుంబసభ్యులతో కలిసి సరదాగా గడిసే సమయంలో మాంసాహారం ఉంటే ఇంక ఆ మజానే వేరుగా ఉంటుంది. అందుకే ఆదివారం రోజున చికెన్, మటన్, చేప వంటి మాంసాహారాలు తినేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తుంటారు. అలాగే పిల్లలు కూడా పాఠశాలలు, కళాశాలలకు వెళ్తూ వారం మొత్తం బిజీబిజీగా ఉంటారు. ఆ ఒక్కరోజే ఇంటి వద్ద ఉంటారు. అందుకే ఈ రోజున నాన్ వెజ్ తినేందుకు ఎక్కువగా మంది మొగ్గు చూపుతుంటారు. ఈ క్రమంలో ఆదివారాలు హోటళ్లకు గిరాకీ పెరుగుతోంది. సంప్రదాయమే కాలక్రమేనా సంస్కృతిగా మారి పోయింది. ఆదివారం మాంసాహారం తినని కుటుంబం అంటూ ఉండదు. దాదాపు ప్రతిఒక్కరూ ముక్క లేనిదే ముద్ద దిగదు అన్నట్లు ఆదివారాన్ని ప్రత్యేకంగా చూస్తారు. ఆ రోజు నాన్ వెజ్ తీసుకురాకపోతే పిల్లలు పెద్ద యుద్ధమే చేస్తుంటారు. దీంతో ఆదివారం నాన్ వెజ్ తినడం తప్పని సరిగా మారిపోయింది. అందుకే ఆదివారం నాడు చికెన్, మటన్ షాపుల ముందు ప్రజలు పెద్దఎత్తున బారులు తీరుతుంటారు. అదేరీతిలో హోటళ్లు కూడా కిక్కిరిసి పోతున్నాయి. ముందే ఆర్డర్ ఇవ్వడం, రిజర్వ్ చేసుకోవడం తప్పనిసరిగా మారింది. అయితే ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్న హోటళ్లు కూడా శుచి, శుభ్రత, నాణ్యత విషయంలో డొల్ల అని తేలింది. వారి కిచెన్‌లను పరిశీలించినప్పుడు పాచిపోయిన, కాలం చెల్లిన పదార్థాలు దర్శనం ఇస్తున్నాయి. హోటళ్లు, ఫుట్‌పాత్‌లపై నోరూరించే, ఘుమ ఘుమలాడే వంటకాల వెనక అనేక నాసిరకం ఆహార పదార్థాలు దాగి ఉంటున్నాయి. కనీస ప్రమాణాలు పాటించకుండా మాంసాహారాన్ని నిల్వ ఉంచుతున్నారు. వాటికే రంగులద్ది మళ్లీ మళ్లీ నూనెలో వేయించి,వేడివేడిగా పొగలు కక్కిస్తూ వడ్డిస్తున్నారు. పలు చోట్ల రోగాల బారిన పడిన జంతువుల మాంసాన్ని సైతం వినియోగించిన ఘటనలు వెలుగు చూశాయి. నాసిరకం నూనెలు, అనుమతి లేని రంగులను మితిమీరి వాడుతున్నారు. కల్తీ ఆహారం వల్ల అతిసారం నుంచి క్యాన్సర్ల వరకు దాదాపు 200 రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరి స్తున్నారు. గుండె, ఊపిరితిత్తులు, నరాలు, ఎముకలు, మూత్రపిండాలు, మెదడు, చర్మ సంబంధిత సమస్యలు వస్తాయని పేర్కొంటున్నారు. ఆహార పదార్థాల తయారీలో రుచి, రంగు కోసం హానికరమైన రసాయనాలు, రంగులను కలుపుతుండడంతో దేశంలో సుమారు 10 కోట్ల మంది వివిధ వ్యాధులతో బాధ పడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. 2030 నాటికి ఈ సంఖ్య 15 కోట్లకు చేరుతుందని అంచనా వేసింది. వంట నూనెల నియంత్రణ చట్టం-1947, నిత్యావసర సరకుల నియంత్రణ చట్టం-1955, పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం-1992 వంటివి క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలుకు నోచుకోవడంలేదు. ఆహారం కల్తీ చేయటం, నాసిరకం పదార్థాలు అమ్మటం నేరమని ఆహార భద్రతా ప్రమాణాల చట్టం-2006 చెబుతున్నది. ఆహార కల్తీ నిరోధక చట్టం-1954 కఠిన శిక్షలను నిర్దేశిరచింది. ఆహార, పానీయాలను కల్తీ చేసి అమ్మేవారికి ఆరు నెలల తప్పనిసరి జైలు శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధించాలని పార్లమెంటరీ ప్యానెల్ సైతం ఏడాది క్రితం సిఫారసు చేసింది. అయితే హోటళ్లు, రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేస్తూ.. కలుషిత ఆహారాన్ని గుర్తిస్తున్నా.. వారికి శిక్షలు మాత్రం పడడం లేదు. జరిమానాలతో బయటికొచ్చి మళ్లీ అదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం నాసిరకం ఆహారం అని తేలితే జాయింట్ కలెక్టర్ సమక్షంలో నేరస్తుడిని ప్రవేశపెట్టి జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష వేసే అవకాశం ఉంది. సబ్ స్టాండర్డ్ కేసుల్లో రూ.వెయ్యి నుంచి రూ.2 లక్షల వరకూ జరిమానా చెల్లించి నేరస్తులు బయట పడుతున్నారు. కల్తీ ఆహారం అని తేలితే క్రిమినల్ కేసు బుక్ చేయాలి. వారికి గరిష్టంగా రెండేళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. ఒకవేళ కల్తీ ఆహారం తిని ఎవరైనా చనిపోయినట్లు నిరూపించగలిగితే గరిష్టంగా ఏడేళ్ల శిక్ష విధించేందుకు చట్టంలో సెక్షన్లున్నాయి. ఇన్ని శిక్షలున్నా కల్తీ నిరా ఘాటంగా జరిగిపోతూనే వుంది. కల్తీ ఆహారానికి సంబంధించి ప్రభుత్వాలు కదలాలి. నిఘా పెరగాలి. తనిఖీ నిరంతరం కొనసాగాలి. కల్తీకి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి. ప్రజలలో సైతం చైతన్యం పెరగాలి. అప్పుడే ఈ కల్తీకి కళ్లెం వేయగలం అని గుర్తించాలి. అందుకే భోజన ప్రియులు ఇవన్నీ గుర్తించి తినడం మంచిది. లేకుంటే లేని రోగాలను, క్యాన్సర్‌లను కొని తెచ్చుకోవడం జరుగుతుంది.

# ఆధ్యాత్మిక శోభతో అలరారుతున్న ప్రయాగ్‌రాజ్

- మహాకుంభమేళాలలో భారీగా తరలివస్తున్న భక్తులు
- భక్తులకు ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం ఏర్పాట్లు

**ప్రయాగ్‌రాజ్,జనవరి16 వెలుతురు:**

భారీగా తరలివస్తున్న భక్తులతో త్రివేణి సంగమంలో ఆధ్యాత్మిక శోభ కొనసాగుతోంది. భక్తుల భజనలు, హర్ హర్ మహాదేవ్ నామస్మరణతో ప్రయాగ్‌రాజ్ మార్మోగుతోంది. మహాకుంభమేళాను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యూపీ ప్రభుత్వం.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారీ ఏర్పాట్లు చేసింది. ఈ సారి మహా కుంభమేళాకు 40కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తోంది.ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా మూడో రోజుకు చేరుకుంది. ఈ మహాకుంభమేళాకు తెల్లవారుజామునుంచే భక్తులు పోటెత్తుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ భక్త జనసంద్రాన్ని తలపిస్తోంది. మహాకుంభమేళాకు నాలుగోరోజు కూడా భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నారు. త్రివేణి సంగమంలో భక్తుల పుణ్యస్నానాలు కొనసాగుతున్నాయి. నదీమతల్లికి హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద మతపరమైన ఆధ్యాత్మిక పండుగ మహా కుంభ్ ఈసారి సంగం నగరం ప్రయాగ్‌రాజ్‌లో ఘనంగా నిర్వహిస్తున్నారు. లక్షలాది సంవత్సరాల క్రితం కుంభం నుండి జారిన అమృతాన్ని వెతుక్కుంటూ గంగా-యమునా, అదృశ్య సరస్వతి ఒడ్డుకు భక్తులు గుంపులు గుంపులుగా పెద్ద ఎత్తున తరలి వస్తారు. మకర సంక్రాంతి రోజున అంటే మంగళవారం నాడు 3.5 కోట్ల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సంఖ్య నిజంగా ఆశ్చర్యం కలిగిస్తుంది. ఎందుకంటే ప్రపంచంలోని 234 దేశాల్లో కేవలం 45 దేశాల్లో మాత్రమే 3.4 కోట్లకు పైగా జనాభా ఉంది. అంటే 189 దేశాల జనాభా కంటే పెద్ద జనసమూహం ఒకేసారి సామూహిక స్నానానికి సంగం నగరికి చేరుకుంది. ఇది దేవుని పట్ల ప్రజలకు ఉన్న నిజమైన విశ్వాసాన్ని తెలియజేస్తుంది. మకర సంక్రాంతి రోజున, భక్తులు గంగలో స్నానమాచరించిన వెంటనే, కుంభం నుండి అమృతం చిందినట్లు త్రివేణి సంగమం చుక్కలు చిమ్మడం ప్రారంభించాయి. వివిధ అఘోరాలకు చెందిన సాధువులు మంగళవారం మహాకుంభంలో మొదటి 'అమృత స్నాన్' తీసుకున్నారు. ఈ సందర్భంగా త్రివేణి సంగమం వద్ద జనం భారీగా తరలివచ్చారు. మహా కుంభ్‌లోని చాలా అఘోరాలకు బూడిద ధరించిన నాగ సాధువులు నాయకత్వం వహించారు.



వారు తమ క్రమశిక్షణ, సాంప్రదాయ ఆయుధాలపై పట్టుతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. నైపుణ్యంతో ఈటెలు, కత్తులు పట్టుకోవడం నుండి ఉద్వేగభరితంగా డ్రమ్ములు వాయించడం వరకు, వారి ప్రదర్శనలు పురాతన సంప్రదాయాల ఉత్సాహభరితమైన వేడుక అని అధికారిక ప్రకటన తెలిపింది. మహాకుంభ్‌లో పురుష నాగ సాధువులే కాకుండా, పెద్ద సంఖ్యలో మహిళా నాగ సన్యాసులు కూడా అమృత స్నానం అచరించారు. మహా కుంభం మొదటి ప్రధాన స్నానం సోమవారం 'పౌష్ పూర్ణిమ' సందర్భంగా జరిగింది. అయితే అఘోరాలు, హిందూ మతాల సభ్యులు మకర సంక్రాంతి రోజున వారి మొదటి స్నానం చేశారు.శ్రీ పంచాయతీ అఘోరా మహానిర్వాణి, శ్రీ శంభు పంచాయతీ అటల్ అఘోరా మొదట 'అమృత స్నాన్' తీసుకున్నారు. మహాకుంభ్‌లో వేలాది మంది అఘోరాలు పాల్గొంటున్నారు. అమృత స్నాన్ సందర్భంగా హెలికాప్టర్ నుంచి భక్తులపై గులాబీ రేకుల వర్షం కురిపించారు. ప్రయాగ్‌రాజ్‌లో ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి పూర్ణ కుంభం నిర్వహిస్తారు. అయితే 12 పూర్ణ కుంభాల తర్వాత 144 సంవత్సరాలకు ఒకసారి మహాకుంభం జరుగుతుందని మహానిర్వాణి అఖారాకు చెందిన మహామండలేశ్వర చేతన్‌గిరి మహారాజ్ అన్నారు.

ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం భక్తులకు అరుదైన వరం. 68 మంది మహామండలేశ్వరులు, మహానిర్వాణి అఘోరాకు చెందిన వేలాది మంది సాధువులు అమృత స్నానంలో పాల్గొన్నారు.35 మంది మహామండలేశ్వరులు, నిరంజని అఘోరాకు చెందిన వేలాది మంది నాగ సాధువులు అమృత స్నాన్‌లో పాల్గొన్నారు. ఇది కాకుండా, జునా అఘోరా, ఆవాహన్ అఘోరా, పంచాగ్ని అఘోరాకు చెందిన వేలాది మంది సాధువులు కూడా అమృత్‌లో స్నానం చేశారు. ఆచార్య మహామండలేశ్వర్ స్వామి అవధేశానంద గిరి నేతృత్వంలోని కిన్నార్ అఘోరా సభ్యులు కూడా జునా అఘోరాతో పాటు పవిత్ర స్నానమాచరించారు. పెద్ద రథంలో ఘాట్ వద్దకు చేరుకున్న నాగ సాధువుల బృందం అనుసరించింది.నాగ సాధువులు ఈటెలు, త్రిశూలాలను ధరించి, వారి శరీరాలపై బూడిద పూసుకుని, కొన్ని గుర్రాలతో ఊరేగింపుగా రాజ స్నానానికి బయలుదేరారు. జుట్టులో పువ్వులు, మెడలో దండ, చేతిలో త్రిశూలంతో మహాకుంభానికి ఆధ్యాత్మిక వైభవాన్ని జోడించింది.

# ఎపి బనకచర్లపై తెలంగాణ అభ్యంతరాలు

- ముందస్తు సమాచారం ఇవ్వక పోవడంపై ఆగ్రహం
- మరోమారు రెండు రాష్ట్రాల మధ్య పెరగనున్న వైరం

**విజయవాడ,జనవరి16 వెలుతురు:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వంతీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. దీన్ని వ్యతిరేకిస్తూ ఏపీతోపాటు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాయాలని నిర్ణయించింది. విభజన చట్టం ప్రకారం ఏదైనా నదిపై ప్రాజెక్టు నిర్మించాలంటే పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలని, అయితే అది ఇవ్వకుండానే ప్రాజెక్టు ప్రకటన చేశారని తెలంగాణ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. బనకచర్ల ప్రాజెక్టు తెలంగాణ, ఏపీ ప్రభుత్వాల మధ్య తాజా వివాదానికి కారణమయ్యేలా ఉంది. దీనిపై పోరాటం చేయాలని రేవంత్ రెడ్డి సర్కారు నిర్ణయించింది. నదుల అనసంధానం చేస్తామని ఇప్పటికే ప్రటించిన చంద్రబాబు ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును ప్రకటించారు. తమను సంప్రదించకుండా ఇలా ప్రాజెక్టు ప్రకటించడంపై అప్పట్లోనే అభ్యంతరం వ్యక్తం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం దీనిపై కేంద్ర స్థాయిలో పోరాటానికి సిద్ధమైంది. ఏపీ చేపట్టే నదుల అనుసంధాన ప్రాజెక్ట్ బనకచర్లపై అభ్యంతరం చెబుతూ కేంద్ర జల్‌శక్తి మంత్రి





సీఆర్ పాటిల్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి, గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డుకు ఘాటైన లేఖ రాయాలని అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రాజెక్టును తెలంగాణ ఎందుకు అభ్యంతరం చెబుతోంది... అనే వివరాలు తెలియజేస్తూ లేఖలు రాయాలని స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రమైనా, ఏ నదిపైనైనా ప్రాజెక్టు చేపడితే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ సహా పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలని ఏపీ పునర్విభజన చట్టం స్పష్టం చేస్తోందని అంటోంది తెలంగాణ. ఇదే విషయాన్ని లేఖలో రాయాలని నిర్ణయించారు. బుధవారం నీటి పారుదల శాఖపై సమీక్ష నిర్వహించిన రేవంత్ రెడ్డి బనకచర్లపై అభ్యంతరం తెలియజేస్తూ లేఖ రాయాలని అధికారులు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా నీటిపారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. కృష్ణా నదీ జలాల విషయంలో కూడా రాజీ పడే ప్రసక్తి వద్దని సూచించారు. ట్రైబ్యునల్స్‌లో గట్టి వాదనలు వినిపించాలని స్పష్టంచేశారు. ఐఎస్ఆర్‌డబ్ల్యూడీఏ-1956 సెక్షన్ 3 ప్రకారం జలాలు కేటాయించేలా వాదించాలన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల ముప్పు అంశంపై కూడా హైదరాబాద్ ఐఐటీతో చేయిస్తున్న స్టడీ విలైనంత త్వరగా పూర్తి చేయాలని రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణలో మిగిలిన పెండింగ్ ప్రాజెక్టులు, వాటి అనుమతుల విషయంలో పక్రియను వేగవంతం చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## పట్టపగలే దోపిడీ దొంగల హల్‌చల్

- ఎటిఎం వాహనంపై దాడి.. కాల్పులు
- ఒకరి మృతి.. మరో ఇద్దరికి గాయాలు

**బెంగళూరు, జనవరి 16 వెలుతురు:**

కర్ణాటక రాష్ట్రంలో పట్టపగలే దారి దోపిడీ దొంగలు రెచ్చిపోయారు. ఏటీఎం డబ్బులు పెట్టేందుకు వచ్చిన వాహనంపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒకరు మరణించగా.. ఇద్దరు బ్యాంకు సిబ్బందికి గాయాలయ్యాయి. ఈ ఘటన బీదర్‌లో చోటు చేసుకుంది. ఏటీఎంకు డబ్బులు తరలిస్తున్న



వాహనంపై దోపిడీ దొంగలు దాడి చేశారు. బైక్‌పై వచ్చిన దుండగులు ఒక్కసారిగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఓ సెక్యూరిటీ గార్డు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మరో ఇద్దరు బ్యాంకు సిబ్బందికి గాయాలైనట్లు తెలిసింది. దాడి అనంతరం డబ్బు పెట్టెలతో దుండగులు అక్కడి నుంచి ఉడాయించారు. అందులో సుమారు రూ.93 లక్షల నగదు ఉన్నట్లు సమాచారం. మరోవైపు దాడి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిని అక్కడికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. గాయపడిన సిబ్బందిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దొంగల కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.

## మాజీ మంత్రి జ్యోతిప్రియాకు బెయిల్ మంజూరు

**కోల్‌కతా,జనవరి 16 వెలుతురు:**

పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి జ్యోతిప్రియా మాలిక్‌కు కోల్‌కతాలో మనీల్యాండరింగ్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ప్రజా పంపిణీ స్కీమ్‌లో జరిగిన స్కామ్‌లో 14 నెలలుగా మాలిక్ జైలుశిక్ష అనుభవించారు. 50 లక్షల వ్యక్తిగత పూచీకత్తు, ఇద్దరు 25వేల బాండ్‌పై సాక్షి సంతకాలు చేసిన తర్వాత బెయిల్ మంజూరీ చేశారు. 2023 అక్టోబర్ 27వ తేదీన మాలిక్‌ను ఈడీ అరెస్టు చేసింది. రేషన్ షాపులకు పంపిన ఆహారధాన్యాలను.. అక్రమమార్గంలో దారి మళ్లించి, వాటిని మార్కెట్‌లో అమ్ముకున్నట్లు మాజీ మంత్రి మాలిక్‌పై ఆరోపణలు ఉన్నాయి. 2023, డిసెంబర్ 12వ తేదీన మాలిక్‌పై ఛార్జిషీట్ దాఖలు చేశారు. విచారణకు



సహకరించాలని మాలిక్‌కు కోర్టు చెప్పింది. ప్రతి రోజు కోర్టుకు హాజరుకావాలని పేర్కొన్నది. మొబైల్ నెంబర్ ఇవ్వాలని, పాస్‌పోర్టును సరెండర్ చేయాలని ఆదేశించింది. సాక్ష్యులను ప్రభావితం చేయరాదు అని పీఎంఎల్ఏ కోర్టు హెచ్చరించింది. ఆహార, సరఫరాల శాఖకు 2011 నుంచి 2021 మధ్య మాలిక్ మంత్రిగా చేశారు.

## సంక్రాంతి పండుగ వేడుకలు జరుపుకున్న కార్పొరేటర్ రోజా దేవి రంగారావు...



**కూకట్ పల్లి జనవరి 16 వెలుతురు:**
సంక్రాంతి పండుగ సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు తన స్వగృహములో పాలు పొంగించి సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## అల్లూరి సీతారామరాజు విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కృష్ణారావు...



**కూకట్ పల్లి జనవరి 16 వెలుతురు:**
మకర సంక్రాంతి వేడుకలను పురస్కరించుకుని పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు మండలం మైప గ్రామంలో స్థానిక క్షత్రియ సంఘం ప్రతినిధులతో కలిసి కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్వర్గీయ అల్లూరి సీతారామ రాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లికి చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రి అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ దొడ్ల...



**కూకట్ పల్లి జనవరి 16 వెలుతురు:**
విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై అమ్మవారిని ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, నాగేష్, మనోళ్ళ విఠల్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాగు లో చికెన్, మటన్ వ్యర్థాలు.

- చికెన్ వ్యర్థాలతో నీరు కలుషితం మరియు మురికి వాసన.
- అంతప్ప గూడ, సంకేపల్లి గ్రామ పరిధిలో ఘటన.

**శంకర్ పల్లి వెలుతురు జనవరి 16**
శంకర్పల్లి మండలం సంకేపల్లి, అంతప్ప గూడ మధ్యలో గల వాగులో చికెన్ మరియు మటన్ వ్యర్థాలతో నీటిని కలుషితం చేస్తున్నారు. అంతప్ప గూడా చౌరస్తా లో ఉన్న చికెన్ షాప్ మరియు మటన్ షాప్ లలో మిగిలిన వ్యర్థాలను షాప్ యజమానులు వాగులో పారవేస్తున్నారు. వ్యర్థాలను నీటిలో వేయడం వల్ల నీరు కుళ్ళిపోయి దుర్గంధం వెదజల్లుతుంది దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుకుంటున్నారు.



# అన్ని వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

**కూకట్ పల్లి జనవరి 16 వెలుతురు:**
కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా దేవాలయాల అభివృద్ధి చేపడుతున్నామని టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. కూకట్ పల్లి గ్రామంలోని శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవస్థానం నూతన ఆలయ కమిటీ పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారానికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం ముఖ్య అతిధులుగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కుల, మతాలకు రాజకీయాలకు అతీతంగా ఆలయాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. రాన్నున్న రోజుల్లో కూకట్ పల్లి నియోజకవర్గంలో అన్ని కమిటీలో పూర్తి స్థాయిలో నియామకాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సాదు ప్రతాపరెడ్డి, బ్లాక్



అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భక్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ డివిజన్ లో పర్యటించిన జోనల్ కమిషనర్



**వెలుతురు, హయత్ నగర్, జనవరి 16:**
హయత్ నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం నాడు జోనల్ కమిషనర్ హేమంతా కేశవ్ పాటిల్ తో కలిసి హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి లు పర్యటించారు,ఈ సందర్భంగా వారు హయత్ నగర్ డివిజన్ లోని ఆంధ్రకేసరి నగర్ పైన ఉన్న వనస్థలిపురం, బిఎన్ రెడ్డి డివిజన్ నుండి వచ్చే వరద నీటి కాలువ ఆంధ్రకేసరి నగర్ లో నిలిచిపోవడం పరిసరాల్లో ఉన్న శారదా నగర్, మోహిని ఎంక్లవ్ మరియు ఇతర పరిసర కాలనీలు ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వరద నిట్టితో మునిగిపోవడం జరుగుతుందని జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చిన కార్పొరేటర్ నవ జీవన్ రెడ్డి, అలాగే ఆంధ్రకేసరి నగర్ నుండి నర్సింహా రావు నగర్ వరకు వరద నిట్టి కాలువ నిర్మాణం చేపట్టాలని గతంలో కార్పొరేటర్ విజ్ఞప్తి చేయడంతో స్పందించిన జోనల్ కమిషనర్ గురువారం ఇక్కడి ప్రాంతాల్లో అధికారులతో కలిసి పర్యటించారు, డివిజన్ పరిధిలోని ముంపు ప్రాంతాలకు సంబంధించిన సమస్యలను నవ జీవన్ రెడ్డి వివరం గా జోనల్ కమిషనర్ కు వివరించారు ,అదేవిధంగా హయత్ నగర్ ఇంజాపూర్ రోడ్ జస్వాల్ ఫర్నిచర్ వద్ద నుండి మునుగనూర్ కల్వర్టు వరకు మరో వరద నీటి కాలువ నిర్మాణం చేపట్టాలని వర్షాకాలంలో ఇక్కడ ఉన్నటువంటి P& T కాలనీ, గజ్జి పూలయ్య కాలనీ మరియు పరిసర కాలనీలు వర్షాకాలంలో వరద నీటితో మునిగిపోవడం జరుగుతుందని కార్పొరేటర్ కమీషనర్ కు ఈ సందర్భంగా వివరించడం జరిగింది, సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ పటిష్టమైన ప్రణాళికతో వరద నీటి కాలువల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని జోనల్ కమిషనర్ కేశవ్ పాటిల్ తెలిపారు,ఈ పరిశీలనలో వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్ట రాజశేఖర్ రెడ్డి,డిసి యాదయ్య ,డీఈ దామోదర్,ఈ ఈ ఆశలత ,ఏఈ హేము ,వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్ ,బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ ,డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను , మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శవంతమైన అభివృద్ధే లక్ష్యంగా పనిచేద్దాం



శంకర్ పల్లి వెలుతురు జనవరి 16 శంకర్ పల్లి పట్టణ కేంద్రంలోని బీడీఎల్ చౌరస్తా దగ్గర 32 కోట్ల నిధుల తో నీటి సరఫరా అభివృద్ధి పథకం పనులకు శంకుస్థాపనలి చేసిన చేవెళ్ల ఎంపీ కొండావిశ్వేశ్వర్ రెడ్డి మరియు చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి , ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులు వెరిఫికేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు జనవరి 16:**
గురువారం రోజున హిమాయత్ నగర్ డివిజన్లోని కింగ్ కోటి మైదాన్ గల్లీలో కొత్త రేషన్ కార్డులు వెరిఫికేషన్ కార్యక్రమాన్ని హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ ఇతర అధికారులు మరియు కాంగ్రెస్ నాయకులు మహేష్, శేఖర్, జగదీష్, మన్సూర్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు



## భారత మాజీ సైనికులకు సామాజిక సమరసత వేదిక ద్వారా సన్మానం

**శంకర్ పల్లి వెలుతురు జనవరి16**
భారతసైనికుల దినోత్సవం సందర్భంగా శ్రీ సరస్వతీ శిశు మందిర్ శంకర్పల్లి పాఠశాలలో మాజీ సైనికులకు, వారి సేవను గుర్తిస్తూ సామాజిక సమరసత వేదిక శంకర్పల్లి కార్యవర్గ సభ్యుల తరపున సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి. గాయత్రి మాట్లాడుతూ భారతదేశానికి జవాన్లు మరియు రైతులు రెండు కళ్ళ లాంటి వారు అని అన్నారు. దేశాన్ని కాపాడే జవాన్లు మరియు పంట పండించే రైతులు దేశానికి ఎంతో ముఖ్యమని తెలియజేశారు. జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో ఈ కార్యక్రమం ఎంతో బాగా జరిగింది. దేశ రక్షణకు దేశ పోషణకు ఈ జవాన్ ఈ కిసానే ప్రముఖ పాత్ర వహిస్తారు , ప్రతి భారత పౌరుడు జవాన్ కి కిసాన్ కి రుణపడి ఉండాలి ప్రతి ఒక్కరు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు శ్రీ ప్రభాకర్ రెడ్డి, శ్రీ రవీందర్ రెడ్డి, శ్రీ రఘుపతి రెడ్డి, శ్రీ ఆనందం శేఖర్ రెడ్డి, శ్రీ రమేష్, మరియు సామాజిక సమరత సహవిభాగ్ కన్వీనర్ శ్రీ దామోదర్ రెడ్డి, సంపత్ కుమార్ మరియు ఉపాధ్యాయులు శ్రీనివాస్ చారి, శ్రీ బాలాజీ, హరి శంకర్, జంగయ్య, లక్ష్మారెడ్డి, శ్రీను మరియు ఆకాష్, నితిన్, వికాస్, వైభవ్, శిరీష, నికిత, మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఈనెల 20వ తారీఖున కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు గీత కార్మికుల ధర్నాను జయప్రదం చేయండి

## రాగిరి కృష్ణయ్య తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 16**

యాదాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఈనెల 20వ తారీకు సోమవారం రోజు ఉదయం పదిన్నర గంటలకు జిల్లాలో పెండింగులో ఉన్న కల్లుగీత కార్మికుల ఎక్స్ గ్రేషియాలకు నిధులు విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందజేయాలని. జిల్లాలో వృత్తి చేస్తున్న కల్లుగీత కార్మికులందరికీ సేఫ్టీ మోకులు వెంటనే ఇవ్వాలని కోరుతూ జరుగు ధర్నాలో కల్లుగీత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర రాష్ట్ర కమిటీ సభ్యులు రాగిరి కృష్ణయ్య జిల్లా ఉపాధ్యక్షులు బావుండ్ల పెల్లి బాలరాజు గీత కార్మికులను కోరారు.తేదీ 16.01. 2025 రోజున రామన్నపేట మండల కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశం జిల్లా జిల్లా నాయకులు పులి బిక్షం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొని రాగిరి కృష్ణయ్య, బావుండ్ల పెల్లి బాలరాజు లు మాట్లాడుతూ చేతివృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని అట్టి వృత్తిని కల్లుగీత కార్మికులు గత్యంతరం లేని పరిస్థితులలో తమ జీవన ఉపాధి కోసం చేస్తున్నారని, చేస్తున్న క్రమంలో జిల్లాలో అనేక ప్రమాదాలు జరిగి చాలా మంది గీత కార్మికులు మృతి చెందడం జరిగింది . మరి కొద్ది మంది గీత కార్మికులకు తీవ్ర గాయాల పాలవడంతో వారి కుటుంబాలు దీనవస్థలో ఉన్నాయని ప్రభుత్వము కల్లుగీత కార్మికుల సంక్షేమానికి పనిచేస్తున్నామని చెప్పడం వరకే పరిమితం అవుతున్నారని గీత కార్మికుల ఓట్లను కొల్లగొడుతూ వారి సంక్షేమానికి కనీసం బాధ్యత తీసుకోవడం లేదని, ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కల్లు గీత వృత్తి చేస్తూ ప్రమాదానికి గురైన మృతి చెందిన కుటుంబాలకు రావలసిన ఏడు కోట్ల రూపాయల బకాయిలను మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఐదు నెలల క్రితము కాటమయ్య రక్షణ కవచం కిట్టులను పంపిణీ చేస్తున్న సందర్భంగా లస్కర్ గూడా లో వెంటనే విడుదల చేస్తున్నామని తెలిపారని, కానీ ఇప్పటివరకు నిధులు విడుదల చేయకపోవడంతో, ఎక్స్గ్రేషియా మంజూరైన కుటుంబాలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి గీత కార్మిక కుటుంబాలకు ఊరట కల్పించాలని అదేవిధంగా జిల్లాలో కల్లుగీత వృత్తి చేస్తున్న 17వేల మంది గీత కార్మికులకు వెంటనే సేఫ్టీ మోకులను పంపిణీ చేయాలని కోరారు.అందుకోసం ఈనెల 20వ తారీఖున కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ కి మెమోరాండం ఇవ్వడం ద్వారా, ప్రభుత్వానికి కల్లుగీత కార్మికుల ఆవేదన తెలియజేయాలని ఉద్దేశంతో జరుగు కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా సంఘం నాయకులు కార్మిక సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి ఎర్ర రవీందర్ జిల్లా నాయకులు కునూరు మల్లేశం. మండల నాయకులు జితేందర్ మునుకుంట్ల లెనిన్, అంతటి సత్తయ్య, ఎర్ర కాటమయ్య గుణగంటి మల్లేశం, పల్లె సత్యం, ఆకిటి శ్రీను, కునూరు మల్లేశం పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్న జ్యోతి భీమ్ భరత్

- చేవెళ్ళ నియోజకవర్గ అధ్యక్షురాలిగా రమ్యశ్రీ ఎన్నిక



**శంకర్ పల్లి వెలుతురు జనవరి 16**

తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈరోజు గాంధీభవన్ లో నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుల కమిటీ సమావేశంలో పాల్గొని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ లు గా పలువురిని ఎన్నుకున్న రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి జ్యోతి భీమ్ భరత్ ముత్యాల పుష్పమ్మ జిల్లా సెక్రెటరీగా, మాడి రమ్యశ్రీ చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షులుగా, ఎర్రవాపు సమత మహేశ్వరం నియోజకవర్గ%శీ% అధ్యక్షులుగా, చంద్రిక ప్రసాద్ గౌడ్ శేర్లింగంపల్లి నియోజకవర్గం అధ్యక్షులుగా, కడమంచి పుష్పమ్మ శంకర్ పల్లి మున్సిపల్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. వీరందరిని జ్యోతి భూమి భరత్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. చేవెళ్ళ నియోజకవర్గం అధ్యక్షులుగా ఎన్నకొన్న రమ్యశ్రీ మాట్లాడుతు నాపై నమ్మకముంచి చేవెళ్ళ నియోజకవర్గం అధ్యక్షులుగా ఎన్నకున్నందుకు పార్టీ పటిష్ఠతకు ఎల్లప్పుడూ ముందుంటానని రాబోయే సంస్థాగత ఎన్నికలలో పార్టీ గెలుపుకై క్రుషి చేస్తానని అన్నారు.

# ఎమ్మార్వో, ఎస్సై సంస్థాన్ నారాయణపురం వృద్ధుల సంఘం డైరీని అందజేశారు



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు జనవరి 16:**

సంస్థాన్ నారాయణపురం మండల వృద్ధుల సంఘం అధ్యక్షుడు ముత్యాల చంద్రయ్య ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై జగన్ , తహసిల్దార్ కృష్ణ లకు గురువారం శాలువలో ఘన సన్మానం చేసి అనంతరం నూతన సంవత్సరం డైరీ ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధుల సంఘం కన్వీనర్ బద్దుల సోమయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు గౌసోద్దీన్ ఖురేషి, జనరల్ సెక్రెటరీ సర్వేల్ యాకూబ్ అలీ, కోశాధికారి ఏపూరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ ఆలయ మండప నిర్మాణానికి భూమి పూజ



**వెలుతురు, చారకొండ 16,జనవరి :**

మండలంలోని జేప ల్లి గ్రామంలో శ్రీరేణుక ఎల్లమ్మ దేవా లయ మండప నిర్మాణానికి గురు వారం గ్రామ పెద్దలు భూమి పూజ చేశారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీరేణుక ఎల్లమ్మతల్లి ఆలయంలో పూజలు నిర్వహించి, ప్రారంభించా రు. గ్రామస్తులు, ఇతర దాతల సహ కారంతో దేవాలయ మండప నిర్మా ణ పనులు కొనసాగిస్తామని గ్రామ పెద్దలు పోలీస్ వెంకటయ్య, లైన్ మెన్ శ్రీనివాసులు, గ్రామస్తులు తెలి పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు శేఖర్, తిరుపత య్య, అశోక్, వెంకటేష్, వెంకటయ్య, సీతా రాములు, రఘు నం దన్, భిక్షపతి, లక్మయ్య, రాజయ్య, యాదగిరి, శేఖర్, రమేష్, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి ఎక్సైజ్ పరిధిలో దొరికిన మత్తు పదార్థాలను డిస్పోజల్ చేయండి

## - దశరథ్



**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, జనవరి 16:**

రంగారెడ్డి జిల్లా డివిజన్ ఎక్సైజ్ పరిధిలోని 20 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో వివిధ కేసుల కింద నమోదైన వాటి లో దొరికిన గంజాయి, మద్యం, డ్రగ్స్ ను డిస్పోజల్ చేయాలని రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ దశరథ్ తెలిపారు, గురువారం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ప్రధాన కార్యాలయంలో జరిగిన రంగారెడ్డి ఎక్సైజ్ డివిజన్ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు, రంగారెడ్డి ఎక్సైజ్ డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో వివిధ కేసుల్లో పట్టుబడిన మద్యం, గంజాయి మరియు డ్రగ్స్ లను డిస్పోజల్ చేయడం త్వరగా పూర్తి చేయాలని అధికారులకు దశరథ్ సూచించారు, అలాగే వివిధ రకాల కేసుల్లో దొరికిన వాహనాలను కూడా వేలం వేయడానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు, అలాగే ఎక్సైజ్ అధికారులు అక్రమంగా అమ్మే వారిపై కఠిన చర్యలకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు,ం

# శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం ను కలసిన జన సమితి కార్యవర్గం

## జిల్లా సమస్యలపై వినతి పత్రం అందజేసిన యాదాద్రి జిల్లా తెలంగాణ జన సమితి

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 16**

ప్రొఫెసర్ కోదండరాం కు జిల్లా సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. హైదరాబాద్ రాజధానికి దగ్గరగా ఉండి అభివృద్ధికి నోచుకోలేని జిల్లాగా ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని ముఖ్యంగా చౌటుప్పల మండలం కాలుష్యంతో కనుమరుగయ్య పరిస్థితి ఏర్పడిందని అదేవిధంగా రామన్నపేట మండలం అంబుజా ఫ్యాక్టరీతో ప్రజలతో చెలగాడుతున్న ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని ఫ్యాక్టరీని రద్దు చేయాలని అదే విధంగా జిల్లాలో చేనేత రైతుల కార్మిక కర్షకుల సమస్యలపై యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దేశపాక శ్రీనివాస్ నేతృత్వంలో జిల్లా కమిటీ ప్రొఫెసర్ కోదండరామ్ కు అనేక విషయాలపై కులం కుశంగా చర్చించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని పార్టీ ప్రజల కోసం ఎల్లవేళలా కృషి చేయాలని దేశపాక శ్రీనివాస్ కు కోదండరాం సార్ సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ నకరకంటి అశోక్. జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని శ్రీనివాస్ రెడ్డి, సహాయ కార్యదర్శి మందాల బాలకృష్ణ రెడ్డి, భూదాన్ పోచంపల్లి మండల అధ్యక్షులు జమ్మి గిరిబాబు. చౌటుప్పల్ మండలం నాయకులు సంగిశెట్టి జనార్ధన్ రామన్నపేట మండలం అధ్యక్షుడు గడ్డం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




# సామాజిక ఆరోగ్య కేంద్రం (CHC) మెడ్చల్ నందు ప్రభుత్వ డయాలిసిస్ సెంటర్‌ను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే



**మెడ్చల్ వెలుతురు జనవరి 16:**

మల్కాజ్గిరి లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన గౌరవనీయ పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ గారు మరియు మెడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి గురువారం రోజున సామాజిక ఆరోగ్య కేంద్రం (CHC) మెడ్చల్ నందు ప్రభుత్వ డయాలిసిస్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. టి. రఘునాథ్ స్వామి, డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. శోభ రాణి, హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా. గురు భార్గవ్ స్థానిక ప్రజాప్రతినిధులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ డయాలిసిస్ సెంటర్ ప్రారంభంతో మెడ్చల్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి అని తెలిపారు ముఖ్యఅతిథిలు తదితరులు పాల్గొన్నారు

# మండల ప్రత్యేక అధికారినిగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.జయశ్రీ

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు జనవరి 16:**

సంస్థాన్ నారాయణపురం మండలానికి ప్రత్యేక అధికారిగా యాదాద్రి భువనగిరి జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.జయశ్రీ నారాయణపురం మండలం నకు అపాయింట్ చేశారు.ఈ సందర్భంగా గురువారం రోజు మండల పరిషత్ కార్యాలయమునకు విచ్చేయడం జరిగింది. నారాయణపురం మండల ప్రత్యేక అధికారి బాధ్యతలు తీసుకోవడం జరిగింది.ఎంపిడిఓ,కార్యాలయం సిబ్బంది స్వాగతం పలికారు.



# మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు గారిని కలిసిన గజ్వేల్ నియోజకవర్గ పట్టణ, మండలాల అధ్యక్షులు..

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేసిన ఎంపీ రఘునందన్ రావు



**మనోహరాబాద్ వెలుతురు జనవరి 16:**
సిద్దిపేట జిల్లా, గజ్వేల్ నియోజకవర్గ పట్టణ, మండలాల బిజెపి నూతన అధ్యక్షులను ఇటీవలే రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ప్రకటించడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి నూతన అధ్యక్షులు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం నూతన అధ్యక్షులను శాలువాతో సత్కరించిన మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ముందుకు సాగాలని నూతన అధ్యక్షులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, మనోహరాబాద్ మండల బిజెపి అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్, గజ్వేల్ మండల బిజెపి అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్, కూకునూర్ పల్లి మండల బిజెపి అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి, కోండపాక మండల బిజెపి అధ్యక్షులు నీల సత్యం ముదిరాజ్, తూప్రాన్ పట్టణ బిజెపి అధ్యక్షులు జానకిరామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కోహీర్ గ్రామాన్ని సందర్శించిన్న జిల్లా అడిషనల్ కలెక్టర్ చెంద్రశేఖర్



**జహీరాబాద్ వెలుతురు జనవరి 16:**
సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం కేంద్రాని సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చెంద్రశేఖర్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. జరుగుతున్న రేషన్ కార్డు, రైతు భరోసా సర్వే ను ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ కోహీర్ గ్రామాన్ని సందర్శించిన సందర్భంగా గ్రామ ప్రజలు కోహీర్ మున్సిపాలిటీ గా జరిగితే రాబోయే కష్టాల గురించి 900 ఉపాధి హామీ కూలీల గురించి 90% BPL కార్డు హెూల్డర్స్ గురించి, కట్టబోయే జి ఎస్ టీ టాక్సస్ విషయం, పెరిగే ఇంటి టాక్సస్ గురించి, కోహీర్ ప్రజల ఉపాధి గురించి విద్య, వైద్యం అభివృద్ధి విషయంలో కలెక్టర్ కు తెలపడంతో కలెక్టర్ సానుకూలంగా స్పందించి పై అధికారులతో చర్చలు జరిపి తెలుపుతామన్నారు.

# డెక్కన్ టోల్ ప్లాజా ఆధ్వర్యంలో ఘనంగా 36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం

- వాహనదారులు రోడ్డు నియమాలను పాటించాలి
- M&M సిబ్బందికి రోడ్డు భద్రతపై అవగాహనా..




**జహీరాబాద్ వెలుతురు జనవరి 16:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం 65వ నెంబర్ జాతీయ రహదారి పక్కన మహీంద్రా అండ్ మహీంద్రా కర్మాగారం వద్ద గురువారం సాయంత్రం 36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో బాగంగా డెక్కన్ టోల్ ప్లాజా సిబ్బంది ఆధ్వర్యంలో మహీంద్రా అండ్ మహీంద్రా కర్మాగారం సిబ్బందికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహన దారులకు కరపత్రాలు పంచుతూ ప్రతిఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని సూచించారు. జాతీయ రహదారిపై ఎలాంటి ప్రమాదలు జరిగిన, వాహనాల మరమ్మతులు ఉన్న ఎన్ఏహెచ్ఏఐ హెల్ప్ లైన్ నెంబర్ 1033 కాల్ చేసి వారి సహాయం పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డెక్కన్ టోల్ ప్లాజా సిబ్బంది, మహీంద్రా అండ్ మహీంద్రా కర్మాగారం సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రహ్మానందం కలిసిన లీఫ్ ఆర్టిస్ట్

- బ్రహ్మానందం కు మెమెంటో అందజేస్తున్న లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్

**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 16 :**



ప్రముఖ హాస్యనటుడు పద్మశ్రీ డాక్టర్ బ్రహ్మానందంను నారాయణఖేడ్ లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్ పలువురు యువకులతో గురువారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రావి ఆకుపై తను దించిన బ్రహ్మానందం ఫోటో మెమొంటో అందజేశారు. రావి ఆకుపై తన ఫోటోను గీసి బహుకరించినందుకు బ్రహ్మానందం శివకుమార్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వడ్ల పవన్, నవీన్, బాలు,దుర్గ ప్రసాద్ పాల్గొన్నారు.

# ఆదర్శ రాజకీయాలకు ప్రతిరూపం పుచ్చలపల్లి సుందరయ్య

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- శోభనాద్రి పురం గ్రామంలో సుందరయ్య విగ్రహావిష్కరణ



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 16**
ఆదర్శ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి రాజకీయాలకు చుక్కాని లాంటిదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. శోభనాద్రిపురం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సుందరయ్య విగ్రహావిష్కరణ కామ్రేడ్ కొండ కింది శ్రీనివాస్ రెడ్డి స్మారక భవనం ప్రారంభోత్సవం సందర్భంగా, ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శోభనాద్రిపురం గ్రామంలో సిపిఎం కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి తమ్మినేని వీరభద్రం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు జిల్లా నాయకత్వానికి స్వాగతం పలకడం జరిగింది. కళాకారుల ఆటపాటలతో



ఉత్సాహ పూరితంగా ప్రారంభమైన బహిరంగ సభలో తమ్మినేని మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి యువతకు ఆదర్శం స్వచ్ఛమైన కమ్యూనిస్టు విలువలను ఆచరించి భవిష్యత్ తరాలకు అందించిన వాడు ఉత్తమ పార్లమెంటేరియన్ గా, తెలంగాణ సాయుధ సాయుధ పోరాటానికి సారధిగా, చిన్నతనంలో దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసి తన జీవితాన్నే పేదలకు అంకితం చేశాడు . సుందరయ్య అలాంటి నాయకుడి విగ్రహాన్ని గ్రామంలో నెలకొల్పి భవిష్యత్ తరాలకు వారి స్ఫూర్తిని కొనసాగించడం అభినందనీయమన్నారు. కమ్యూనిస్టు పోరాటాల కేంద్రం శోభనాద్రిపురం సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు గత కాలం నుండి కమ్యూనిస్టు ఉద్యమాలకు పోరాట కేంద్రంగా శోభనాద్రిపురం ఉన్నదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. స్వాతంత్ర సమరయోధులు కొండకింది శ్రీనివాసరెడ్డి స్మారక కార్యాలయాన్ని ప్రారంభించి అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ సుందరయ్య గతంలో గ్రామంలో ఉమ్మడి రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారని నాటి నుండి నేటి వరకు పెత్తందారుల అధిపత్యాన్ని సహించకుండా అనేక కూలి,రైతు పోరాటాలు చేస్తూ ముందుకు పోతున్నారని వారి పోరాట స్ఫూర్తిని కొనసాగించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడుమేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మాటూరు బాలరాజు కల్లూరి మల్లేశం,బూరుగు కృష్ణారెడ్డి,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మాజీ వైస్ ఎంపీపీ పబ్బతి లింగయ్య, జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బొడిగె బసవ పున్నయ్య,జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్,బల్గురి అంజయ్య,మాజీ ఉప సర్పంచ్ ఎండి రషీద్,నాయకులు జంపాల అందాలు,బొడిగే రజిత, కొమ్ము అంజమ్మ, సంగి లింగ స్వామి, కొమ్ము అంజయ్య,ఎర్ర సాయిలు, పాలకూరి నరసింహ,లతీఫ్ బొడిగె సుదర్శన్,జంగిలి కుమార్, ముక్కామల మల్లేశం, ఇర్వి రవి, బీమ్వాక ప్రశాంత్, వడ్లకొండ రమేష్,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆదానీ సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేస్తే సిపిఎం రాష్ట్ర వ్యాప్త పోరాటం చేస్తుంది

- ప్రజలకు హాని కలిగించే సిమెంటు కాలుష్య పరిశ్రమను ఉపేక్షించేది లేదు
- రాష్ట్ర ముఖ్యమంత్రి సిమెంట్ రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- సీపీఎం ఆధ్వర్యంలో సిమెంట్ పరిశ్రమ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన తమ్మినేని



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 16**
ఆదాని అంబూజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేసి ప్రజల



ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదని ఆదాని యాజమాన్యం తట్టా, బుట్టా సదురుకొని వెళ్లాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో రామన్నపేటలో ఆదాని సంస్థ ఏర్పాటు చేయతలపెట్టే అంబూజా సిమెంట్ పరిశ్రమ ప్రతిపాదిత స్థలాన్ని స్థానిక మండల నాయకత్వంతో కలసి భారీ బైక్ ర్యాలీగా వెళ్లి పరిశీలన చేసి అనంతరం మీడియాతో మాట్లాడుతూ దేశాన్ని దోచుకు తింటున్న ఆదాని సంస్థ సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేస్తే పరిసర గ్రామాల ప్రజల జీవన వ్యవస్థ అస్థవ్యస్తంగా మారుతుందాన్నారు. ప్రజలంతా రాజకీయాలకు అతీతంగా ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని వ్యతిరేకించారు నాలుగు నెలలు గడిచినా ఇప్పటికీ రద్దు చేయడంలో ప్రభుత్వం ఎందుకు చోద్యం చేస్తుందో ప్రజల ముందు తెలపాలి. ప్రజా పాలనలో ప్రజల అభిప్రాయాలకు విలువ లేదా అని ప్రశ్నించారు. పరిశ్రమ ఏర్పాటు చేస్తే రైతులు, వృత్తిదారులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ప్రజలకు హాని చేసే పరిశ్రమ ఏర్పాటు చేస్తే సిపిఎం సహించదని. ఈ సమస్యపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించాలని రామన్నపేటను మరో లగచర్లగా మార్చొద్దని అన్నారు. అనంతరం సిపిఎం కార్యకర్తలతో కలసి పరిశ్రమను వ్యతిరేకిస్తూ బారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు,జిల్లా కార్యదర్శి ఎండీ. జహంగీర్,రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నర్సింహా,పైళ్ల ఆశయ్య, బట్టుపల్లి అనురాధ,రైతు సంఘం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి,జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, మాటూరి బాలరాజు, పర్యావరణ పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ జలల పెంటయ్య సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గురి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు బోయిని ఆనంద్,కల్లూరి నాగేష్, జంపాల అండాలు,మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి, బావండ్లపల్లి బాలరాజు,గాదె నరేందర్, నీల ఐలయ్య, పులి బిక్షం, ఆమనగంటి నాగేష్, తొలుపునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ మునిసిపాలిటీ పరిధిలో పెండింగ్ పనులను పూర్తి చేయాలి

- ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్

**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 16 :**
నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డులో సీసీ రోడ్ల నిర్మాణ పనులు,మురికి కాలువల, వీధి దీపాలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ మున్సిపల్ కమిషనర్ జె.జెగ్జీవన్ కు పెండింగులో ఉన్న పనులను పూర్తి చేయాలని గురువారం వినతిపత్రం అందజేశారు. ఆయా వార్డులలో పెండింగులో ఉన్న సీసీ రోడ్డు, మురికి కాలువల నిర్మాణ పనులు త్వరగా చేయాలని, ప్రతి వార్డులో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా మోహీద్ పటేల్ మాట్లాడుతూ, "నారాయణఖేడ్ మునిసిపాలిటీ పరిధిలోని వార్డులు, కాలనీలు, పారిశుద్ధ్య పనులు, సౌకర్యాలు కల్పించడం లో నారాయణఖేడ్ మునిసిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కొందరు వార్డు కౌన్సిలర్లు విఫలమయ్యారు,అని అన్నారు.



# కుంభమేళాలో శ్రీవారికి నిత్యపూజలు

- దశాశ్వమేధ ఘాట్ వద్ద తిరుమంజనం

**తిరుమల,జనవరి16( వెలుతురు):**

ప్రపంచంలోనే అతిపెద్ద ధార్మిక సమ్మేళనమైన మహా కుంభ మేళాలో ప్రయాగ్ రాజ్ లోని దశాశ్వమేధ ఘాట్ వద్ద గురువారం స్నపన తిరుమంజనం కార్యక్రమాన్ని తితిదే ఘనంగా నిర్వహించింది. తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు ఆధ్వర్యంలో అర్చకుల బృందం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ శ్రీనివాసస్వామివారికి స్నపన తిరుమంజన కార్యక్రమాన్ని పవిత్ర గంగా నది ఒడ్డున కన్నుల పండువగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనం వంటి సుగంధ ద్రవ్యాలతో నిర్వహించిన స్నపన తిరుమంజనం స్థానిక భక్తులను భక్తి పారవశ్యానికి లోను చేసింది. ఈ సందర్భంగా వేద పండితులు శ్రీ సూక్తం, భూసూక్తం, నీలా సూక్తం, పురుష సూక్తం, నారాయణ సూక్తం, మొదలైన పంచ సూక్తాలను అర్చకులు వల్లించారు. అభిషేకానంతరం తులసి మాలలతో ఉత్సవ మూర్తులను అలంకరించారు. సహస్రధారాపాత్రతో అభిషేక కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. తదనంతరం శ్రీ చక్రతాళ్వార్‌నుమంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్ఛారణల నడుమ గంగా నదిలోకి తీసుకువెళ్లారు. అక్కడ శ్రీ చక్రతాళ్వార్ కు ప్రత్యేక పూజలు, హారతులు సమర్పించి చక్రస్నాన మహోత్సవాన్ని నిర్వహించారు.

# భారత్‌లో భారీగా పెరిగిన ఇంటర్నెట్ వాడకం

- యూజర్ల సంఖ్య 90 కోట్లను దాటుతుందని అంచనా

**న్యూఢిల్లీ,జనవరి16( వెలుతురు):**

భారతదేశంలో రికార్డు స్థాయిలో ఇంటర్నెట్ యూజర్లు పెరుగుతున్నారు. 2025 నాటికి దేశంలో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 90 కోట్లను దాటుతుందని గురువారం ఒక నివేదిక వెల్లడించింది. డిజిటల్ కంటెంట్ కోసం దేశంలోని ప్రాంతీయ భాషల వినియోగం పెరుగుతుండటం ఇంటర్నెట్ యూజర్ల పెరుగుదలకు కారణంగా ఉందని చెప్పింది. ఇండియాలో 2024 నాటికి ఈ సంఖ్య 88.6 కోట్లకు చేరుకుంది. గత ఏడాదితో పోలిస్తే 8 శాతం బలమైన వృద్ధిని సూచిస్తుంది. ఇంటర్నెట్ అండ్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ,మరియు కాంటార్ నివేదిక ప్రకారం, 488 మిలియన్ల వినియోగదారులతో గ్రామీణ భారతదేశం ఈ వృద్ధికి నాయకత్వం వహిస్తుంది. మొత్తం ఇంటర్నెట్ యూజర్లలో గ్రామీణ వినియోగదారులు 55 శాతం వాటాని కలిగి ఉన్నారు. దాదాపుగా అందరు యూజర్లు, అంటే 98 శాతం మంది భారతీయ భాషల్లో కంటెంట్‌ని యాక్సెస్ చేశారు. తమిళం, తెలుగు, మలయాళం వంటి భాషల్లో విస్తృతమైన కంటెంట్ ఉండటం కారణంగా అత్యంత ప్రజాదరణ లభిస్తోంది.పట్టణ ఇంటర్నెట్ యూజర్లలో సగానికి పైగా అంటే, 57 శాతం మంది ప్రాంతీయ భాషల్లో కంటెంట్‌ని ఇష్టపడుతున్నారు. ఇది అన్ని ప్లాట్‌ఫారమ్స్‌లో స్థానిక భాష కంటెంట్‌కి పెరుగుతున్న డిమాండ్‌ని చూపిస్తోందని నివేదిక పేర్కొంది. గతేడాది నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గేమ్ ఛేంజర్‌గా మారింది. ప్రతీ 10 మంది ఇంటర్నెట్ యూజర్లలో 9 మంది ఏఐ ఎంబెడెడ్ కలిగిన యాప్స్‌ని వాడుతున్నారు. భారతదేశంలో జెండర్ గ్యాప్ కూడా తగ్గుతోందని, మొత్తం ఇంటర్నెట్ యూజర్లలో 47 శాతం మంది మహిళలు ఉన్నారు. ఓటీటీ వీడియో, మ్యూజిక్ స్ట్రీమింగ్, ఆన్‌లైన్ కమ్యూనికేషన్, సోషల్ మీడియా వినియోగం వంటి కార్యకలాపాలతో గ్రామీణ భారతం ఆధిపత్యం చెలాయిస్తోంది. ఈ వర్గాలు పట్టణ వినియోగదారుల్ని మించిపోయారు. 2023 మరియు 2024 మధ్య 54 శాతం పెరిగిన స్మార్ట్ టీవీలు మరియు స్మార్ట్ స్పీకర్లు వంటి సాంప్రదాయేతర పరికరాల స్వీకరణలో అర్బన్ ఇండియా ముందుంది. ఇదే సమయంలో పట్టణ, గ్రామీణ జనాభాలో ఇంటర్నెట్ యాక్సెస్ చేయడానికి మొబైల్ ఫోన్స్ అనేవి ప్రాథమిక మార్గంగా ఉన్నాయని నివేదిక పేర్కొంది.

# ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్

- సుప్రీంను ఆశ్రయించిన బిఆర్ఎస్



**న్యూఢిల్లీ,జనవరి16( వెలుతురు):**

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత విషయంలో సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ పార్టీ రెండు పిటిషన్లు దాఖలు చేసింది. 10 మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసిన 9 నెలలు అవుతున్నా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలే యాదయ్య, డాక్టర్ సంజయ్, అరికెపూడి గాంధీ, ప్రకాశ్ గౌడ్, మహిపాల్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిపై రిట్ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తీర్పు ఇచ్చి 6 నెలలైనా ఇప్పటికీ స్పీకర్ చర్యలకు ఉపక్రమించలేదని కోర్టుకు బీఆర్ఎస్ తెలిపింది. కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని పిటిషన్‌లో బీఆర్ఎస్ పేర్కొంది. గతంలో కేశం మేఘా చంద్ర కేసులో ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోర్టును బీఆర్ఎస్ కోరింది. పార్టీల ఫిర్యాదులపై స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం చెప్పాలని కేశం మేఘా చంద్ర కేసులో తీర్పు వచ్చిందని గుర్తు చేసింది. మేఘా చంద్ర కేసు తీర్పుకు అనుగుణంగా స్పీకర్ నిర్ణయం తీసుకోవట్లేదని బీఆర్ఎస్ తెలిపింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలివ్వాలని బీఆర్ఎస్ విజ్ఞప్తి చేసింది.కారు గుర్తుపై గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ భారాస సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పది మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసి 9 నెలలవుతున్నా స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా రిట్ పిటిషన్ దాఖలు చేసింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసింది. ఇదిలావుంటే బిఆర్ఎస్ నేత హరీష్ రావు హుటాహుటిన ఢిల్లీకి వెళ్లారు. ఈ పిటిషన్ దాఖలు చేయడమే గాకుండా కెటిఆర్ విసయంలో లీగల్‌గా చర్చించేందుకే అని తెలుస్తోంది.

# నటుడి సైఫ్ అలీ ఖాన్‌పై దాడి

- కత్తితో పొడిచిన దుండగుడు
- అనుమానాస్పద వ్యక్తి తచ్చాడుతుండగా అడ్డుకున్న సైఫ్
- తప్పించుకునే ప్రయత్నంలో కత్తితో దాడి
- హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు
- ప్రాణాపాయం లేదని ప్రకటించిన వైద్యులు

**ముంబై,జనవరి16( వెలుతురు ):**



బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై జరిగిన దాడి సంచలనంగా మారింది. గురువారం తెల్లవారుజామున ముంబైలోని తన ఇంటి వద్ద ఓ ఆగంతకుడు కత్తితో దాడి చేయడంతో అతడు తీవ్రంగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. సైఫ్ అలీఖాన్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నారు. సైఫ్ అలీ ఖాన్ ముంబైలోని తన ఇంట్లో 11వ అంతస్తులో నిద్రిస్తుండగా అనుమానాస్పద శబ్దాలు రావడంతో అతనికి మేలుకువ వచ్చింది. ఓ వ్యక్తి ఇంట్లో దొంగతనానికి యత్నించగా సైఫ్ అతడిని పట్టుకోబోయాడు.. అయితే, ఆ దుండగుడు సైఫ్ నుండి తప్పించుకోవడానికి ప్రయత్నించాడు. ఈ ఘటనలో ఇద్దరి మధ్య తోపులాట జరిగింది. ఈ ఘటన గురువారం తెల్లవారుజామున 2.30 గంటల ప్రాంతంలో జరిగింది. సైఫ్ నుండి తప్పించుకునేందుకు ఆ ఆగంతకుడు సైఫ్‌పై ఆరుసార్లు కత్తితో పొడిచి అక్కడి నుంచి పారిపోయాడు. ఈ దాడిలో సైఫ్ తీవ్రంగా గాయపడ్డారు. అతడి కేకలు విన్న కుటుంబ సభ్యులు వెంటనే అప్రమత్తమై హుటాహుటినా అతడిని ఆసుపత్రికి తరలించారు. ఘటనపై బాంద్రా పోలీసులకు తెల్లవారుజామున 3 గంటలకు ఫిర్యాదు చేశారు. సైఫ్ అలీఖాన్‌ను బాంద్రా ఇంటి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో పొడిచారని, తెల్లవారుజామున 3.30 గంటలకు ఆయనను ఆసుపత్రికి తీసుకువచ్చారని లీలావతి హాస్పిటల్ సిఓఓ డాక్టర్ నీరాజ్ తెలిపారు. సైఫ్ అలీఖాన్ ఆరు కత్తిపోట్లతో తీవ్రంగా గాయపడ్డారని..వాటిలో ఒకటి వెన్నెముకకు ప్రమాదకరంగా ఉందని తెలిపారు. న్యూరోసర్జన్ డాక్టర్ నితిన్ డాంగే, కాస్మెటిక్ సర్జన్ డాక్టర్ లీనా జైన్, అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ నిషా గాంధీ నేతృత్వంలోని వైద్యుల బృందం సైఫ్ అలీఖాన్‌కు 2.5 గంటల పాటు న్యూరో సర్జరీ చేసింది. సైఫ్ ప్రస్తుతం ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని ఆసుపత్రి సిబ్బంది ధృవీకరించింది. నటుడు ప్రస్తుతం కోలుకుంటున్నారని, వైద్యులు అతని పురోగతిని పర్యవేక్షిస్తున్నారని సైఫ్ అలీ ఖాన్ బృందం ప్రకటన చేసింది. బాంద్రా పోలీస్ స్టేషన్‌లో ఆగంతకుడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సైఫ్ అలీఖాన్ ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించాడని, దాడి జరిగిన సమయంలో కొందరు నటుడి కుటుంబ సభ్యులు కూడా ఇంట్లో ఉన్నారని పోలీసు అధికారి తెలిపారు. సైఫ్ అలీఖాన్ ఇంట్లో పనిచేస్తున్న ముగ్గురు అటెండర్లను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ముంబై క్రైమ్ బ్రాంచ్‌కు కేసు దర్యాప్తు బాధ్యతలు అప్పగించారు. నిందితుడి కోసం క్రైమ్ బ్రాంచ్ 7 బృందాలను ఏర్పాటు చేసింది. క్లూల కోసం ఓ బృందం సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తోంది. ముంబైలోని వివిధ ప్రాంతాలకు మూడు బృందాలు బయలుదేరాయి.నిందితుడి కోసం ముంబై నుంచి ఓ బృందం వెతుకుతుంది. గురువారం ఉదయం బాంద్రా (పశ్చిమ) లోని సైఫ్ ఇంటి బయట స్నిఫర్ డాగ్స్ కనిపించాయి. ముంబై పోలీసులు ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. సైఫ్ అలీఖాన్ బృందం ఓ ప్రకటనలో 'మిస్టర్ సైఫ్ అలీఖాన్ నివాసంలో ఓ దుండగుడు చోరీకి ప్రయత్నించాడు. ఈ ఘటనలో సైఫ్ తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం అతను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మీడియా, అభిమానులు సమయమనం పాటించాలి' అని కరీనా కపూర్ తెలిపారు. మిగిలిన కుటుంబ సభ్యులు క్షేమంగా ఉన్నారని కరీనా కపూర్ బృందం ధృవీకరించింది. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారని, ఆయన అభిమానుల ప్రార్థనలు ఫలించాయని, ఆపరేషన్ చేసిన వైద్య బృందానికి ధన్యవాదాలని తెలిపారు.

# 3 పథకాలకు 30 వేల కోట్లు... నిధులు ఎలా...

\- జనవరి 26 టెన్షన్

**హైదరాబాద్, జనవరి 16, వెలుతురు:**




26 జనవరి. ఈ డేట్ గుర్తొస్తేనే కంగారు పడుతోందట కాంగ్రెస్ సర్కార్. గణతంత్ర్య దినోత్సవం, రాజ్యాంగం అమలైన రోజైన జనవరి 26 నుంచి పలు కీలక పథకాలను అమలు చేస్తామని ప్రకటించారు సీఎం రేవంత్ రెడ్డి. రైతు భరోసా, ఇందిరమ్మ రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మూడు పథకాలకు వేల కోట్ల రూపాయలు అవసరం ఉండగా ప్రభుత్వ ఖజానాలో మాత్రం అంత డబ్బు లేదట.కాంగ్రెస్ హామీ ఇచ్చిన గ్యారెంటీల అమలుతో పాటు ఉద్యోగుల జీతాలు–పెన్షన్లు, రోటీన్‌గా జరిగి అభివృద్ధి సంక్షేమ పథకాలకే నిధులు సరిపోవడం లేదట. పైగా గత ప్రభుత్వాలు చేసిన అప్పులకు వడ్డీలు, నెలవారి వాయిదాలు చెల్లించే సరికే కాంగ్రెస్ సర్కార్‌కు తలప్రాణం తోకకు వస్తోందట.రైతులకు పెట్టుబడి సాయం కింద ఎకరాకు ఏడాదికి 12 వేల రూపాయలను ఇస్తామని ప్రకటించింది కాంగ్రెస్ ప్రభుత్వం. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలాగా భూములన్నింటికీ కాకుండా వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా ఇస్తామంటున్నారు. ఆ లెక్కన చూసుకున్నా తెలంగాణలో దాదాపు కోటీ 40లక్షల ఎకరాల భూములు వ్యవసాయ యోగ్యంగా ఉన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.అంటే రైతు భరోసా మొదటి విడత జనవరి 26 ప్రారంభిస్తే ఎకరానికి 6 వేల రూపాయల చొప్పున దాదాపు కోటీ 40లక్షల ఎకరాలకు దాదాపు 8,400 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని వ్యవసాయ శాఖ అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది.ఇక జనవరి 26 నుంచి భూమి లేని వ్యవసాయ రైతు కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయల చొప్పున ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణలో మొత్తం 1.16 కోట్ల కుటుంబాలు ఉన్నాయని నిర్వహించిన ఇంటింటి సర్వేలో తేలింది. వీరిలో నిరుపేదలను గుర్తించేందుకు జాతీయ ఉపాధి హామీ కూలీ గుర్తింపు కార్డును ప్రాతిపదికగా తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.తెలంగాణలో మొత్తం 53 లక్షల మందికి ఉపాధి హామీ గుర్తింపు కార్డులున్నా, వారిలో 32 లక్షల మంది మాత్రమే రోజూ కూలీ పనులకు వెళ్తున్నట్లు రికార్డులు చెబుతున్నాయట. ఈ కార్డుదారుల్లో దాదాపు 22 లక్షల మందికి భూమి లేదని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. వీరికి రైతు భరోసా కింద మొదటి విడతలో 6వేల చొప్పున ఆర్థిక సాయం చేస్తే 1,320 కోట్ల రూపాయలు అవసరం అవుతాయి.రైతు కూలీలను అర్హులుగా గుర్తించే విషయంలో డైలమాలో ఉందట సర్కార్. ఉపాధి హామీ కూలీల్లో సగం మందిని తప్పిస్తే వారిలో వ్యతిరేకత వస్తుందని, దాని ప్రభావం స్థానిక సంస్థల ఎన్నికలపై పడుతుందని రేవంత్ సర్కార్ భావిస్తోందట. ప్రస్తుతం ఉపాధి హామీ కూలీలుగా ఉన్న రైతు కూలీలు 46 లక్షల మందికి ఏడాదికి 12 వేల చొప్పున చెల్లిస్తే 5వేల 200 కోట్లు అవసరం అవుతాయి. అంటే మొదటి విడతలో 6వేల చొప్పున ఇచ్చి 2వేల 600 కోట్లు కావాలి. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఇంత పెద్ద మొత్తంలో నిధులను చెల్లించే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదంటున్నారు అధికారులు.ఇక జనవరి నెలాఖరు నుంచి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తామంటున్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం తెలంగాణలో దాదాపు 84 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల ఇళ్లను మంజూరు చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.ఒక్కో ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల ఆర్థిక సాయంలో భాగంగా మొదటి విడతలో లక్ష రూపాయల చొప్పున చెల్లించినా 5 వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయి. అంటే రైతు భరోసాకు 8వేల 400 కోట్లు, రైతు కూలీలకు 1,320 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లకు 5వేల కోట్లు..మొత్తం కలిపి దాదాపు 15 వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయి. ఇక జవనరి 26 తర్వాత నాలుగు రోజులకే ఫిబ్రవరి 1న ఉద్యోగుల జీతాలు, పెన్షన్లకు మరో 4వేల 500 వేల కోట్లు కావాలి. అంటే తెలంగాణ సర్కార్‌కు ప్రస్తుతం దాదాపు 20 వేల కోట్ల రూపాయలు అవసరం.ప్రజల్లో నమ్మకం పోతుందని, ప్రతిపక్షాలకు అస్త్రంగా మారతామనే ఆందోళన..ఇక రోటీన్‌గా జరిగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కూడా డబ్బులు కావాల్సిందే. అందుకే జనవరి 26 వస్తోందంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం కంగారు పడుతోందట. ఈ నేపథ్యంలోనే ఖజానాను నింపుకునేందుకు ఉన్న అన్ని మార్గాలను అన్వేషిస్తున్నారని సచివాలయ వర్గాలు చెబుతున్నాయి.ఏడాది కాలంగా నానుతూ వస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను జనవరి 26న ప్రారంభించకపోతే ఇటు ప్రజల్లో నమ్మకం కోల్పోవడంతో పాటు, ప్రతిపక్షాలకు అస్త్రంగా మారుతామని రేవంత్ సర్కార్ ఆందోళన చెందుతోందట.ఎలాగైనా ఖజానాకు 20 వేల కోట్ల రూపాయలను జమచేసి మాటిచ్చినట్లు ఆయా పథకాలను అమలు చేసి తీరాల్సిందేనన్న పట్టుదలతో ఉన్నారట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మరి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను సమీకరించి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందా లేదా తెలియాలంటే జనవరి 26వరకు వెయిట్ చేయాల్సిందే.

# ఇన్ఫోసిస్ త్రైమాసిక ఫలితాల ప్రకటన

- రూ.6,806 కోట్ల ఏకీకృత నికర లాభాల ఆర్జన

**బెంగళూరు,జనవరి16( వెలుతురు):**




ప్రముఖ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో కంపెనీ రూ.6,806 కోట్ల ఏకీకృత నికర లాభాలను అర్జించింది. గతేడాది ఇదే సమయంలో నమోదైన రూ.6,106 కోట్లతో పోలిస్తే 11.46 శాతం వృద్ధి చెందింది. అదే సమయంలో కంపెనీ ఆదాయం 7.58 శాతం పెరిగి రూ.41,764 కోట్లకు చేరిందని కంపెనీ తన రెగ్యులేటరీ ÷ల్గ÷లింగ్‌లో పేర్కొంది. గతేడాది డిసెంబర్ ముగిసే సమయానికి కంపెనీ ఆదాయం రూ.38,821 కోట్లుగా ఉంది. ఫలితాల నేపథ్యంలో భవిష్యత్ ఆదాయ వృద్ధి అంచనాలను సైతం ఇన్ఫోసిస్ వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆదాయ వృద్ధి 4.5– 5 శాతంగా నమోదు కావొచ్చని పేర్కొంది. ' బలహీనమైన త్రైమాసికంలో బలమైన రాబడి నమోదు చేశాం. మా వ్యూహాత్మక చర్యల విజయానికి ఇది ప్రతిబింబం. ఏఐ సామర్థ్యాలను బలోపేతం చేస్తూనే ఉన్నాం. ముఖ్యంగా జెనరేటీవ్ ఏఐ పై దృష్టి సారించాం. ఇదే మా క్లయింట్ పెరుగుదలకు నిదర్శనం' అని ఇన్ఫోసిస్ సీఈఓ, ఎండీ సలీల్ పరేఖ్ అన్నారు. డిసెంబర్ త్రైమాసికంలో కొత్తగా 5,591 మందిని నియమించుకున్నట్లు తెలిపారు. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 3,23,379కి చేరిందని పేర్కొన్నారు. ఫలితాల నేపథ్యంలో ఇన్ఫీ షేరు ఎన్ఎస్ఈలో 1.52 శాతం క్షీణించి రూ.1920.05 వద్ద ముగిసింది.

# ఘనంగా ప్రభల తీర్థం

**కోనసీమ,జనవరి16( వెలుతురు):**

కపిలేశ్వరపురం మండలంలోని మాచర పంచాయతీ శివారు శ్రీరామపురం చెరువు వద్ద, కోరుమిల్లి ఏటి గట్టు వద్ద, పడమర కండ్రిక పోచమ్మ అమ్మవారి ఆలయం వద్ద, గురువారం ప్రభల తీర్థం ఘనంగా నిర్వహించారు. .సంక్రాంతి వేడుకల్లో చివరి రోజైన ముక్కనుమ సందర్భాన్ని పురస్కరించుకొని కపిలేశ్వరపురం, టేకి, మాచర, శ్రీరామపురం, అంగర తదితర గ్రామాల్లో ప్రత్యేకంగా ఉత్సవ మూర్తులతో అలంకరించిన ప్రభలను శ్రీరామపురం చెరువు వద్దకు చేర్చి తీర్థం నిర్వహించారు .అధిక సంఖ్యలో మహిళలు, యాత్రికులు, పాల్గొని స్వామివారికి నైవేద్యాలు సమర్పించి పూజలు చేశారు .అనంతరం గ్రామాల్లో ప్రభలను ఊరేగి స్తూ యాత్రికులు నుంచి నైవేద్యాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన భక్తులు ,అధిక సంఖ్యలో మహిళలు, పాల్గొన్నారు .

# మరోమారు రైతుజాతాకు సిద్ధమవుతున్న రైతులు

- 21 నుంచి పునఃప్రారంభిస్తున్న సంఘాల నేతలు ప్రకటన

**చండీగఢ్,జనవరి16( వెలుతురు):**



ఈ నెల 21 నుండి రైతు జాతాను పున:ప్రారంభించ నున్నట్లు రైతు సంఘాలు ప్రకటించాయి. పంజాబ్ హర్యానాల మధ్య శంభుసరిహద్దు నుండి 101 మంది రైతుల బృందం ఢిల్లీమార్చ్ చేపట్టనుందని కిసాన్ మజ్దూర్ మోర్చా (కెఎంఎం) నేత సర్వాన్‌సింగ్ పంధేర్ గురువారం ప్రకటించారు. 21 నుండి 101 మంది రైతులతో జాతాను పున:ప్రారంభించాలని సంయుక్త కిసాన్ మోర్చా, కెఎంఎంలు నిర్ణయించినట్లు తెలిపారు. గత 11 నెలలుగా శంభు, ఖన్నౌరిల్లో దీక్ష చేపడుతున్నప్పటికీ .. రైతుల డిమాండ్లను కేంద్రం ఆమోదించడం లేదని సర్వాన్‌సింగ్ మండిపడ్డారు. రైతులతో కేంద్ర ప్రభుత్వం చర్చలకు సిద్ధంగా లేదని, ఆందోళనను మరింత తీవ్రతరం చేయాలన్నది రెండు సంఘాల నిర్ణయమని అన్నారు. గత 50 రోజులుగా ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన రైతు నేత జగ్జీత్ సింగ్ దల్లేవాల్‌కి సంఘీభావంగా 111 మంది రైతుల బృందం కన్నౌరీ సరిహద్దులో ఆమరణ దీక్ష చేపట్టిన మరుసటి రోజు ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. డిసెంబర్ 6, డిసెంబర్ 8 మరియు డిసెంబర్ 14 తేదీలలో 101 మంది రైతులతో కూడిన జాతా శంభు సరిహద్దు నుండి ఢిల్లీ వెళ్లేందుకు యత్నించిన సంగతి తెలిసిందే. ఈ మూడు ప్రయత్నాల్లో రైతులపై భద్రతా బలగాలు, హర్యానా పోలీసులు టియర్‌గ్యాస్, షెల్స్‌ను ప్రయోగించాయి. దీంతో దాదాపు 50 మంది రైతులకు గాయాలయ్యాయి. డిసెంబర్ 14న ఈ జాతాలో పాల్గొనని ఓ రైతు విషం తాగాడు.

# ఖమ్మం ఘటన తరహాలో మరో పత్తి గోదాం దగ్ధం

- భూపాలపల్లి జిల్లా జిన్నింగ్ మిల్లులో అగ్నిప్రమాదం
- సుమారు కోటి రూపాయల పత్తి దగ్ధమైనట్లు వెల్లడి



**జయశంకర్ భూపాలపల్లి,జనవరి16( వెలుతురు):**
ఖమ్మం జిల్లాలోని పత్తి బస్తాలు అగ్నికి ఆహుతి అయిన ఘటన మరవక ముందే.. ఆ మరునాడే జయశంకర్ భూపాలపల్లిలో మరో అగ్ని ప్రమాద ఘటన చోటు చేసుకుంది. కాటారం మండల కేంద్రంలోని మీనాక్షి జిన్నింగ్ మిల్లులో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో భారీగా మంటలు ఎగసిపడ్డాయి. స్థానికులు వెంటనే స్పందించి.. పోలీసులతోపాటు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో వారు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. సందర్భంగా మంటలు ఆర్పేందుకు వారు రంగంలోకి దిగారు. భారీ అగ్ని ప్రమాదం కారణంగా జిన్నింగ్ మిల్ పరిసర ప్రాంతం దట్టమైన పొగలు కమ్ముకొన్నాయి. ఈ అగ్ని ప్రమాదంలో... వెయ్యి క్వింటాళ్ల పత్తి దగ్ధమైనట్లు తెలుస్తోంది. కోటి రూపాయిల పత్తి దగ్ధమైందని కంపెనీ యాజమాన్యం వెల్లడించింది. మరోవైపు ఈ అగ్ని ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదవశాత్తు పత్తికి మంటలు అంటుకున్నాయని స్థానికులు చెబుతున్నారు. అయితే ప్రమాదానికి గల కారణాలపై పోలీసు ఆరా తీస్తున్నారు. ఖమ్మం పత్తి మార్కెట్‌లో బుధవారం రాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. మంటలకు దాదాపు మూడు వందల పత్తి బస్తాలు దగ్ధమయ్యాయి. ఈ ఘటనపై సమాచారం అందుకొన్న సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. అయితే ప్రమాదానికి గల కారణాలు సైతం తెలియ రాలేదు. సంక్రాంతి పండగ కావడంతో.. పత్తి మార్కెట్‌కు జనవరి 16వ తేదీ వరకు సెలవులు ఉన్నాయి. అయితే పండగ తర్వాత పత్తిని విక్రయిద్దామని పలువురు రైతులు.. తమ పత్తి పంటను ఈ మార్కెట్‌లో ఉంచినట్లు తెలుస్తోంది. ఆయా రైతుల పత్తి బస్తాలే అగ్నికి ఆహుతి అయ్యాయని సమాచారం. అగ్ని ప్రమాదం ఎలా సంభవించిందనే దానిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ అగ్ని ప్రమాదం సంభవించి.. కొన్ని గంటలకే.. జయశంకర్ భూపాలపల్లిలోని కాటారం మండల కేంద్రంలో అగ్ని ప్రమాదం సంభవించడం పట్ల పలు సందేహాలు సైతం వ్యక్తమవుతోన్నాయి. ఇదే మీ వేసవి కాలం కాదని పత్తి రైతులు పేర్కొంటున్నారు. చలి కాలంలో.. అదీ కూడా విపరీతమైన చలి కొనసాగుతోన్న వేళ.. ఈ తరహా ఘటనలు ఎందుకు చోటు చేసుకొంటున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తు?న్నారు.

# ఇక్కడ ఆరు గ్యారెంటీలపై సమాధానం చెప్పాలి: వేముల



**హైదరాబాద్,జనవరి16( వెలుతురు):**
తెలంగాణను ఉద్ధరించాడట.. ఇక ఇప్పుడు ఢిల్లీని ఉద్ధరిస్తడంట.. దేశ రాజధానిలో అసెంబ్లీ ఎన్నికల వేళ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గప్పాలు కొట్టారని మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి విమర్శించారు.. తెలంగాణ ప్రజలను మోసం చేసింది చాలక.. ఇప్పుడు ఢిల్లీ ప్రజలను మోసం చేసేందుకు రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్క గ్యారెంటీని కూడా సంపూర్ణంగా అమలు చేయని రేవంత్ రెడ్డి.. ఢిల్లీ వేదికగా మాట్లాడుతూ.. అన్ని గ్యారెంటీలను అమలు చేశామంటూ మోసపూరిత మాటలు మాట్లాడారని మండిపడ్డారు. ఢిల్లీలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అంతే కాదు.. ఢిల్లీ ప్రభుత్వాన్ని నడపడానికి తెలంగాణ నుండి మద్దతు ఇస్తామని చెప్పారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెస్తే తెలంగాణ నుండి ఏ సహాయం కావాలన్నా చేస్తామని రేవంత్ పేర్కొన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెస్తే హామీలు అమలు చేయించే బాధ్యత నాది అని సీఎం రేవంత్ రెడ్డి ఉచిత హామీ ఇచ్చారు. ఇక్కడ ఆరు గ్యారెంటీలను ఎకకడ అమలు చేశారో చెప్పాలని వేముల డిమాండ్ చేశారు.

# కూకట్‌పల్లిలో అగ్నిప్రమాదం

- టిఫిన్ సెంటర్‌లో మంటలు

**హైదరాబాద్,జనవరి16( వెలుతురు):**



హైదరాబాద్ కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డ్ కాలనీలోభారీ అగ్నిప్రమాదం జరిగింది. గురువారం తెల్లవారుజామున కేపీహెచ్‌బీలోని అర్జున్ థియేటర్ సమీపంలో ఉన్న కంచుకోట టిఫిన్ సెంటర్‌లో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. దీంతో హోటల్‌లో ఉన్న ఫర్నీచర్ మొత్తం అగ్నికి ఆహుతైంది. హోటల్ వెలుపల ఆపి ఉంచిన రెండు మోటారు సైకిళ్లు కూడా దగ్ధమైంది. భారీగా అగ్నికీలలు ఎగసిపడటంతో ఆ ప్రాంతంలో దట్టంగా పొగలు కమ్ముకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. రెండు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అయితే అప్పటికే హోటల్ మొత్తం దగ్ధమైపోయింది. మంటలు అంటుకోవడానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. అయితే షార్ట్ స్కర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగి ఉండొచ్చని అధికారులు అంటున్నారు. కాగా, తెల్లవారుజామున ప్రమాదం చోటుచేసుకోవడంతో ఎవరికీ ఎలాంటి హాని జరుగలేదు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# 2.4ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)

**అమరావతి,జనవరి16( వెలుతురు):**
2047 నాటికి రాష్ట్రాన్ని 2.4ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. ప్రస్తుతం రూ. 2.68లక్షలుగా ఉన్న తలసరి ఆదాయం.. అప్పటికి రూ. 58.14లక్షలు అవుతుందని తెలిపారు. గత ఐదేళ్లలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా చేశారని, పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వదిలి పారిపోయేలా చేశారని చంద్రబాబు విమర్శించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర వృద్ధిరేటుపై ప్రజెంటేషన్ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతిని భ్రష్టుపట్టించారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పీ4 భవిష్యత్తులో ఒక గేమ్ చేంజర్ అవుతుందని.. గతంలో పీ 3 సంపద సృష్టించిందన్నారు. ఇండియా 1 నుంచి 2 శాతం గ్రోత్ చేయడం వల్ల దాన్ని హిందూ గ్రోత్ రేట్ అని ఎగతాళి చేశారన్నారు. ప్రజల్ని భాగస్వాములను చేయాలనేది తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ ఏడు నెలలు ఏం చేశామో దక్షిణాది రాష్ట్రాలతో కంపేర్ చేసి చెపుతామన్నారు. ‘టీడీపీ పాలనలో 13.5 శాతం గ్రోత్ ఉంది.. ఇకపై ఈ గ్రోత్ రేట్ 15 శాతం పెంచాలని చూస్తున్నాం. 2047 నాటికి ఈ వృద్ధి సాధిస్తే 58 లక్షల14 వేలు 916 కోట్ల తలసరి ఆధాయం సాధిస్తాం. ఏపీ నుంచి అమెరికా వెళ్లిన వారు అక్కడి వారి కన్నా ఎక్కువ సంపాదిస్తున్నారు. ఆ ఎన్విరాన్మెంట్ ఇక్కడ కూడా కల్పిస్తే మన ఆదాయం కూడా భారీగా పెరుగుతుంది. వృద్ధిరేటును డబుల్ చేస్తే నాలుగున్నర రెట్లు ఆదాయం పెరిగిపోతుంది. గత ఏడాది కంటే ఈ ఏడు 4.03 శాతం వృద్ధి రేటు పెరిగింది. 1 శాతం ఆదాయం పెరిగితే ఏటికేడు ఆధాయంలో పెరుగుదల వస్తుంది. ఈ ఏడాది గ్రోత్ రేటు 12.94శాతం పెరిగింది. రాష్ట్ర సొంత ఆదాయం, అటు ఎఫ్ఆర్‌బీఎం కూడా ఇలా వెళితే భారిగా పెరుగుతుంది. ఈ వృద్ధి రేటు సాధించకపోతే అప్పు చేయాలి అప్పుడు డెట్ ట్రాప్‌లోకి వెళ్లిపోతాం. ఆదాయం పెరిగితేనే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. గత ఏడాది వృద్ధి రేటు 8.20 ఉంటే ఇప్పుడు 12.94 శాతంకు చేరింది. ఆల్ ఇండియా గ్రోత్ కంటే 3.24 శాతం అధనంగా గ్రో అయ్యాయి. 2019-24 కాలంలో పర్ క్యాపిటా ఇన్ కం కూడా పడిపోయింది. టీడీపీ అధికారంలో ఉన్న ప్రతిసారి వ్యవసాయం రైతుకు అండగా ఉన్నాం‘ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ‘ఆంధ్రప్రదేశ్‌కు పోలవరం జీవనాడి. గత ప్రభుత్వ హయాంలో పోలవరాన్ని గోదావరిలో కలిపారు.సంపద సృష్టిస్తాం.. ప్రజల ఆదాయం పెంచుతాం. అభివృద్ధి వల్ల సంపద వచ్చి ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరిగితే పథకాల ద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చు. మౌలిక సౌకర్యాల కల్పనలో సంస్కరణలు తీసుకువచ్చా. పవర్ సెక్టార్‌లో సంస్కరణల ద్వారా రాష్ట్రానికి వెలుగులు తెచ్చాం ఓపెన్ స్కై పాలసీ ద్వారా దుబాయ్-హైదరాబాద్ విమాన సర్వీసు ప్రవేశపెట్టాం. హైదరాబాద్‌లో తొలి గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి శ్రీకారం చుట్టాం. 163 కి.మీ మేర ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాం. అందుకే తెలంగాణకు హైదరాబాద్ నుంచే ఎక్కువ ఆదాయం వస్తోంది. స్వర్ణాంధ్రప్రదేశ్, విజన్ 2047 లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఇంటిని జియో ట్యాగ్ చేసి కుటుంబ సభ్యులను అనుసంధానం చేస్తున్నాం. నేషనల్ పేమెంట్ గేట్‌వే ద్వారా ఎన్‌పీ ఖాతాలు తీసుకుంటున్నాం. విపత్తు సమయాల్లో పరిహారం అందించేందుకు బాధితుల ఇళ్లు, బ్యాంకు ఖాతాల విషయంలో ఇబ్బందులు తలెత్తాయి. ఇంటికి జియో ట్యాగ్, ఎన్‌పీ ఖాతాతో ఇబ్బందులు అధిగమించవచ్చన్నారు. హెల్తీ, హెల్తీ, హ్యాపీ ఫ్యామిలీ ధ్యేయంతో ముందుకెళ్తున్నాం అని అన్నారు. ‘ప్రతి వ్యక్తి, కుటుంబం, సమాజం ఆనందంగా ఉండాలి. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఫ్యామిలీ ధ్యేయంతో ముందుకెళ్తున్నాం. గతంలో నేను చెప్పింది.. ఇప్పుడు జరిగేది ప్రజలకు వివరించాం. ప్రజలను భాగస్వాములను చేసుకుని ముందుకెళ్తున్నాం. విజన్ డాక్యుమెంట్‌కు దేశంలో తొలిసారి 16లక్షల వ్యూస్ ఇచ్చారు. వికసిత్ భారత్‌కు కూడా ఈ స్థాయిలో స్పందన రాలేదు. ఆన్‌లైన్‌లో వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాం. పది సూత్రాలతో మళ్లీ విజన్ రూపొందించాం. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడం లక్ష్యం. 2047 నాటికి 42 వేల డాలర్ల తలసరి ఆదాయం లక్ష్యం. ఆర్థిక అసమానతలు తగ్గించడానికి నిరంతరం శ్రమించాలి. పేదలను ఆర్థికంగా పైకి తీసుకురావడానికి కార్యక్రమం చేపట్టాలి. ధనికులు తమ శక్తి సామర్థ్యాల మేరకు కార్యక్రమాలు చేపట్టాలి. ఇప్పటికే సంపద సృష్టిలో పీ-3(పబ్లిక్-ప్రైవేట్- పార్టనర్‌షిప్) గేమ్‌ఛేంజర్‌గా నిలిచింది. అందుకే పీ-4 విధానం తీసుకొచ్చాం. ప్రజలను ఆర్థికంగా పైకి తేవడానికి పీ-4 విధానం (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్- పార్టనర్‌షిప్) గేమ్ ఛేంజర్ కానుందని వివరించారు ‘గతేడాదితో పోలిస్తే ఈసారి 4.03 శాతం వృద్ధి సాధించాం. ఈసారి వృద్ధిరేటు 12.94శాతంగా ఉంటుందని అంచనా వేస్తున్నాం. రాష్ట్ర వనరులు, ఎఫ్ఆర్‌బీఎం ద్వారా రూ. 3.23లక్షల కోట్లు ఖర్చు పెట్టొచ్చు. 15శాతం వృద్ధితో వచ్చే ఏడాదికి జీఎస్‌డీపీ 18.47లక్షల కోట్లుగా ఉంటుంది. రూ. 64,600 కోట్ల ఎఫ్ఆర్‌బీఎంకు అవకాశం వస్తుంది. దీని వల్ల రాష్ట్రానికి రూ. 1,20,056 కోట్ల ఆదాయం వస్తుంది. ఇదే విధంగా వృద్ధి సాధిస్తే ఏడాదికి అదనంగా రూ. 20,645 కోట్లు వస్తుందని సీఎం వివరించారు. పండుగల సంస్కృతిని కాపాడటమే అందరి బాధ్యత అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ జీఎస్డీపీ ఫస్ట్ అడ్వాన్స్ ఎస్టిమేట్ 2024-25పై సీఎం మీడియాతో మాట్లాడుతూ.. తమిళనాడు సరిహద్దుల్లో ఉండటంతో రాయలసీమలో జల్లికట్టు ఉండేదని.. గ్రామాలకు ఈ సారి 10 లక్షల మంది వచ్చారని తెలిపారు. తమ మూలాలను గుర్తు పెట్టుకోవడం మంచి అలవాటన్నారు. తెలుగువారు గ్లోబల్‌గా ఎదుగుతున్నారన్నారు. గతంలో సంక్రాంతికి ఇప్పటి సంక్రాంతికి రాష్ట్రంలో రోడ్లలో తేడా స్పష్టంగా కనిపించిందన్నారు. అందరినీ ఫ్రీ వదిలివేశాం... వాళ్ళు కూడా ఆనందంగా ఉన్నారని సీఎం అన్నారు. ఏపీకి పోలవరం జీవనాడి అని.. కానీ వైసీపీ హయాంలో పోలవరాన్ని గోదావరిలో కలిపేశారని మండిపడ్డారు. గత పాలకులు రాష్ట్రంలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా చేశారన్నారు. రాష్ట్రంలో వైసీపీ హయాంలో వ్యవస్థలను భ్రష్టు పట్టించారని విమర్శించారు. పారిశ్రామిక వేత్తలను కూడా భయపెట్టారని తెలిపారు. సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచుతామని.. ఆదాయం పెరిగితే పేదవాళ్ళకు సంక్షేమ పథకాలను అమలు చేసి పెద్దవాళ్ళను పైకి తీసుకురావచ్చుని చెప్పుకొచ్చారు. అప్పట్లో ఆర్థిక సంస్కరణలు ఫలితాలను ఇచ్చాయన్నారు. తాను వాటిని మనసా వాచా నమ్మానన్నారు. విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చి వెలుగులు పెంచానని.. కానీ తాను అధికారాన్ని కోల్పోయానని తెలిపారు. ఐటీని తీసుకువచ్చానని... ఈరోజు ఐటీ అనేక కుటుంబాల్లో జీవనోపాధి కలిపించిందన్నారు. హైదరాబాద్.. ఇండియాలో నెంబర్ 1 అయ్యి తెలంగాణకు బ్యాక్ బోన్‌గా మారిందని.. తెలంగాణకు హైదరాబాద్ ద్వారా అత్యధిక తలసరి ఆదాయం వస్తుందన్నారు. ఐటీ తిండి పెడుతుందా అని చాలా మంది ఎగతాళి చేశారని.. ఐటీ ఇప్పుడు ఎక్కడికో తీసుకెళ్తోందన్నారు. సంపద పెంచితే ఆదాయం పెరిగి సంక్షేమ పథకాల అమలుకు అవాకాశం ఉంటుందని.. ఇదే తాను నమ్మిన సిద్ధాంతమన్నారు. ఆర్థిక సంస్కరణలు అప్పట్లో వేరే మార్గం లేకుండా చేశారని.. అయితే రెండో తరం సంస్కరణలను తాను మొదలుపెట్టినట్లు తెలిపారు. పవర్ సెక్టార్ రిఫార్మ్స్, విమానాశ్రయాలకు ఓపెన్ ÷÷-ల పాలసీ, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, రోడ్లకు శ్రీకారం చుట్టామన్నారు. నెల్లూరు నుంచి చెన్నైకి తరువాత గో÷-డలెన్ క్వార్డలైటర్‌లు వచ్చాయని... సంపద వచ్చింది ఆదాయం పెరిగిందని తెలిపారు. ‘నేను పెన్షన్ పెంచాను.. దీని వలన వారిని చూసేందుకు పిల్లలు ముందుకు వస్తున్నారు. మనుషులను మనుషులుగా ట్రీట్ చేస్తున్నారు. కుటుంబ సభ్యులను అందరినీ కనెక్ట్ చేస్తున్నాను. ఇల్లు అన్నింటికీ జియో ట్యాగింగ్ చేయిస్తున్నాను. ఎందుకంటే ఇవన్నీ కూడా ప్రభుత్వ కార్యక్రమాల అమలు కోసమే. పీ - 4 అనేది ఒక గేమ్ చేంజర్‌గా మారుతుంది. సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన వారు అట్టడుగు స్థాయి ఉన్నవారిని పైకి తీసుకురావాల్సి ఉంటుంది. ఇందుకోసం జీఎస్‌డీపీ ముఖ్యం. నేను అనుకున్న లక్ష్యానికి భవిష్యత్తులో రీచ్ అవుతాము. మేము తయారు చేసిన విజన్ డాక్యుమెంట్‌పై 16 లక్షల మంది తమ అభిప్రాయాలను ఇచ్చారు. చివరకు కేంద్రం వికసిత భారత్‌కు కూడా అన్ని అభిప్రాయాలు రాలేదు‘ అని ముఖ్యమంత్రి అన్నారు. ఫ్యామిలీ మెంబర్స్ అందరికి కనెక్ట్ చేసి ఇంటిని జియో ట్యాగింగ్ చేస్తున్నామన్నారు. విపత్తు వస్తే ప్రతి ఇంటికి సాయం అందించగలుగుతామన్నారు. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఫ్యామిలీ సాధనే లక్ష్యమన్నారు.

# పాతపాటే పాడిన మాజీమంత్రి కెటిఆర్


- హైదరాబాద్ బ్రాండ్‌ను పెంచిన ఘనత నాదే
- ఫార్ములా ఈ కార్ కేసులో పైసా అవినీతి లేదు
- చిల్లర కేసులకు భయపడేది లేదంటూ పోస్ట్



**హైదరాబాద్,జనవరి16( వెలుతురు):**
ఈడీ విచారణకు ముందు ఫార్ములా కేసుపై మాజీ మంత్రి కెటిఆర్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టార్గెట్‌గా సంచలన కామెంట్స్ చేశారు. ఫార్ములా-ఈని తెలంగాణకు తీసుకువచ్చి ప్రపంచ పటంలో హైదరాబాద్ నగరాన్ని నిలపడం మంత్రిగా తాను తీసుకున్న గొప్ప నిర్ణయాల్లో ఒకటిగా నిలుస్తుందన్నారు. ఈ రేసు సందర్భంగా అంతర్జాతీయ రేసర్లు, ఈ- మొబిలిటీ రంగానికి చెందిన ప్రముఖులు హైదరాబాద్ నగరాన్ని ప్రశంసలతో ముంచెత్తడం జరిగిందని గుర్తుచేశారు. ఎన్ని రకాల చిల్లర కేసులు, బురదజల్లే కార్యక్రమాలు, రాజకీయ వేధింపులకు పాల్పడినా ఈ రేసు ద్వారా సాధించిన విజయాలను తగ్గించలేవని తెలిపారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఈడీ విచారణకు హాజరయ్యారు. ఫార్ములా ఈ కార్ రేసు కేసులో కేటీఆర్‌ను ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు. ఉదయం 10:30 గంటలకు ఈడీ ముందు విచారణకు హాజరుకానున్న సందర్భంగా కేటీఆర్ ఎక్స్ వేదికగా ఈ కామెంట్స్ చేశారు. మంత్రిగా ఉన్నా లేకున్నా బ్రాండ్ హైదరాబాద్‌ను పెంపొందించడమే ఎల్లవేళలా ముఖ్యమైన అంశంగా తాను భావిస్తానని వెల్లడించారు. ఫార్ములా - ఈ రేసు హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ క్రీడా పటంలో నిలిపిందని చెప్పుకొచ్చారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించేందుకు విజన్, నిబద్ధత, హైదరాబాద్ నగరం అంటే అమితమైన ప్రేమ ఉండాలని.. అందుకే ఒక విషయాన్ని స్పష్టం చేస్తున్నానన్నారు. ÷ూష్ట్ర ప్రభుత్వం పంపిన 46 కోట్ల రూపాయల డబ్బులు ఫార్ములా-ఈ సంస్థకు అత్యంత పారదర్శకంగా బదిలీ చేయడం జరిగిందని తెలిపారు. కేవలం బ్యాంక్ లావాదేవీగా స్పష్టమైన రికార్డు ఉందన్నారు. ఒక్క రూపాయి కూడా వృథా కాలేదని, ప్రతీనయా పైసాకు లెక్క ఉందని స్పష్టం చేశారు. మరి అలాంటప్పుడు ఇందులో అవినీతి, మనీలాండరింగ్ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న అసంబద్ధమైన రేసు రద్దు నిర్ణయం వల్లనే రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లిందని అన్నారు. ఎలాంటి తప్పు లేకున్నా కేవలం రాజకీయ వేధింపుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు, కేసులు, విచారణల పేరుతో ఈ అంశాన్ని లాగుతోందని మండిపడ్డారు. కచ్చితంగా ఈ అంశంలో నిజమే గెలుస్తుందని... ఇదే అంశాన్ని రాష్ట్ర ప్రజలు, కోర్టులు కూడా త్వరలో తెలుసుకుంటాయన్నారు. అప్పటిదాకా న్యాయం కోసం తమ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేస్తూ కేటీఆర్ ట్వీట్ చేశారు. ఇదిలావుంటే ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారానికి సంబంధించి కేటీఆర్ గురువారం ఉదయం ఈడీ విచారణకు హాజరయ్యారు. గచ్చిబౌలిలోని ఆయన నివాసం నుంచి బయలుదేరి నేరుగా ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలోనే బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం ముందు భారీ బందోబస్తు చేపట్టారు. దాదాపు 200 మంది పోలీసులు అక్కడ మోహరించారు. అటు, ఈడీ కార్యాలయం వద్ద అధిక సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకోగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం జరిగి తోపులాట చోటు చేసుకుంది. దీంతో అక్కడి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఫార్ములా ఈ రేస్‌లో వ్యవహారానికి సంబంధించి ఏసీబీ దర్యాప్తు చేస్తుండగా.. ఇందులో ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిదుల చెల్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసింది. ఇదే కేసులో ఇప్పటికే అప్పటి పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఈడీ విచారించింది. కాగా.. ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలని కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించగా.. ఈ నిర్ణయాన్ని ఆయన సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను సైతం సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ’డిస్మిస్డ్ యూజ్ విత్‌డ్రాన్’గా ప్రకటిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. హెచ్ఎండీఏ ఖాతా నుంచి విదేశీ సంస్థకు నిధుల బదిలీపై ఈడీ అధికారులు ఆరా తీస్తున్నారు. విదేశీ సంస్థకు రూ. 45.7 కోట్ల బదిలీ వ్యవహారంపై కేటీఆర్‌ను ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటికే అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈడీ అధికారులు విచారిస్తున్నారు. కాగా, ఈడీ విచారణకు హాజరయ్యే ముందు ట్విట్టర్ వేదికగా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతున్న కేసులు ఘనతను తుడిచేయలేవని అన్నారు. ’హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేస్ నిర్వహణ అనేది మంత్రిగా తాను తీసుకున్న నిర్ణయాల్లో ఒకటి. ఆనాడు రేసర్లు అంతా హైదరాబాద్ నగరాన్ని కీర్తించారు. ఎలాంటి అవినీతి జరగకున్నా కేసులు, కోర్టులంటూ రాజకీయ వేధింపులకు గురి చేస్తున్నారు. కచ్చితంగా ఈ అంశంలో నిజమే గెలుస్తుంది. తప్పు లేకపోయినా ఏదో కాలం వెల్లదీసేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. త్వరలోనే తప్పకుండా నిజం తెలుస్తుంది.’ అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఆనాటి ఫిరాయింపులపై ఎందుకు మాట్లాడరు

- హరీష్ రావు తీరుపై మండిపడ్డ బల్మూరి వెంకట్



**హైదరాబాద్,జనవరి16( వెలుతురు):**
పార్టీ ఫిరాయింపులపై మాట్లాడేందుకు హరీష్ రావుకు కొంచెమన్నా సిగ్గుండాలని హరీష్ రావుపై ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫైర్ అయ్యారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు మీరు చేసిన పార్టీ ఫిరాయింపులు, విలీనాలు మర్చిపోయారా అని నిలదీశారు. హరీష్ రావు గతంలో చేస్తున్న దానికి ఇప్పుడు చేస్తున్నాదానికి ఏమైనా పొంతన ఉందా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఏడుగురు శాసన సభ్యులను అనర్హులుగా ప్రకటించాలని హరీష్ రావు అంటున్నారు.. మరీ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఇతర పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకున్నప్పుడు ఆయన ఎందుకు మాట్లాడలేదని సూటిగా ప్రశ్నించారు. మీ ప్రభుత్వ హయంలో ప్రతిపక్షం లేకుండా చేసి మీ పార్టీలో విలీనం చేసుకుని.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ దాఖలు చేయడంపై మండిపడ్డారు. కాంగ్రెస్, టీడీపీ ఎమ్మెల్యేలను చేర్చుకుని ఆరోజు ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేసింది మీరు కాదా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తోన్న సంక్షమే పథకాలను తెలంగాణ ప్రజలు హర్షిస్తుంటే చూసి తట్టుకోలేకపోతున్నారని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పరిపాలనను మీరు.. మీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేస్తే.. ప్రజా ప్రభుత్వాన్ని బలపరచాలని మీ పార్టీ ఎమ్మెల్యేలు మా కాంగ్రెస్?లో చేరుతున్నారని అన్నారు.

## పక్కదారి పట్టిన సంక్రాంతి సంబరాలు

- బాబు ఏలుబడిలో జూదంగా మారిన పండగ
- పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి విమర్శలు



**కడప,జనవరి16( వెలుతురు):**
రైతుల, పల్లెల, అల్లుళ్ళ, మహిళల పండుగగా సంతోషంగా జరుపుకోవాల్సిన సంక్రాంతి పండుగ చంద్రబాబు పాలనలో జూదగాళ్ళ, త్రాగుబోతు, పందెం రాయుళ్ళ పండుగగా తయారుకావడం దురదృష్టకరమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో కొన్ని కొన్ని జిల్లాలలో అక్కడక్కడా కొడిపందేల బరులు ఏర్పాటు చేసేవారని కాని ఈ సారి అన్ని జిల్లాల్లో దాదాపు అన్ని మండలాల్లో బరులు ఏర్పాటు చేశారని తెలిపారు. బరుల వద్ద మద్యం ఏరులై పారిందని చెప్పారు. బార్లు, బెల్టు షాపులు వెలిశాయాని చెప్పారు. మూడు ముక్కలాట, మంగత్తై, జూదం విచ్చలవిడిగా జరిగినట్లు చెప్పారు. కొన్ని చోట్ల అశ్లీల నృత్య ప్రదర్శనలు జరిగినట్లు చెప్పారు. గతంలో గుడివాడ క్యాసినో గురించి విన్నామని ఈ సారి అనేక చోట్ల క్యాసినోలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బరులు టిడిపి కూటమి నాయకుల ఆదాయవనరులుగా మారాయని తెలిపారు. ఇదేనా చంద్రబాబు ఆశించిన స్వర్ణాంధ్ర అని ప్రశ్నించారు. ఇదేనా వికసిత ఆంధ్ర అన్నారు. ఇదేనా ఆరోగ్య, ఆనంద, సంపద ఆంధ్ర అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించినట్లు చెప్పారు. ఇలాగే కొనసాగితే పూర్తిగా క్షీణించి అరాచక, ఆటవిక ఆంధ్ర ప్రదేశ్ అవుతుందని కాబట్టి జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

## సైఫ్ అలీఖాన్‌పై దాడి.. ఆటోలో తరలింపు


- అన్నీ అనుమానాస్పద అంశాలుగా ప్రచారం
- భద్రత కలిగిన సైఫ్ ఇంట్లోకి దుండగుడు ఎలా చొరబడ్డాడు
- ఇప్పుడు అందరినీ వేధిస్తున్న ప్రశ్నలు ఇవే



**ముంబై,జనవరి16( వెలుతురు):**
సైఫ్ అలీఖాన్‌పై దాడి, ఆస్పత్రిలో చేరిక తదితర అంశాలన్నీ ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. అన్నీ అనుమానాస్పదంగానే ఉన్నాయి. బాలీవుడ్ స్టార్ నటుడే కాదు. రాజకుటుంబానికి చెందిన వాడు. వేలకోట్లకు అధిపతి. ప్రపంచం నలుమూలలా విలాసవంతమైన ఇళ్లు, లెక్కలేనన్ని లగ్జరీ కార్లు అతడి సొంతం. కానీ, గురువారం అర్ధరాత్రి దుండగుడి దాడిలో గాయపడిన సైఫ్‌కు ఆస్పత్రికి వెళ్లేందుకు ఒక్క కారు కూడా సిద్ధంగా లేదు. దీంతో గాయాలతో రక్తమోడుతున్న తండ్రిని కుమారుడు ఇబ్రహీం ఆటోలో తీసుకెళ్లాడని తెలియడంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఇంటి నిండా స్టార్లున్నా అత్యవసర సమయంలో ఒక్క కారూ అందుబాటులో లేకపోవడం అందరినీ విస్మయపరుస్తోంది. ప్రస్తుతం లీలావతి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు సైఫ్ అలీఖాన్. ఎలాంటి ప్రాణాపాయం లేదని ఇప్పటికే వైద్యులు హెల్త్ బులెటిన్ విడుదల చేశారు.గుర్తుతెలియని తెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడి బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి చేసినట్లుగా ప్రచారం సాగుతోంది. అయితే విఐపిలు ఉండే, సెక్యూరిటీ ఉండే ఇంట్లోకి దుండగుడు ఎలా దూరాడన్నది కూడా అనుమానంగా కనిపిస్తోంది. ఇదే సమయంలో తీవ్ర రక్తస్రావంతో కొట్టుమిట్టాడుతున్న సైఫ్‌ను ఆస్పత్రికి తరలించేందుకు సమయానికి కారు సిద్ధం కాలేదంట. బాంద్రా నుంచి కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న లీలావతి ఆస్పత్రికి చేర్చడం కుటుంబ సభ్యులకి సవాలుగా మారింది. దీంతో, సమయం వృథా చేస్తే ప్రమాదమని గ్రహించిన పెద్ద కుమారుడు ఇబ్రహీం ఆటోలో లీలావతి ఆస్పత్రికి తీసుకెళ్లాడు. దాడి తర్వాత గాయపడిన సైఫ్‌ను ఆటోలో తీసుకెళ్లారు అనేందుకు సాక్ష్యంగా ఓ వీడియో చక్కర్లు కొడుతోంది. అందులో ఆటో పక్కన నిలబడి సైఫ్ భార్య, నటి కరీనా కపూర్ ఇంట్లో సిబ్బందితో మాట్లాడుతున్నట్టుగా కనిపించడంతో అందరూ ఇది నిజమని నమ్ముతున్నారు. సైఫ్ అలీఖాన్‌పై ఇంట్లోనే అనూహ్య దాడి జరగడంతో సినీ, రాజకీయ ప్రముఖులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ముంబైలో సెలబ్రిటీలు నివసించే విలాసవంతమైన ప్రాంతంగా పేరుగాంచిన బాంద్రాలోనే రక్షణ లేకపోతే ఇంకెక్కడ ఉంటుందని కొందరు ప్రశ్నిస్తున్నారు. గతేడాది ఎన్సీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే బాబా సిద్ధిఖీని బాంద్రాలోనే కొందరు దారుణంగా కాల్చి చంపారు. బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ ఇంటి ముందు కాల్పుల ఘటన తర్వాత బుల్లెట్ ప్రూఫ్ హౌస్‌లోనే ఉంటున్నారు. సెలబ్రిటీలు, రాజకీయ నేతలపై వరస దాడులు జరగడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

## పాకల బీచ్ వద్ద ఆరుగురు గల్లంతు

**ఒంగోలు,జనవరి16( వెలుతురు):**




ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం పాకల బీచ్‌లో సముద్ర స్నానానికి వెళ్లిన ఆరుగురు గల్లంతయ్యారు. స్థానిక మత్స్యకారుల సాయంతో మెరైన్ పోలీసులు.. గల్లంతైన వారి కోసం గాలింపు చేపట్టారు. ఇద్దరు బాలికలు, యువకుడి మృతదేహాలు లభ్యమయ్యాయి. మతులు పొన్నలూరు మండలం శివన్నపాలెంకు చెందిన నోసిన జెస్సిక (15), నోసిన మాధవ (25), కందుకూరు మండలం కొల్లగుంట గ్రామానికి చెందిన యామిని (16)గా గుర్తించారు. మృతదేహాలను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గల్లంతైన మరో ముగ్గురి కోసం గాలింపు కొనసాగుతోంది.

# విస్తరణ కోసం సామ్రాజ్యవాదం పాట్లు!

**న్యూఢిల్లీ,జనవరి 16 ( వెలుతురు):**
తన ప్రభావాన్ని, తన పెత్తనం కింద ఉండే భూభాగాన్ని సైతం విస్తరించుకోడానికి ద్రవ్య పెట్టుబడి అనివార్యంగా తీవ్రంగా పాటు పడుతుంది" అని లెనిన్ తన ప్రసిద్ధ గ్రంథం "సామ్రాజ్యవాదం–పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ"లో పేర్కొన్నారు. సామ్రాజ్య వాద దేశాలు వాటిలో అవి తీవ్ర శత్రుత్వంతో తలపడుతున్న కాలంలో లెనిన్ ఈ గ్రంథాన్ని రాశారు. ఆ కాలంలో ప్రత్యర్ధులుగా ఉన్న ఆ యా దేశాల ద్రవ్య పెట్టుబడులు అప్పటికే ప్రపంచాన్ని తమ నడుమ పంచుకుని వున్నందున ఇక విస్తరించడానికి అదనంగా మిగిలిన జాగా అంటూ ఏదీ లేకపోయింది. అందుచేత తమ తమ పెత్తనాల కింద ఉన్న ప్రాంతాలను మళ్ళీ మరోసారి పునర్విభజన చేసుకోవడం మినహా వారికి వేరే దారి లేకపోయింది. అందుకు పరస్పరం యుద్ధాలలో తలపడడం తప్ప వేరే పద్ధతి లేకుండా పోయిం ది. ఐతే ఆ యుద్ధాలు సామ్రాజ్యవాదం మొత్తంగా బలహీన పడడానికే దారి తీశాయి. అంతేకాక, సామ్రాజ్యవాద పెత్తనం నుండి విడిపోయి విప్లవాల ద్వారా సోషలిస్టు దేశాలు ఏర్పడడానికి, ఆ సోషలిస్టు దేశాల మద్దతుతో అనేక వలస దేశాలు సామ్రాజ్యవాదుల ఆధిపత్యం నుంచి బైట పడడానికి కూడా ఆ పరిస్థితులు దారి తీశాయి. అనంతర కాలంలో పెట్టుబడి కేంద్రీకరణ కొనసాగింది. అంతేగాక అది బలపడింది. ఆ శక్తితోనే ద్రవ్య పెట్టుబడి ఇప్పుడు సామ్రాజ్యవాదుల నడుమ ఉండే వైరుధ్యాన్ని అదుపు చేయగలుగుతోంది. అక్కడితో ఆగకుండా ఇప్పుడు యావత్తు ప్రపంచమూ తన స్వైర విహారానికి దాసోహం అనాలనే వైఖరి తీసుకుంది. ఈ నేపథ్యంలో ఐక్యంగా వ్యవహరిస్తున్న సామ్రాజ్యవాద శిబిరం ఒకప్పుడు తన పెత్తనం కింద ఉన్న భూభాగాల్లో మళ్ళీ పెత్తనం చెలాయించడానికి తయారౌతోంది. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి, సామ్రాజ్యవాదం తమ లక్ష్యాలను నెరవేర్చుకోడానికి రెండు మార్గాలను అనుసరిస్తున్నాయి. మొదటిది: ప్రపంచం మొత్తం మీద నయా ఉదారవాద ఆర్థిక వ్యవస్థను బలవంతంగా రుద్దడం. ఈ విధానాలు వలస విముక్తి అనంతరం ఆ యా దేశాలు సాధించిన పురోగతిని దెబ్బ తీస్తాయి. రెండవది: ఈ మొదటి ప్రయత్నం పని చేయని చోట్ల యుద్ధాలను పురికొల్పడం. నయా ఉదారవాద వ్యవస్థ ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గాన్ని బలహీన పరచింది. తన ఉత్పత్తి కార్యకలాపాలనన్నింటినీ తక్కువ వేతనాలకే పని చేసే కార్మికులుండే మూడవ ప్రపంచ దేశాలకు తరలించుకు పోతానని బెదిరిస్తూ అది అభివృద్ధి చెందిన దేశాల కార్మిక వర్గాన్ని బెదిరిస్తోంది. ఆ విధంగా అక్కడ వేతనాలను పెరగనివ్వకుండా స్తంభింపజేసింది. ఉత్పత్తి కార్యకలాపాలు తరలివచ్చిన మూడవ ప్రపంచ దేశాలలో సైతం కార్మికుల నిజ వేతనాలలో పెరుగుదల ఏమీ లేదు. అక్కడ నిరుద్యోగం ఏ మాత్రమూ తగ్గకపోవడమే దీనికి కారణం. వేతనాలలో ప్రపంచం మొత్తం మీద ఎక్కడా పెరుగుదల లేకపోవడంతో బాటు శ్రామిక ఉత్పాదకత బాగా పెరిగింది. దాని ఫలితంగా ఆర్థిక సంపదలో పెట్టుబడిదారుల వాటా బాగా పెరిగింది. ముఖ్యంగా సంపన్న దేశాల వాటా బాగా పెరిగింది. ఆర్థిక అసమానతలు వేగంగా పెరిగిపోయాయి. దానితోబాటు శ్రామికుల వేతనాలలో పెరుగుదల లేని కారణంగా వారిలో అత్యధికులు, ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాల శ్రామికులు పోషకాహార లేమితో బాధ పడుతున్నారు. మరోపక్క సంపన్నుల వద్ద పోగుబడే సంపద ఎంత పెరిగినా, వారి వినిమయం ఆ మేరకు పెరగదు. కనుక సమాజంలో అధికోత్పత్తి సమస్య ముందుకొచ్చింది (అధికోత్పత్తి అంటే ఉత్పత్తి అయ్యే సరుకుల పరిమాణం పెరగడం అని మాత్రమే అనుకోరాదు. ప్రజల కొనుగోలు శక్తికి మించి ఉత్పత్తి ఉంటే అది అధికోత్పత్తి అవుతుంది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయి, ఉత్పత్తి అయ్యే సంపద ఇదివరకటి స్థాయిలోనే ఉన్నా అది అధికోత్పత్తి అవుతుంది. ఈ అధికోత్పత్తి సమస్యను పరిష్కరించడానికి కీన్స్ సూచించిన మార్గం ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం. ఆ మార్గం ప్రస్తుత నయా ఉదారవాద వ్యవస్థలో అమలు చేయడం ప్రభుత్వాలకి సాధ్యం కాదు. ప్రభుత్వ వ్యయాన్ని పెంచి దేశంలో డిమాండ్‌ను బలపరచడానికి రెండు మార్గాలు ఉన్నాయి. మొదటిది ద్రవ్య లోటును బాగా పెంచి రుణాలు తెచ్చి దానిని ఖర్చు చేయడం. రెండవది సంపన్నుల మీద అధికంగా పన్నులు వేసి ఆ ధనం ఖర్చు చేయడం. ఈ రెండు మార్గాలూ నయా ఉదారవాదానికి అంగీకారం కాదు. దానిని కాదని ఏ దేశమైనా ముందుడుగు వేస్తే వెంటనే ఆ దేశం నుండి అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఒక్కపాటున తరలిపోతుంది. ఆ దేశ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో పడుతుంది. అందుచేత ప్రతీ దేశమూ దాని నిబంధనలకు తలొగ్గి వ్యవహరిస్తున్నది. నయా ఉదారవాద పెట్టుబడిదారీ వ్యవస్థలో అనివార్యంగా తలెత్తిన ఈ అధికోత్పత్తి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఆర్థిక మాంద్యంలోకి నెడుతోంది. ఇదే సమయంలో నయా ఫాసిజం ఉవ్వెత్తున ముందుకొస్తోంది. ఈ నయా ఫాసిస్టు శక్తులతో కార్పొరేట్లు జత కట్టడానికి అనుకూలంగా ఉంటాయి. ఎందుకంటే నయా ఫాసిజం ప్రజానీకపు దృష్టిని ప్రస్తుత ఆర్థిక దోపిడీ నుంచి పక్కకు మళ్ళించగలిగే శక్తి కలిగివుంది. నయా ఫాసిస్టులు ప్రజల ముందు వారి నిత్య జీవితపు భౌతిక పరిస్థితుల గురించి కాక, ఆ ప్రజల్లోని ఏవో కొన్ని మైనారిటీ సమూహాలపై (అవి మత పరంగా కాని, జాతి పరంగా గాని మైనారిటీలు కావచ్చు) విద్వేషాన్ని రెచ్చగొట్టి వారిని పరాయివారిగా చిత్రిస్తుంది. కొన్ని దేశాలలో నయా ఫాసిస్టు శక్తులు అధికారాన్ని చేజిక్కించుకున్నాయి. మరికొన్ని దేశాలలో అధికారం కోసం అర్రులు చాస్తున్నాయి. ఉదారవాద ప్రజాస్వామ్య వ్యవస్థల్లో నయా ఫాసిస్టు శక్తులు అధికారాన్ని పూర్తిగా చేజిక్కించుకోడానికి సాపేక్షంగా కొంత సమయం పట్టవచ్చు. ఈ నయా ఫాసిస్టు శక్తులు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆ యా దేశాలలో అధికోత్పత్తి సమస్య పరిష్కారం కాదు. ఆ దేశ ఆర్థిక వ్యవస్థ నయా ఉదారవాద చట్రం లోపలే నడుస్తూ వుంటుంది. అందుచేత అక్కడ ప్రభుత్వ వ్యయం పెంచి అధికోత్పత్తి సమస్యను పరిష్కరించడం ఆ నయా ఫాసిస్టు ప్రభుత్వాలకి కూడా సాధ్యం కాదు. ఆ యా దేశాల ప్రభుత్వాలు ఆర్థిక మాంద్యం సమస్యని పరిష్కరించడంలో విఫలం అయినందువల్ల అక్కడ నయా ఫాసిస్టు శక్తులు బలపడితే దానికి సామ్రాజ్యవాదాన్ని ఎలా బాధ్యుల్ని చేస్తారు మీరు? అని కొందరు అడగవచ్చు. సమాధానం ఒక్కటే. ఆర్థిక మాంద్యం నుండి బైట పడాలంటే ఏ దేశమైనా నయా ఉదారవాద చట్రం పట్టునుండి బైట పడాలి. అలా బైట పడేందుకు ఏ దేశమైనా ప్రయత్నిస్తే వెంటనే సామ్రాజ్యవాద దేశాలు, మరీ ముఖ్యంగా అమెరికా ఆ దేశం మీద ఆంక్షలు విధిస్తాయి. ఆ విధంగా సామ్రాజ్యవాదం తన గతకాలపు పెత్తనాన్ని తిరిగి సాధించడానికి చేస్తున్న ప్రయత్నాలు ప్రపంచమంతటా ప్రజానీకాన్ని తీవ్ర దారిద్ర్యంలోకి, కడగండ్లలోకి నెట్టడమే కాకుండా నయా ఫాసిస్టు శక్తులు బలపడడానికి సైతం ఊతం ఇస్తున్నాయి. ఇక సామ్రాజ్యవాదం అనుసరించే రెండో మార్గం యుద్ధాలను పురికొల్పడం. ప్రస్తుతం నడుస్తున్న రెండు యుద్ధాలూ ప్రపంచాన్ని వినాశనం అంచుకు నెడుతున్నాయి. ఈ రెండు యుద్ధాలూ ఇలా కొనసాగడానికి వాటి వెనుక సామ్రాజ్యవాదం పోషిస్తున్న పాత్రే ప్రధాన కారణం. అంతే కాదు, ఈ రెండు యుద్ధాలూ అణు యుద్ధాలుగా మారిపోయే ప్రమాదం కూడా ఉంది.

# మంచుకొండల్లో పొంచి ఉన్న ముప్పు

**న్యూఢిల్లీ,జనవరి 16 ( వెలుతురు):**
టిబెట్ భూభాగంతో ఉన్న టెక్టోనిక్ ప్లేట్లతో సంఘర్షిస్తున్నాయి. ఇప్పటికే, ఏడాదికి 2 మిల్లీ మీటర్ల చొప్పున భారత భూభాగం కూడా తగ్గుతున్నట్లు ఇటీవలి అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది, రాబోయే కాలంలో మరింత భయానక భూకంపాలకు కారణమవుతుందా..?హిమాలయాలకు భూకంపం టెన్షన్ పట్టుకుంది. చల్లని వాతావరణాన్ని పంచే హిమాలయాల భూగర్భంలో తీవ్రమైన యుద్ధమే జరుగుతుంది. ఖండాలను చీల్చే టెక్టోనిక్ ప్లేట్ల మధ్య ఘర్షణతో.. హిమాలయన్ రీజన్ భయంకరమైన భూకంపాలకు కారణం అవుతోంది. అసలు, ఆ ప్రాంతంలో ఏం జరుగుతోంది..? టెక్టోనిక్ ప్లేట్ల సంఘర్షణతో వచ్చిన టెన్షన్ ఏంటీ..? రీసెంట్‌గా వచ్చిన టిబెట్ భూకంపానికి మించిన డేంజర్ భవిష్యత్తును భయపెడుతోందా..?విశ్వంలోనే అత్యంత అందమైన గ్రహం భూమి అంటారు. భూమిపైన వాతావరణం ఎంత అందంగా ఉంటుందోనని సంబరపడతారు. అయితే, భూమి లోపల ఏం జరుగుతుందో అందరికీ తెలియకపోవచ్చు. ఈ అందం కింద ఎంత విధ్వంస్వం దాగుందో అర్థం కాదు. ఇక, భారతదేశానికి తలమానికైన అద్భుత హిమాలయ ప్రాంతం కింద కూడా ఘోరమైన సంఘర్షణ జరగుతోందని ఎప్పటి నుండో అధ్యయనాలు చెబుతున్నాయి. హిమాలయన్ రీజన్‌లో రెండు భూ ఫలకాల మధ్య భారీ వత్తిడి పెరుగుతోంది. ఇది, భారత్, టిబెట్ దేశాల్లో దేనినైనా చీల్చడానికి అవకాశం ఉంది.ఈ ఏరియాలో రాబోయే తీవ్రమైన భూకంపాలతో ఒక ప్రాంతం సర్వనాశనమయ్యే ప్రమాదమూ ఉందనేది నిపుణుల అభిప్రాయం. ఇదే ఇప్పుడు భారత్‌ను కూడా భయపెడుతోంది. కొన్నేళ్లుగా హిమాలయన్ ప్రాంతంలో టెక్టోనిక్ ప్లేట్ల మధ్య మార్పులు కనిపిస్తున్నాయి. చాప కింద నీరులా.. ఈ ప్రాంత భూభాగం కింద టెక్టోనిక్ ప్లేట్లు జారిపోతూ ఉన్నాయి. టిబెట్, నేపాల్ సరిహద్దుల్లో భారీ భూకంపం సంభవించింది. జనవరి 7న సంభవించిన ఈ భయానక భూకంపంలో 126 మంది ప్రాణాలు కోల్పోగా.. 188 మంది గాయపడ్డారు. 400 వందల కంటే ఎక్కువ మంది భవన శిథిలాల కింద చిక్కుకున్నారు. ఇప్పటికీ ఇక్కడ సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇది ఎంత తీవ్రంగా వచ్చిందంటే.. 24 గంటల్లో దాదాపు 20 సార్లు భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 7.1గా నమోదైంది. జనవరి 8న సంభవించిన భూకంప తీవ్రంత 6.58గా నమోదయ్యింది.వరుసగా వచ్చిన ప్రకంపనల్లో 10 సార్లు 6 తీవ్రతతో భూకంపం ఏర్పడింది. భూకంపాలకు ప్రసిద్ధి చెందిన టిబెట్ ప్రాంతంలో గత సంవత్సరం 100 భూకంప సంఘటనలు జరగ్గా అవి కనీసం 3.0 తీవ్రతతో వచ్చినట్లు డేటా వెల్లడిస్తోంది. అయితే, 7 తీవ్రతకు మించిన చాలా తక్కువే అయినప్పటికీ.. 20వ శతాబ్దం ప్రారంభం నుండి ఇప్పటి వరకూ 7 తీవ్రత దాటిన భూకంప సంఘటనలు 9 సార్లు వచ్చినట్లు తెలుస్తోంది. ఇక, ఇప్పుడొచ్చిన భూకంప తీవ్రతకు వెయ్యి కంటే ఎక్కువ ఇళ్లు దెబ్బతిన్నాయి. ఈ ప్రాంతంలో భారీ జనసాంద్రత ఉండటం వల్ల వందల మంది నిరాశ్రయులుగా మారాల్సి వచ్చింది.ఈ భూకంప ప్రభావం



ఒక్క టిబెట్‌ను మాత్రమే కాకుండా నేపాల్, భారత్‌లలో కూడా కనిపించింది. టిబెట్‌లోని డింగ్రీ కౌంటీ చుట్టుపక్కల ప్రాంతాల్లో భూకంప తీవ్రత అధికంగా ఉంది. ఈ భూకంపం ధాటికి భవనాలు నేలమట్టం అయ్యాయి. టిబెట్ సరిహద్దుని ఆనుకుని ఉన్న నేపాల్‌లోని 7 జిల్లాల్లో భూకంపం ప్రభావం కనిపించింది. నేపాల్–టిబెట్ సరిహద్దుకు 93 కిలోమీటర్ల దూరంలోని లబుచె ప్రాంతంలో ఉదయం 6.30 గంటలకు ఈ భూకంపం సంభవించింది. టిబెట్‌లోని షిజాంగ్‌లో 10 కి.మీ లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మొత్తం ఆరుసార్లు భూకంపం వచ్చినట్టు చెప్పారు., టిబెట్‌లో విధ్వంసం సృష్టించిన ఈ భూకంప కేంద్రం.. నేపాల్–భూటాన్ సరిహద్దు వైపు ఉన్న ఎవరెస్టు శిఖరానికి కేవలం 80 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. భూకంపానికి కారణమైన కేంద్ర భాగం.. భూ ఉపరితలం నుంచి 10 కి. మీ. లోతులో ఉన్నట్లు భూకంప పరిశీలకులు వెల్లడించారు. ఈ ప్రాంతాన్ని లాసా రీజియన్ అని పిలుస్తున్నారు. ఇది హిమాలయన్ ప్రాంతంలో భౌగోళికంగా అత్యంత కీలకమైన ప్రదేశంగా ఉంది. ఈ ప్రాంతానికి ఉత్తరం వైపు.. బ్యాంగాంగ్– నుజి యాంగ్ జోన్ ఉండగా.. దక్షిణం వైపు ఇండస్– యార్లింగ్ జాంగ్బో సరిహద్దులు ఉంటాయి.ఇక్కడ భూ ఫలకాల్లో మార్పులు సంభవించినప్పుడల్లా దాని ప్రభావం ఈ ప్రాంతంపై పడుతుంది. అందుకే తరచూ ఇక్కడ భూకంపాలు ఏర్పడుతుంటాయి. గత రికార్డులు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసాయి. ఇండియన్, యురేషియన్ టెక్టోనిక్ ప్లేట్ల మధ్య నిత్యం జరుగుతున్న ఘర్షణలు ఈ భూకంపాలకు కారణం అవుతున్నాయి. అయితే, భవిష్యత్‌లో మరింత ప్రమాదకరమైన భూకంపాలు వచ్చే అవకాశమున్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు.పురాతన ఖండం గోండ్వానాలో ఒక భాగంగా ఉన్న భారత భూభాగం.. 10 కోట్ల సంవత్సరాల క్రితం ఇతర శకలాల నుంచి భారత టెక్టోనిక్ ప్లేట్‌గా విడిపోయింది. ఇది ఉత్తరం వైపు కదులుతూ వచ్చింది. ప్రస్తుతం, భారత ఉపఖండం, దక్షిణ చైనా, పశ్చిమ ఇండోనేషియాలో కొంత భాగం వరకు ఈ ప్లేట్ విస్తరించి ఉంది. ఇది 5 కోట్ల సంవత్సరాల నుంచి యురేషియన్ ప్లేట్‌ను ఢీ కొడుతూ ఉంది. దాని ప్రభావంతోనే హిమాలయ శ్రేణులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం, ఈ టెక్టోనిక్ ప్లేట్.. యురేషియన్ ప్లేట్ వైపు ఏటా 5 సెంటీమీటర్ల మేర కదులుతూ.. దాన్ని ఢీకొంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.గతంలో కూడా హిమాలయాల మధ్య భాగాలైన నేపాల్‌లోని ఖాట్మండు, భారతదేశంలోని డెహ్రా డూన్ మధ్య గతంలో పెద్ద భూకంపం సంభవించిందనీ.. భవిష్యత్తులో అలాంటి మరో భూకంపం వస్తుందని శాస్త్రవేత్తలు అనుమానిస్తున్నారు. అందులోనూ, భారతీయ టెక్టోనిక్ ప్లేట్ హిమాలయాల క్రింద సంవత్సరానికి 1.8 సెంటీమీటర్ల మేర ఒక పెద్ద లోపంతో కదులుతున్నట్లు తెలుస్తోంది.

ఇది ఆసియా వైపు భారతదేశ మొత్తం ప్లేట్ కదలికలో మూడింట ఒక వంతు. అంటే, సంవత్సరానికి 5.4 సెంటీమీటర్లు. ఇక, మిగిలిన ప్లేట్ కదలిక రేటు టిబెట్, మధ్య ఆసియాలోని ఇతర ప్రాంతాల్లో ఉంది.అయితే, ఈ టెక్టోనిక్ ప్లేట్ల కదలిక ప్రభావంతో భవిష్యత్తులో హిమాలయ ప్రాంతాలైన హిమాచల్ ప్రదేశ్, నేపాల్ వంటి పలు ప్రాంతాల్లో కూడా తీవ్రమైన భూకంప ప్రభావం ఏర్పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ ప్రభావం భారత ఈశాన్య రాష్ట్రాలతో పాటు ఉత్తర భారతదేశంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. టెక్టోనిక్ ప్లేట్ల నిరంతరం వస్తున్న ఈ మార్పులు? టిబెట్‌తో పాటు భారత భూభాగాన్ని కూడా విడదీస్తూ చివరికి భూమి మధ్యలో ఉన్న మెన్టెల్‌లో కలిపేస్తాయనే సిద్ధాంతం కూడా గట్టిగానే వినిపిస్తుంది.హిమాలయ ప్రాంతంలో భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ.. భూమి కింద ఉన్న టెక్టోనిక్ ప్లేట్లు మాత్రం తమ పని తాము చేసుకుపోతున్నాయి. ఏ ఖండాన్ని ఎటు చీల్చుతాయో తెలియకుండా కలవరం పుట్టిస్తున్నాయి. దేని కోసం మనుషులు ఘర్షణ పడుతున్నారో.. అది శాశ్వతం కాదని చెప్పకనే చెబుతున్నాయి.

## అఫ్ఘాన్‌లో భూకంపం

**కాబూల్,జనవరి16( వెలుతురు):**
ఆఫ్ఘనిస్తాన్‌లో గురువారం ఉదయం భూకంపం సంభవించింది. ఈ భూకంప తీవ్రత రిక్టర్‌స్కేల్‌పై 4.2గా నమోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. గురువారం తెల్లవారుజామున 2.52 గంటల




సమయంలో ఈ భూకంపం సంభవించింది. వెడల్పు 36.65, పొడవు : 71.33, లోతు : 180 కి.మీ మేర భూమి కంపించిందని ఎన్‌సిఎస్ ఎక్స్ పోస్టులో పేర్కొంది. ఈ భూప్రకంపనల ధాటికి ఇళ్లు నేలమట్టమయ్యాయి. ఈగా, బుధవారం ఉదయం భూకంపం సంభవించింది. మళ్లీ వెంటనే గురువారం కూడా సంభవించిందని ఎన్‌సిఎస్ తెలిపింది.

# సైఫ్ అలీఖాన్ దాడిలో కీలక విషయాలు

## దాడి వెనుక ఇంట్లోవారి హస్తం..?

బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. దాడి జరిగిన బాంద్రా నివాసానికి చేరుకొని కీలక సమాచారాన్ని సేకరిస్తున్నారు. నిందితుడి కోసం సీసీటీవీ ఫుటేజ్‌ను కూడా పరిశీలించారు. ఈ క్రమంలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. దాడి ఘటన జరగడానికి రెండు గంటల ముందు వరకూ సైఫ్ నివాసముంటున్న అపార్ట్‌మెంట్‌లోకి ఎవరూ ప్రవేశించలేదని తేలింది. సీసీటీవీ ఫుటేజ్‌లో ఎవరూ అనుమానాస్పదంగా కూడా కన్పించలేదు. దీంతో ఇంట్లో ఉన్న వారే ఈ దాడికి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా.. సైఫ్ అలీ ఖాన్ ఇంట్లో ఒక డక్ట్ ఉందని, అది అతని బెడ్ రూమ్‌లో తెరుచుకుంటుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. నిందితుడు అక్కడి నుంచే అతని ఇంట్లోకి ప్రవేశించి ఉండొచ్చన్న అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి. ఇక ఈ దాడిలో సైఫ్ అలీఖాన్‌తోపాటు అతని నివాసంలోని మహిళా సిబ్బంది కూడా కత్తిపోట్లకు గురైనట్లు పోలీసులు తెలిపారు. ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం సదరు మహిళ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వెల్లడించారు. మరోవైపు సైఫ్ అలీఖాన్ సిబ్బందిలోని ఐదుగురిని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. నిందితుడిని పట్టుకునేందుకు అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నట్లు ముంబై పోలీసులు తెలిపారు. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ మీద దాడి



జరిగిన విషయం తెలిసిందే. అతడిపై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను హుటాహుటిన లీలావతి దవాఖానకు తరలించారు. సైఫ్ అలీఖాన్‌కు రెండు చోట్ల లోతుగా గాయలయ్యాయి. వెన్నెముక పక్కన కూడా కత్తి పోట్లు ఉన్నాయని పోలీసులు తెలిపారు. తెల్లవారుజామున 2 గంటల సమయంలో దుండగుడు దొంగతనానికి యత్నించాడని, ఈ క్రమంలోనే సైఫ్‌పై దాడి జరిగినట్లు వెల్లడించారు. 3.30 గంటలకు ఆయనను దవాఖానకు తరలించారని చెప్పారు. ప్రస్తుతం వైద్యులు ఆయనకు సర్జరీ చేస్తున్నారు. శస్త్ర చికిత్స తర్వాతే సైఫ్ ఆరోగ్య పరిస్థితిపై స్పష్టత రానుంది.

## దాడి జరగక ముందు కరీనాకపూర్ ఫ్రెండ్స్‌తో పార్టీ

బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీఖాన్ మీద దాడి జరిగిన విషయం తెలిసిందే. అతడిపై గుర్తు తెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. ఈ దాడిలో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. ముంబైలోని లీలావతి ఆసుపత్రిలో సైఫ్‌కు వైద్యులు శస్త్రచికిత్స చేశారు. మరోవైపు నిందితుడి కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. కాగా, దాడి ఘటనకు ముందు సైఫ్ అలీఖాన్ భార్య, బాలీవుడ్ స్టార్ నటి కరీనా కపూర్ తన ఫ్రెండ్స్‌తో పార్టీ చేసుకున్నట్లు తెలిసింది. తన సోదరి కరిష్మా కపూర్, స్టార్ నటి సోనమ్ కపూర్, రియా కపూర్‌లతో కలిసి డిన్నర్ డేట్‌ను ఎంజాయ్ చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోను కరీనా కపూర్ తన ఇన్‌స్టా స్టోరీస్‌లో షేర్ చేసింది. ఈ ఫొటోకు 'గర్ల్స్ నైట్' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్‌గా మారింది.



## మిగిలిన వారు సేఫ్‌గా ఉన్నారు - కరీనాకపూర్

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడిలో నటుడి ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. ముంబైలోని లీలావతి ఆసుపత్రిలో సైఫ్‌కు చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో దాడి ఘటనపై సైఫ్ భార్య, బాలీవుడ్ స్టార్ నటి కరీనా కపూర్ టీమ్ స్పందించింది. 'నిన్న రాత్రి సైఫ్ అలీ ఖాన్, కరీనా కపూర్ ఖాన్ నివాసంలో చోరీకి యత్నం జరిగింది. ఓ దుండగుడు సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో సైఫ్ చేతికి గాయం అయ్యింది. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కుటుంబంలోని మిగిలినవారు అంతా సేఫ్‌గానే ఉన్నారు' అని పేర్కొంది. ఈ మేరకు స్టేట్‌మెంట్ విడుదల చేసింది. సైఫ్ అలీఖాన్‌పై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. సైఫ్ అలీఖాన్‌కు రెండు చోట్ల లోతుగా గాయలయ్యాయి. వెన్నెముక పక్కన కూడా కత్తి పోట్లు ఉన్నాయని పోలీసులు తెలిపారు. తెల్లవారుజామున 2 గంటల సమయంలో దుండగుడు దొంగతనానికి యత్నించాడని, ఈ క్రమంలోనే సైఫ్‌పై దాడి జరిగినట్లు వెల్లడించారు. 3.30 గంటలకు ఆయనను దవాఖానకు తరలించారని చెప్పారు. ప్రస్తుతం వైద్యులు ఆయనకు సర్జరీ చేస్తున్నారు. శస్త్ర చికిత్స తర్వాతే సైఫ్ ఆరోగ్య పరిస్థితిపై స్పష్టత రానుంది. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన ముంబై క్రైమ్‌బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పరారైన దొంగ కోసం గాలిస్తున్నారు.

## వరుస దాడులతో బెంబేలెత్తుతున్న నటులు

### బాంద్రా ప్రాంత సురక్షితంపై అనుమానాలు






బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ మీద దాడి జరిగిన విషయం తెలిసిందే. అతడిపై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను హుటాహుటిన లీలావతి దవాఖానకు తరలించారు. సైఫ్ అలీఖాన్‌కు రెండు చోట్ల లోతుగా గాయలయ్యాయి. వెన్నెముక పక్కన కూడా కత్తి పోట్లు ఉన్నాయని పోలీసులు తెలిపారు. తెల్లవారుజామున 2 గంటల సమయంలో దుండగుడు దొంగతనానికి యత్నించాడని, ఈ క్రమంలోనే సైఫ్‌పై దాడి జరిగినట్లు వెల్లడించారు. 3.30 గంటలకు ఆయనను దవాఖానకు తరలించారని చెప్పారు. ప్రస్తుతం వైద్యులు ఆయనకు సర్జరీ చేస్తున్నారు. శస్త్ర చికిత్స తర్వాతే సైఫ్ ఆరోగ్య పరిస్థితిపై స్పష్టత రానుంది. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన ముంబై క్రైమ్‌బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పరారైన దొంగ కోసం గాలిస్తున్నారు. అయితే సైఫ్ అలీఖాన్‌పై దాడి జరిగిన అనంతరం అతడు ఉంటున్న బాంద్రా ప్రాంతం సురక్షితమేనా అని ఇప్పుడు సందేహాలు వస్తున్నాయి. ఎందుకంటే ఇప్పటికే ఈ ప్రాంతంలో నివసిస్తున్న బాలీవుడ్ అగ్ర నటుడు సల్మాన్ ఖాన్‌పై లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ దాడి జరగడమే కాకుండా.. అతడి మిత్రుడు మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీని ఇటీవలే కాల్చి చంపింది. అయితే ఈ ఘటనలతో ఇప్పటికే బాంద్రా ఏరియా హై అలర్ట్ అవ్వగా.. తాజా ఘటన షాక్‌కి గురిచేసింది. ముంబైలోని బాంద్రా ఏరియా బాలీవుడ్ సెలబ్రిటీలతో పాటు ప్రముఖుల నివాసాలకు ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలో సల్మాన్ ఖాన్, సైఫ్ అలీఖాన్‌తో పాటు షారుఖ్ ఖాన్, అమీర్ ఖాన్, రణబీర్ కపూర్, సంజయ్ దత్, రేఖ, జీనత్ అమన్, అనన్య పాండే, ఫర్హాన్ అక్తర్ తదితరులు ఈ ప్రాంతంలోనే నివసిస్తున్నారు. అయితే లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సల్మాన్‌పై బెదిరింపులతో పాటు ఇప్పుడు సైఫ్‌పై జరిగిన ఘటనలు చూస్తుంటే.. బాంద్రా ప్రాంతం సురక్షితమేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వం ఈ ఘటనలు సీరియస్‌గా తీసుకోకపోతే.. భవిష్యత్తులో మరిన్ని సంఘటనలు జరుగనున్నట్లు సోషల్ మీడియాలో చర్చలు జరుగుతున్నాయి.

### సైఫ్ అలీఖాన్‌పై దాడి ఎంతగానో కలిసివేసింది : చిరంజీవి

హైదరాబాద్: బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దుండుగుడు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన గుర్తుతెలియని వ్యక్తి.. సైఫ్‌ను కత్తితో పొడిచాడు. దీంతో ఆయకు ఆరోచోట్ల గాయాలయ్యాయి. ప్రస్తుతం లీలావతి దవాఖానలో చికిత్స పొందుతున్నారు. దీనిపై సినీ నటులు విచారం వ్యక్తం చేస్తున్నారు. సైఫ్ అలీఖాన్‌పై దాడి తనను ఎంతగానో కలచివేసిందని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

## 'బ్రహ్మా ఆనందం' టీజర్ రిలీజ్

టాలీవుడ్ కామెడీ కింగ్ బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బ్రహ్మా ఆనందం'. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ సినిమా ద్వారా ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకుడిగా పరిచయం అవుతుండగా.. మసూద లాంటి బ్లాక్ బస్టర్ అందుకున్న స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. ఇటీవలే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలోనే మూవీ నుంచి టీజర్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ టీజర్ చూస్తే.. రాజా గౌతమ్, బ్రహ్మానందం తాత మనవడిగా కనిపించబోతున్నట్లు అర్థమవుతుంది. దరిద్రంను పర్స్‌లో పెట్టుకుని బ్రతుకుతున్న రాజా గౌతమ్‌కి అతడి లైఫ్‌లో తాతా వచ్చిన అనంతరం జరిగిన కథేంటి అనేది ఈ సినిమా స్టోరీ అని తెలుస్తుంది. ఫుల్ హిలేరియస్‌గా ఉన్న ఈ టీజర్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది.




## అందుకే సినిమాలు ఎక్కువగా చేయడం లేదు : బ్రహ్మానందం



కామెడీ కింగ్ బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బ్రహ్మా ఆనందం'. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది ఈ చిత్రం. అయితే ఈ సినిమా వేడుకలో పాల్గొన్న బ్రహ్మి మాట్లాడుతూ.. తాను సినిమాలు చేయడం లేదని ఈ మధ్య కొందరూ అంటున్నారు. అలాగే బ్రహ్మి బాగానే చేస్తున్నాడు కానీ ఇంతకుముందు చేసినట్లు చేయట్లేదు అని కామెంట్లు కూడా వినిపించాయి. అయితే దీనికి కారణం నా వయసు. మన వయసును మనం దృష్టిలో పెట్టుకోవాలి. ఎందుకంటే ఇంతకుముందు చేసినట్లు ఇప్పుడు చేయాలంటే కుదరదు. ఇంతకుముందు చాలా యాక్టివ్‌గా చేసేవాడిని కానీ ఇప్పుడు అలా లేదు. అందుకే సినిమాలు తగ్గించాను. అంతేగానీ నాకు అవకాశలు రాకపోవడం.. లేదా చేయలేక కాదు.. 30 ఇయర్స్ ఇండస్ట్రీ అన్న పదాలు మెడలో తగిలించుకోవడానికే పనికి వస్తాయి. అందుకే ఎప్పటికప్పుడు మనల్ని మనం చెక్ చేసుకుంటూ ఉండాలి అంటూ బ్రహ్మి చెప్పుకోచ్చాడు.

## అజిత్ 'పట్టుదల' ఫస్ట్‌లుక్ విడుదల

తమిళ అగ్ర నటుడు అజిత్ ప్రస్తుతం కార్ రేసింగ్ పోటీల్లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. రీసెంట్‌గా దుబాయ్‌లో జరిగిన కార్ రేసింగ్ పోటీల్లో మూడో స్థానంలో నిలిచి సత్తాచాటింది అజిత్ రేసింగ్ జట్టు. దీంతో నటుడిగానే కాకుండా రేసర్‌గా రాణించిన అజిత్‌పై ప్రశంసలు కురిపించారు ప్రముఖులు. ఇదిలావుంటే ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'విడాముయర్చి' . ఏకే 62గా వస్తున్న ఈ సినిమాకు మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. అయితే ఈ సినిమాను తెలుగులో పట్టుదల పేరుతో విడుదల చేస్తున్నారు మేకర్స్. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు. మరోవైపు ఈ సినిమా ట్రైలర్‌ని నేడు 6.40 నిమిషాలకు జెమిని టీవీ వేదికగా లాంఛ్ చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఎంత వాడు గాని తర్వాత అజిత్- త్రిష కాంబినేషన్‌లో ఈ సినిమా రానుండటంతో మూవీ భారీ అంచనాలు ఉన్నాయి.




## ఛార్మింగ్ లుక్‌లో ప్రభాస్

అగ్ర హీరో ప్రభాస్ ఈ ఏడాది వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'ది రాజా సాబ్' చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. వేసవిలో ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది. మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మంగళవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో ప్రభాస్ ఛార్మింగ్ లుక్‌లో కనిపిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటివరకు చేయని హారర్ కామెడీ జోనర్ కావడంతో ఈ



సినిమాపై అందరిలో ఆసక్తి నెలకొంది. 'ఈ సినిమాలో ప్రభాస్ సరికొత్త రొమాంటిక్ అవతారంలో కనిపిస్తారు. వినోదంతో పాటు కావాల్సినంత యాక్షన్ హంగులుంటాయి. అభిమానులకు ఓ పండగలా దర్శకుడు మారుతి ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నారు' అని చిత్ర బృందం పేర్కొంది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవన్, రచన-దర్శకత్వం: మారుతి.

## నాకు సొంతంగా ఇల్లు, కారు లేదు

- ఆస్తుల వివరాలు వెల్లడించిన కేజ్రీవాల్



**ఢిల్లీ, జనవరి 16 ( వెలుతురు):**
ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ న్యూ ఢిల్లీ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తన ఆస్తుల వివరాలను వెల్లడించారు. తనకు సొంతంగా ఇల్లు, కారు లేదని కేజ్రీ ప్రకటించారు. తాను 14 క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నట్లు వెల్లడించారు. తనకు మొత్తం రూ.1.73 కోట్ల ఆస్తులు ఉన్నట్లు అఫిడవిట్‌లో కేజ్రీవాల్ పేర్కొన్నారు. ప్రస్తుతం తన చేతిలో రూ.40,000 నగదు, తన భార్య సునీత కేజ్రీవాల్ చేతిలో రూ.32,000 నగదు ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా తన భార్య సునీత మొత్తం ఆస్తుల విలువ రూ.2.5 కోట్లుగా పేర్కొన్నారు. అందులో రూ.25 లక్షల విలువైన 320 గ్రాముల బంగారంతోపాటు రూ.92 వేల విలువైన కేజీ వెంటి ఉన్నట్లు వెల్లడించారు. ఇక సునీతకు గురుగ్రామ్‌లో ఇల్లు, ఒక మారుతి సుజుకి బెలెనో (2017 మోడల్) కారు ఉన్నట్లు తెలిపారు. దంపతులిద్దరి ఆస్తుల విలవ రూ.4.23 కోట్లుగా ప్రకటించారు.

## బొగ్గు కుంభకోణం కేసు నుంచి తప్పుకున్న జడ్జి జస్టిస్ కేవీ విశ్వనాథన్




**న్యూఢిల్లీ,జనవరి 16 ( వెలుతురు):**
బొగ్గు కుంభకోణంపై నమోదు అయిన కేసులపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఆ కేసుల్ని విచారిస్తున్న ధర్మాసనం నుంచి సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ కేవీ విశ్వనాథన్ తప్పుకున్నారు. ఓ కేసులో తాను లాయర్‌గా వాదించినట్లు ఆయన పేర్కొన్నారు. బొగ్గు స్కామ్‌పై కేసుల విచారణకు కొత్త ధర్మాసనాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా తెలిపారు. సుప్రీం ధర్మాసనంలో జస్టిస్ సంజయ్ కుమార్ కూడా ఉన్నారు. ఫిబ్రవరి 10వ తేదీ నుంచి జరిగే విచారణల కోసం కొత్త త్రిసభ్య ధర్మాసనాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా వెల్లడించారు. బొగ్గు కుంభకోణాలపై హైకోర్టుల్లో విచారణ చేపట్టరాదు అని గతంలో సుప్రీం పేర్కొన్నది.

## సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ పార్టీ రెండు పిటిషన్లు దాఖలు

**న్యూఢిల్లీ,జనవరి 16 ( వెలుతురు):**
బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత విషయంలో సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ పార్టీ రెండు పిటిషన్లు దాఖలు చేసింది. 10 మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసిన 9 నెలలు అవుతున్నా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలే యాదయ్య, డాక్టర్ సంజయ్, అరికెపూడి గాంధీ, ప్రకాశ్ గౌడ్, మహిపాల్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిపై రిట్ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తీర్పు ఇచ్చి 6 నెలలైనా ఇప్పటికీ స్పీకర్ చర్యలకు ఉపక్రమించలేదని కోర్టుకు బీఆర్ఎస్ తెలిపింది. కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని పిటిషన్‌లో బీఆర్ఎస్ పేర్కొంది. గతంలో కేశం మేఘా చంద్ర కేసులో ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోర్టును బీఆర్ఎస్ కోరింది. పార్టీల ఫిర్యాదులపై స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం చెప్పాలని కేశం మేఘా చంద్ర కేసులో తీర్పు వచ్చిందని గుర్తు చేసింది. మేఘా చంద్ర కేసు తీర్పుకు అనుగుణంగా స్పీకర్ నిర్ణయం తీసుకోవట్లేదని బీఆర్ఎస్ తెలిపింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలివ్వాలని బీఆర్ఎస్ విజ్ఞప్తి చేసింది.

## కడిగిన ముత్యంలా కేటీఆర్ బయటకు వస్తారు

- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**హైదరాబాద్, జనవరి 16 ( వెలుతురు):**
కావాలనే ఫార్ములా–ఈ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌ను ఇరికించాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఫార్ములా–ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కడిన ముత్యంలా బయటకు వస్తారని రవిశంకర్ తెలిపారు. ఎన్ని చిల్లర కేసులు, బురదజల్లే కార్యక్రమాలు చేపట్టినా ఏమీ చేయలేరన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు గురించి మాట్లాడే అర్హత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యానికి లేదని పేర్కొన్నారు. నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి రైతులకు నీళ్లందించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈడీ కార్యాలయం వద్ద అరెస్టు చేసిన పలువురు బీఆర్ఎస్ నేతలను కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారిలో పల్లెరవికుమార్ గౌడ్, క్రిశాంక్, సుమిత్రానంద్, పావని గౌడ్, కీర్తిలత గౌడ్, తదితరులు ఉన్నారు.

# హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూసివేత

- మూసివేతకు ఎలాంటి బెదిరింపులు లేవు
- హిండెన్ బర్గ్ నా జీవితంలో ఓ అధ్యాయం మాత్రమే
- గతంలో ఎన్నో ఇబ్బందులు, సవాళ్లు, ఒత్తిళ్లను ఎదుర్కొన్నా
- సంస్థ వ్యవస్థాపకుడు నాథన్ అండర్సన్






**న్యూఢిల్లీ,జనవరి 16 ( వెలుతురు):**
గతంలో ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ నివేదిక ఏ స్థాయిలో ప్రకంపనల్ని సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేశ కార్పొరేట్ వర్గాల నుంచి రాజకీయ రంగం దాకా ఈ అంశం కుదిపేసిన విషయం తెలిసిందే. ఆ సంస్థ ఇచ్చిన రిపోర్ట్ దెబ్బకి అదానీ షేర్లు కుదేలయ్యాయి. ఈ సంస్థ రిపోర్ట్ భారత స్టాక్ మార్కెట్లను కూడా వణికించింది. అయితే, తాజాగా ఈ సంస్థ సంచలన నిర్ణయం ప్రకటించింది. కంపెనీ కార్యలాపాలను మూసివేస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు నాథన్ అండర్సన్ తాజాగా ప్రకటించారు. సంస్థ మూసివేత గురించి కొంతకాలంగా తన ఆత్మీయులు, కుటుంబ సభ్యులు, సన్నిహితులతో చర్చించినట్లు చెప్పారు. అనేక చర్చల తర్వాత సంస్థను మూసివేయాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూసివేత వెనుక ఎలాంటి బెదిరింపులు, భయాలు, ఆరోగ్య కారణాలు, వ్యక్తిగత అంశాలూ లేవని స్పష్టం చేశారు. తమ ప్రణాళికలు, ఐడియాలు ముగియడంతోనే ఈ నిర్ణయానికి వచ్చినట్లు వివరించారు. 'హిండెన్ బర్గ్ నా జీవితంలో ఓ అధ్యాయం మాత్రమే. సంస్థ స్థాపించినప్పుడు నన్ను నేను నిరూపించుకునేందుకు ఎంతో కష్టపడేవాడిని. అయితే ఇప్పుడు నేను కంఫర్ట్ జోన్‌లో ఉన్నానని అనిపిస్తోంది. ఈ సంస్థ వల్ల ఎంతో సాహసం చేశాను. ఎన్నో ఇబ్బందులు, సవాళ్లు, ఒత్తిళ్లను ఎదుర్కొన్నా. అయినప్పటికీ ఎంతో ఉత్సాహంగా పనిచేశా. ఇదంతా నాకో ప్రేమ కథలా అనిపిస్తోంది. ఇకపై నా భవిష్యత్తు కార్యాచరణపై దృష్టి పెడతాను' అని నాథన్ అండర్సన్ పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం అదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. అదానీ గ్రూప్‌పై 106 పేజీల రిపోర్టును రిలీజ్ చేసింది. అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడుతున్నదని, స్టాక్ మార్కెట్లలో గ్రూప్ కంపెనీల షేర్ల విలువ పెరిగేలా అక్రమాలకు దిగుతున్నదని సంచలన ఆరోపణలు చేసింది. దీంతో అదానీ గ్రూప్ మార్కెట్ విలువ ఏకంగా రూ.12 లక్షల కోట్లు హరించుకుపోయింది. అదానీ సంస్థల్లో ఆయా కంపెనీల పెట్టుబడులు, ముఖ్యంగా ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్ఐసీ కొన్న వాటాలపై పెద్ద ఎత్తున దుమారం రేగినది విదితమే. చివరకు అదానీ వ్యాపార విస్తరణకు కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు సహకరించిందని, దీనిపై లోతుగా దర్యాప్తు జరుగాలని పార్లమెంట్‌లో విపక్షాలన్నీ పట్టుబట్టినదీ తెలిసిందే.

# బీఆర్ఎస్ నేతలను ఇబ్బందిపెట్టడమే సీఎం రేవంత్‌రెడ్డి పని

- పథకాలను అమలు చేయటమే డైవర్షన్ పాలన

\- కౌశిక్‌రెడ్డి



**కరీంనగర్, జనవరి 16 ( వెలుతురు):**
సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేతలను వేధించడమే పనిగా పెట్టుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎక్కడికిపోయాయని ప్రశ్నించారు. హామీల అమలు ఎక్కడ అని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్‌లో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రైతు భరోసా, రైతుబీమా పథకాలు ఎక్కడ అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. అక్రమ కేసులతో కేటీఆర్‌ను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. ఫార్ములా–ఈ రేసు నిర్వహణకు ప్రపంచ దేశాలు పోటీపడతాయని చెప్పారు. దేశంలోని ఎన్నో రాష్ట్రాలు రేసు నిర్వహణకు పోటీపడ్డాయి. కేటీఆర్ ఎంతో కష్టపడి హైదరాబాద్‌లో ఈ రేసును నిర్వహించారని తెలిపారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచితే కేసులు పెడతారా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ పాలనను మరిపిస్తున్నారని మండిపడ్డారు. ఫార్ములా–ఈ రేస్ నిర్వహణతో టెస్లా వంటి ఎన్నో పెద్ద కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయని చెప్పారు. ఓటుకు నోటు కేసులో దొంగ కాబట్టి.. రేవంత్ అందరూ దొంగలే అనుకుంటున్నారని విమర్శించారు. అవినీతి అనేదే లేనప్పుడు ఈడీ కేసు ఎలా పెడుతుందన్నారు. ఒకసారి తెలంగాణ ప్రజలు ఆలోచించాలని కోరారు. తెలంగాణలో డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని చెప్పారు. కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీశ్‌రావులను అరెస్టు చేసి రాష్ట్రాన్ని దోచుకోవాలని రేవంత్ చూస్తున్నారని ఆరోపించారు. సంజయ్ కుమార్ కోట్లాది రూపాయలకు అమ్ముడు పోయాడని, అందుకే నీది ఏ పార్టీ అని అడిగానని చెప్పారు. మా బట్టలు విప్పుతామంటే ఊరుకోవాలా అని ప్రశ్నించారు. సంజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీలో లేకుంటే వార్డు మెంబర్‌గా కూడా గెలవడంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. కరీంనగర్ సమీక్ష సమావేశంలో మంత్రుల ఆదేశాల మేరకు ఎమ్మెల్యేనైన తనను అంతా బెదిరించారని చెప్పారు. కరీంనగర్ ఆర్డీవో ఎవరో తనకు తెలియదని, ఆయన తనపై ఎలా కేసు పెడతారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి గతంలో మంత్రి డీకే అరుణని తిట్టలేదా, జూపల్లి కృష్ణారావుని నోటికొచ్చినట్లు మాట్లాడితే ఆయనపై కేసు పెట్టారన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమారే తనపై దాడి చేశాడన్నారు. సమావేశంలో తనది కాంగ్రెస్ పార్టీ అని అధికారుల సమక్షంలో చెప్పిన సంజయ్ కుమార్‌ను డిస్ క్వాలిఫై చేయాలని డిమాండ్ చేశారు. తనపై ఎలాంటి క్రిమినల్ కేసు, ల్యాండ్ గ్రాబింగ్ కేసులు లేవని, పీడీ యాక్ట్ ఎలా పెట్టాలని చూస్తున్నారని ప్రశ్నించారు. ఒకవేళ పెట్టాలనుకుంటూ రేవంత్ రెడ్డితో మొదలు పెట్టాలన్నారు. 13 నెలల్లో అక్రమ అరెస్టులు తప్ప రేవంత్ రెడ్డి రాష్ట్రంలో చేసిందేమీ లేదని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఒక్క హామీ నెరవేర్చకుండా 13 నెలలుగా రేవంత్ సర్కార్ కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. అవినీతే లేని ఫార్ములా–ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారని చెప్పారు. కాంగ్రెస్ చిల్లర చేష్టలతో బీఆర్ఎస్ నేతల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేదన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. కేటీఆర్, హరీశ్‌రావులపై మాట్లాడే స్థాయి మేడిపల్లి సత్యంకు లేదని విమర్శించారు.

# నోటీసులతో హైడ్రా సరేనా

**హైదరాబాద్, జనవరి 16, వెలుతురు:**
హైడ్రా అధికారులు తొలుత హడావిడి చేశారు. దానిని చూసి అందరూ నిజమేనని అనుకున్నారు. ఇక హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలన్నీ కూలిపోతాయని భావించారు. కానీ అది భ్రమేనని తేలింది. ఎందుకుంటే అనేకమంది రాజకీయ నాయకులు అక్రమ కట్టడాల జోలికి ఇక హైడ్రా వెళ్లే అవకాశాలు కనిపించడం లేదు. బిల్డర్లు, సాధారణ ప్రజలకు చెందిన ఆస్తులపై మాత్రమే హైడ్రా బుల్ డోజర్లు దూసుకెళుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే కొత్తలో హైడ్రా అధికారులు చూపిన ఉత్సాహం మాత్రం ఇప్పుడు కనిపించడం లేదు. పైగా రాజకీయ నేతల ఆక్రమణలను కూడా వదిలేది లేదని చెప్పిన అధికారుల కనీసం వాటికి నోటీసులు ఇచ్చే ప్రయత్నం కూడా చేయకపోవడంతో వాటి కూల్చివేతలు భ్రమేనని తేలింది.. ఒవైసీకి చెందిన కళాశాల అక్రమ నిర్మాణమని గతంలో హైడ్రా అధికారులు ప్రకటించారు. అలాగే బీఆర్ఎస్ నేత మల్లారెడ్డికి చెందిన కళశాల భవనాలు కూడా ఆక్రమణ చేసినవేనని నిర్ధారించినట్లు హైడ్రా అధికారులు తెలిపారు. కానీ కళాశాలలకు సెలవుల సమయంలో వాటిని కూల్చివేస్తామని, విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం కూల్చివేయడం లేదని నాలుగైదు నెలల క్రితం ప్రకటించారు. జనం కూడా నిజమేనని అనుకున్నారు. ఇది రాజకీయంగా కూడా విమర్శలు పెద్దయెత్తున విమర్శించాయి. ఒవైసీ బ్రదర్స్ కూడా హైడ్రాపై నిప్పులు చెరిగారు. చెరువులను ఆక్రమించి నిర్మించారనుకుంటే ముందు సచివాలయాన్ని కూల్చివేయాలని కూడా వారు సవాల్ విసిరారుఅయితే ఇటీవల కాలంలో ఒవైసీ సోదరులు అధికార కాంగ్రెస్ కు దగ్గరయ్యారు. రేవంత్, ఒవైసీ సోదరులు కలసి ఈ మధ్య ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. త్వరలోనే పాతబస్తీకి చెందిన ఎంఐఎం ఎమ్మెల్యేలతో తాను సచివాలయంలో సమావేశమై అక్కడి సమస్యలపై చర్చిస్తామని తెలిపారు. అంత వరకూ ఓకే కానీ, ఎన్నికల వరకే రాజకీయాలు అని, తర్వాత తామంతా భాయ్.. భాయ్ అని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించడంతో ఇక హైడ్రా బుల్ డోజర్ రాజకీయ నేతల అక్రమ నిర్మణాల వైపు వెళ్లదని చూచాయగా అర్థమయింది. దీంతో పాటు ప్రయివేటు సంస్థలకు చెందిన ఆస్తులపైనే ఎక్కువ దృష్టిపెడుతూ తామేంతో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నట్లు బిల్డప్ ఇస్తుందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. హైడ్రాకు కూడా రాజకీయ రంగు పులుముకుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అలాగే మల్లారెడ్డి కళాశాల విషయంలోనూ అదే జరగొచ్చు. అందుకే హడావిడిగా చేసే ఆర్భాటపు ప్రకటనలను నమ్మితే ఇలాగే ఉంటుందని సోషల్ మీడియాలో సెటైర్లు వినిపిస్తున్నాయి. ఎఫ్.టి.ఎల్. బఫర్ జోన్ పరిధిలో ఉన్నవాటిని కూల్చివేస్తామన్న హైడ్రా అధికారులు ఇప్పుడు పీచే ముఢ్ అన్నట్లుగానే కనపడుతుంది.



## ఈడీ ముందుకు హాజరైన కేటీఆర్

**హైదరాబాద్, జనవరి 16 ( వెలుతురు):**
ఫార్ములా–ఈ కారు రేసు వ్యవహారంలో ఈడీ విచారణకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయంలో రెండు గంటలుగా విచారణ కొనసాగుతున్నది. అంతకుముందు గచ్చిబౌలిలోని తన నివాసం నుంచి కేటీఆర్ ఈడీ ఆఫీస్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా బషీర్‌బాగ్‌లో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకున్నది. కేటీఆర్ విచారణ నేపథ్యంలో ఈడీ కార్యాలయం వద్దకు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చేరుకున్నారు. జై తెలలంగాణ నినాదాలు చేస్తూ అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు వారిని అక్కడి నుంచి వెనక్కి పంపించారు. ఈ క్రమంలో పోలీసులకు, నాయకులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. దీంతో మన్నె క్రిశాంత్, పల్లె రవికుమార్ సహా పలువురు నేతలు, కార్యకర్తలు పోలీసు వాహనాల్లో ఎక్కించి అక్కడి నుంచి స్టేషన్లకు తరలించారు. సుమారు వంద మంది కార్యకర్తలు ఈడీ కార్యాలయం నుంచి వివిధ పీఎస్‌లకు తీసుకెళ్లారు.

కాగా, కేటీఆర్ విచారణ నేపథ్యంలో ఈడీ కార్యాలయం వద్ద ఆంక్షలు కొనసాగుతున్నాయి. ఈడీ ఆఫీసు ముందు ఉన్న రోడ్డుపై వాహనాలను అనుమతించడం లేదు. గన్‌పార్క్ వద్ద బారికేడ్లను ఏర్పాటు చేసి వాహనాలను మరో మార్గంలోకి మళ్లిస్తున్నారు. కేవలం ఆయ్‌కార్ భవన్ మీదుగా వచ్చే వాహనాలను మాత్రమే పోలీసులు అనుమతి ఇస్తున్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com